RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 13 | సంచిక : 178 | ఆదిలాబాద్ | గురువారం, నవంబర్ 06, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక విడుదల చేసిన కేటీఆర్

## గత రెండు సంవత్సరాల్లో జూబ్లీహిల్స్ లో చేసిన అభివృద్ధి ఏంటి? సీఎం రేవంత్‌కు సవాల్




హైదరాబాద : పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి తాలూకు ప్రగతి నివేదికను భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌కు ఏయే రంగాల్లో ఎంతెంత ఖర్చు చేసింది వివరించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. జూబ్లీహిల్స్ ప్రగతి నివేదికను ఆయన విడుదల చేశారు. మాగంటి గోపినాథ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు.. 2014 నుంచి 2023 వరకు ఎంత అభివృద్ధి చేశారో ఆయన లెక్కలతో సహా వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఇప్పటి వరకు రూ.5వేల 328 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా 2 లక్షల 12 వేల 862 మందికి లబ్ధీ చేకూరిందని స్పష్టం చేశారు. ప్రజా రవాణా, రోడ్ల కోసం అంటే.. మెట్రో, రోడ్డు, ఫ్లై ఓవర్ల నిర్మాణాలకు 2వేల463 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. రూ.919 కోట్లను ప్రజారోగ్యం, టిమ్స్ ఆస్పత్రి, బస్తీదవఖానాలకు కోసం ఖర్చు చేసినట్లు వెల్లడించారు. కొవిడ్ వ్యాక్సిన్‌కు రూ. 13.87 కోట్లు ఖర్చు చేసి.. దాదాపుగా.. 34,712 మందికి వ్యాక్సిన్‌లు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఆరోగ్య లక్ష్మి పథకం కింద రూ.98 లక్షలు, కేసీఆర్ కిట్ కింద రూ. 73 లక్షలు, కంటి వెలుగు కోసం రూ.55 లక్షలు, న్యూట్రిషన్ కిట్ల కోసం రూ. 14 లక్షలు ఖర్చు చేశామని కేటీఆర్ వివరించారు. అటు.. సామాన్యుడి సొంతింటి కలను నిజం చేసేందుకుగానూ.. గృహ నిర్మాణం కోసం రూ.324 కోట్లు ఖర్చు చేసినట్లు కేటీఆర్ తెలిపారు. సామాజిక సంక్షేమం కోసం రూ.705 కోట్లు ఖర్చు చేశామని అన్నారు.

కల్యాణలక్ష్మికి రూ.63 కోట్లు ఖర్చు చేసి.. 6,320 మందికి లబ్ధి చేసినట్లు తెలిపారు. ఆసరా పించన్లకు రూ.564 కోట్లు పెట్టగా.. 25,905 లబ్ధిపొందారని స్పష్టం చేశారు. బతుకమ్మ చీరలకు రూ. 45.25 కోట్లు, దళితబంధు రూ.10.6 కోట్లు, బీసీ బంధు రూ. 3.8 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రంజాన్, క్రిస్మస్ గిఫ్ట్‌లు రూ.14 కోట్లు, అన్నపూర్ణ క్యాంటీన్‌ల కోసం రూ. 2 కోట్లు వెచ్చించినట్లు వివరించారు. ఇక.. పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం రూ.87 కోట్లు ఖర్చు చేసినట్లు కేటీఆర్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల నిర్మాణాలు, మరమ్మతుల కోసం రూ.51 కోట్లు ఖర్చు చేయగా.. సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ కోసం రూ.36 కోట్లు, శ్రీనగర్ కాలనీ, రహమత్ నగర్‌లో రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు గాను రూ.49 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. అభివృద్ధి, మౌలిక వసతులకు రూ.44 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్స్ అభివృద్ధికి రూ.17.3 కోట్లు, సీసీ కెమెరాలకు రూ.2.7 కోట్లు, ఎల్‌ఈడీ లైట్స్ నిర్వహణ కోసం రూ.5 కోట్లు, షేక్‌పేట్ గుట్టపోచమ్మ ఆలయాల నిర్మాణం కోసం రూ.80 లక్షలు, శ్మశాన వాటికల ఏర్పాటుకు రూ.2.5 కోట్లు, ఇతర నిర్మాణాలు, మరమ్మతులకు రూ.15 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. విద్యుత్ నిర్వహణ కోసం రూ.505 కోట్లు చేసి.. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని జనరేటర్లు లేకుండా కాంతిమయం చేసిందే బీఆర్ఎస్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. రూ.455 కోట్లతో 10 సబ్ స్టేషన్ల ఏర్పాటు.. ఉచిత విద్యుత్ సరఫరా కోసం రూ.50 కోట్లు ఖర్చుచేశామని తెలిపారు. ఇంటింటికి తాగునీరు ఇచ్చేందుకు రూ.180 కోట్లు ఖర్చు చేశామని.. అందులో ఉచిత నల్లా కనెక్షన్‌కు అయిన ఖర్చు రూ. 30 కోట్లు కాగా.. బోరబండ వాటర్ రిజర్వాయర్ వ్యయం రూ.150 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. మరోవైపు.. మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించిందే బీఆర్ఎస్ అని కేటీఆర్ వెల్లడించారు. ఎస్.ఎన్.డీ.పీ.పనుల కోసం రూ.75 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. పర్యావరణం, పచ్చదనం కోసం రూ.26 కోట్లు వెచ్చించామని.. అందులో పార్కుల సుందరీకరణ కోసం రూ. 20 కోట్లు, గులకపూర్ కాలువ, ఎర్రకుంట చెరువు అభివృద్ధి పనులకు రూ. 2 కోట్లు, విపత్తు నిర్వహణ పనులకు రూ.4.45 కోట్లు వెచ్చించినట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లోని ఏ గల్లీకి వెళ్లినా మాగంటి గోపినాథ్ వేసిన శిలాఫలకం కనిపిస్తుందని కేటీఆర్ తేల్చిచెప్పారు. మేం చేసిన అభివృద్ధి అంతా వివరించి ప్రజలను ఓట్లు అడుగుతున్నామని.. దమ్ముంటే.. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో వివరించి ఓట్లు అడగాలని కేటీఆర్ సవాల్ విసిరారు.



# కళాశాలల బంద్ కొనసాగిస్తాం’

## ‘మా డిమాండ్లు పరిష్కరించే వరకు కళాశాలల బంద్ కొనసాగిస్తాం’

హైదరాబాద్ : తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేవరకు బంద్ కొనసాగిస్తామని తెలంగాణ ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా బంద్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చర్చలకు పిలిచిందని చెప్పారు. “జేఎన్‌టీయూ, ఉస్మానియా పరిధిలో నిర్వహిస్తున్న పరీక్షలను కళాశాలలు బహిష్కరించాయి. కళాశాల విద్య కమిషనర్ దేవసేన ఎంత వేధిస్తున్నా భరించాం. ఆమెను ఆ విభాగం నుంచి బదిలీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరాం. ఫీజు బకాయిల్లో 50 శాతం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. మా డిమాండ్‌లను పరిష్కరించే వరకు బంద్ కొనసాగిస్తాం. ఎల్బీ స్టేడియంలో ఈనెల 8న కళాశాలల అధ్యాపకుల సభ నిర్వహిస్తాం. సుమారు 70వేల మంది దీనికి హాజరవుతారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల పరిష్కారానికి కమిటీ వేయడాన్ని స్వాగతిస్తున్నాం. మూడు నెలలకు బదులు ఒక నెలలోనే కమిటీ రిపోర్టు అడగాలి. మార్చి నాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి. కాలేజీలపై విజిలెన్స్ దాడుల్లో నియంతృత్వ ధోరణి కనిపిస్తోంది. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే 10లక్షల మంది విద్యార్థులతో భారీ సభ నిర్వహిస్తాం” అని అన్నారు.

# వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా.. హైదరాబాదీ మహిళ గజాలా హాష్మీ

అమెరికా లో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు తమ సత్తా చాటారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్ నగర మేయర్‌గా భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇక వర్జీనియాలో జరిగిన ఎల్జీ ఎన్నికల్లో మరో భారత సంతతికి చెందిన మహిళ సత్తా చాటారు.వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ గా భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ అభ్యర్థిని గజాలా హాష్మీ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై భారీ మెజారిటీతో గెలుపొందారు. హాష్మీ 15వ సెనెటోరియల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన మొదటి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్ గజాలా. ఈమె భారత సంతతికి చెందిన మహిళే కాదు.. హైదరాబాద్ వాసి కూడా.

హైదరాబాద్‌లో పుట్టి..

గజాలా హాష్మీ.. 1964లో హైదరాబాద్‌లో జియా హాష్మీ, తన్వీర్ హాష్మీ దంపతులకు జన్మించారు. తన బాల్యాన్ని మల్‌పేట్‌లోని తన అమ్మమ్మ ఇంట్లో గడిపారు. నాలుగేళ్ల వయసులో తన తల్లి, సోదరుడితో కలిసి గజాలా అమెరికాలోని జార్జియాకు వలస వెళ్లారు. ఆమె తండ్రి అంతర్జాతీయ వ్యవహారాల్లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఓ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పని చేసేవారు. ఇక గజాలా.. జార్జియా సదరన్ విశ్వవిద్యాలయంలో బీఏ ఆనర్స్ చదివారు. అట్లాంటాలోని ఎమరి వర్సిటీ నుంచి సాహిత్యంలో పీహెచ్‌డీ చేశారు. వివాహం అనంతరం గజాలా 1991లో రిచ్‌మండ్ ప్రాంతానికి మారారు. 30 ఏళ్ల పాటు ఆమె అక్కడే రేనాల్డ్స్ కమ్యూనిటీ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. 2019లో ఆమె తొలిసారిగా అమెరికా ఎన్నికల్లో గెలుపొందారు. 2024లో ఆమె సెనేట్ విద్య, వైద్య కమిటీ చైర్‌పర్సన్‌గా డెమోక్రటిక్ పార్టీ తరపున ఎన్నికయ్యారు.




# గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్‌కు ‘వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ’ అవార్డు

బోస్టన్: ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ ‘2025 వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ’ అవార్డును అందుకున్నారు. బోస్టన్ గ్లోబల్ ఫోరం వరల్డ్ సొసైటీ ఆధ్వర్యంలో అమెరికాలోని బోస్టన్‌లో ఆయన్ను ఘనంగా సన్మానించారు. భారత్‌తో పాటు ప్రపంచంలో శాంతి, పరిరక్షణ, నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో ఆయన చేసిన కృషికి గాను ఈ పురస్కారంతో గౌరవించారు. వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ అవార్డు పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 2025 సంవత్సరానికి గాను గురుదేవ్‌ను ఎంపిక చేశారు. ఈ అవార్డును ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచ శాంతికి సంబంధించి నైతిక, వ్యూహాత్మక మూలాలను బలోపేతం చేసిన అసాధారణ వ్యక్తులను సన్మానిస్తున్నారు. గతంలో ఈ పురస్కారం అందుకున్న ప్రముఖుల జాబితాలో జపాన్ మాజీ ప్రధాని షింజో అబే, జర్మనీ అప్పటి ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్ (2015), ఐరాస మాజీ సెక్రటరీ జనరల్ బాన్‌కీ మూన్ (2016), ఫిన్‌లాండ్ మాజీ అధ్యక్షుడు సౌలి నీనిస్టో (2018), ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ (2022), ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ (2024) ఉన్నారు.ఈ అవార్డు ఏర్పాటై పదేళ్లు అయిన సందర్భంగా గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్‌ను సత్కరించిన బోస్టన్ గ్లోబల్ ఫోరం .. 21వ శతాబ్దం శాంతి, అంతర్గత సామరస్యం, మతాంతర చర్చలు, ఎథికల్ టెక్నాలజీపై నిర్మితం కావాలని పునరుద్ఘాటించింది. శాంతి, సమన్వయం, ప్రపంచ నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం ద్వారా 180 దేశాల్లో మానవతా ప్రభావం, ఏఐ, డిజిటల్ యుగంలో నైతిక మార్గదర్శనం చేసినందుకు గాను ఈ గుర్తింపు పొందినట్లు పేర్కొంది. వ్యక్తిగతంగా ఆయన అనేక ఘర్షణ ప్రభావిత ప్రాంతాల్లో మధ్యవర్తిత్వం వహించారని తెలిపింది. కొలంబియాలో గురుదేవ్ ప్రమేయంతో ఎఫ్ఏఆర్సీ, ప్రభుత్వం మధ్య 52 ఏళ్ల సాయుధ సంఘర్షణకు ముగింపు పలికిందన్నారు.

ఇరాక్, శ్రీలంక, మయన్మార్, వెనిజులాల్లోనూ ఆయన మానవత్వంతో విభిన్న వర్గాల్లో విశ్వాసం పెంపొందించి ఏకతాటిపైకి తీసుకురావడంలో కృషిచేశారు. కశ్మీర్‌లో అనేకమందిని హింసను త్యజించి సమాజంలో తిరిగి కలిసిపోయేలా కృషి చేశారని బోస్టన్ గ్లోబల్ ఫోరం సహ వ్యవస్థాపకుడు, సీఈవో అన్స్ తువాన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



# 6 లేన్లుగా హైదరాబాద్ విజయవాడ హైవే..

## భూసేకరణకు కేంద్రం నోటిఫికేషన్

హైదరాబాద్ న్యూ డిల్లీ : హైదరాబాద్ నుంచి విజయవాడ మీదుగా వెళ్లేవారికి గుడ్‌న్యూస్.. నాలుగు లేన్లుగా ఉన్న ఈ రహదారి ఇప్పుడు ఆరు లేన్లుగా మారనుంది. ఈ మేరకు 65వ జాతీయ రహదారి విస్తరణకు కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. 269 కిలోమీటర్లు ఉన్న మొత్తం రహదారిలో 229 కి.మీ.ను నాలుగు వరసల నుంచి ఆరు లేన్లకు విస్తరించేందుకు భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల చేసింది.భూసేకరణకు సంబంధించి తెలంగాణ, ఏపీల్లో అధికారులను నియమిస్తున్నట్లు ఆ నోటిఫికేషన్‌లో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని 9 గ్రామాలు, నల్గొండ జిల్లా చిట్యాలలో 5, నార్కట్‌పల్లిలో 5, కట్టంగూర్‌లో 4, నకిరేకల్‌లో 2, కేతేపల్లిలో 4 గ్రామాలు, సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట మండలంలో 4, చివ్వెంలలో 6, కోదాడ మండలంలో 4, మునగాల మండలంలోని 5 గ్రామాల్లో భూసేకరణ బాధ్యతలను అక్కడి ఆర్డీవోలకు అప్పగించారు.ఇక ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ మండలంలో 4 గ్రామాలు, కంచికచర్లలో 4, జగ్గయ్యపేటలో 7, పెనుగంచిప్రోలులో 3, ఇబ్రహీంపట్నంలో 12, విజయవాడ రూరల్‌లో 1, విజయవాడ వెస్ట్‌లో 2, విజయవాడ నార్త్ లోని ఒక గ్రామంలో భూసేకరణ బాధ్యతలను అక్కడి జాయింట్ కలెక్టర్లకు అప్పగించారు.

# సామూహిక వీసాల రద్దు’.. అధికారాల కోసం కెనడా ప్రయత్నాలు!

కెనడా : వీసా మోసాలను అరికట్టేందుకు కెనడా మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భారత్, బంగ్లాదేశ్ నుంచి వీసా మోసాలు పెరుగుతున్నాయన్న అనుమానాల నేపథ్యంలో సామూహికంగా వీసాలను రద్దు చేసే అధికారాల కోసం కెనడా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి అమెరికా సంస్థలతో కలిసి ఇమిగ్రేషన్, రెఫ్యూజీ, సిటిజన్‌షిప్ కెనడా (ఐఆర్‌సీసీ), కెనడా బోర్డర్ సర్వీసెస్ ఏజెన్సీ (సీబీఎస్‌ఏ)లు ఇమిగ్రేషన్ మంత్రిత్వశాఖకు ఇప్పటికే ఓ ప్రజెంటేషన్ ఇచ్చినట్లు సీబీసీ వెల్లడించింది. మోసపూరిత విజిటర్ వీసా దరఖాస్తులను గుర్తించి రద్దు చేయడమే దీని ఉద్దేశంగా పేర్కొంది.మోసపూరిత విజిటింగ్ వీసా దరఖాస్తులను తిరస్కరించడం, రద్దు చేయడం కోసం కెనడా సంస్థలు-అమెరికా భాగస్వామ్యపక్షాలు ఓ వర్కింగ్ గ్రూపుగా ఏర్పడినట్లు ఆ ప్రజెంటేషన్ ద్వారా తెలిసినట్లు తాజా నివేదిక వెల్లడించింది. భారత్, బంగ్లాదేశ్ నుంచి వచ్చే వీసా దరఖాస్తులను అందులో ప్రముఖంగా ప్రస్తావించినట్లు తెలిపింది. ఎటువంటి సందర్భాల్లో సామూహిక వీసా రద్దు అధికారాలు ఉపయోగించాలనే అంశాలను వివరించినట్లు సమాచారం. మహమ్మారి, యుద్ధం తదితర అంశాలను ఉదాహరణగా పేర్కొన్నట్లు తెలిసింది. అంతేకాదు.. దీనికి సంబంధించిన ప్రతిపాదిత బిల్లు పార్లమెంటులోనూ ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది.అయితే, ఈ బిల్లుపై దాదాపు 300 స్వచ్ఛంద సంస్థలు ఆందోళనలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ తరహాలో వీసాలను రద్దు చేయడమనేది ‘సామూహిక బహిష్కరణ కార్యక్రమాన్ని’ చేపట్టేందుకు ప్రభుత్వానికి వీలు కల్పిస్తుందని మైగ్రెంట్ రైట్స్ నెట్‌వర్క్ పేర్కొంది. పెరుగుతున్న పెండింగ్ వీసా దరఖాస్తులను తగ్గించేందుకు ప్రభుత్వం ఈ ప్రయత్నాలు చేస్తున్నట్లే కనిపిస్తోందని ఇమిగ్రేషన్ న్యాయవాదులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు అంతర్జాతీయ విద్యార్థి వీసా కార్యక్రమాన్ని కఠినతరం చేస్తున్న కెనడా.. విదేశీ విద్యార్థుల వీసాలు భారీగా తిరస్కరిస్తున్నట్లు వెల్లడవుతోంది. అధికారిక లెక్కల ప్రకారం.. ఇటీవల భారతీయ విద్యార్థులు చేసుకున్న దరఖాస్తుల్లో 74శాతం తిరస్కరణకు గురయ్యాయి. అంతకుముందు ఇది 32శాతంగా ఉంది. ఇదే సమయంలో చైనా విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 24 శాతంగా ఉండగా.. మిగతా దేశాలవి 40 శాతం మాత్రమే ఉండటం గమనార్హం.



వుదయం



# ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ ,నవంబర్ 05(వుదయం ప్రతినిధి): ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు నియోజకవర్గంలో ఆకస్మాత్తుగా మంగళవారం కురిసిన భారీ వర్షం కారణంగా, నాగర్ కర్నూల్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు గాను, ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మున్సిపల్ ఉన్నతాధికారులు మరియు సంబంధిత శాఖలతో బుధవారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడెక్కడ వర్షపు నీరు కాలనీల్లోకి చేరిందో గుర్తించి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారికి అందుబాటులో ఉండి త్వరితగతిన స్పందించి నాణ్యమైన సేవలు అందించేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుని, అవసరమైన చోట శాశ్వత మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రజలకు ఇకముందు ఇలాంటి సమస్యలు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ బుగులోని వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్.



భూపాలపల్లి ,నవంబర్ 05(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని శ్రీ బుగులోని వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. మెట్ల మార్గం ద్వారా ఎమ్మెల్యే వెళ్తూ, భక్తులతో మాట్లాడారు. పలువురు భక్తులు ఎమ్మెల్యే తో సెల్ఫీలు దిగారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఎమ్మెల్యే గుట్ట కింద ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే భక్తులనుద్దేశించి మీడియాతో మాట్లాడారు. శ్రీ బుగులోని వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం జాతరకు రూ.7 కోట్లు నిధులు కేటాయించిందని, ఆ నిధులతో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జగ్గయ్యపేటలో ఏనుగు రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఒడ్డాల తిరుపతికి చెందిన ఏనుగు రథం వద్ద ఎమ్మెల్యే టెంకాయ కొట్టి రథాన్ని జాతరకు ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి టెంకాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఉన్నారు.

# సీఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞత తో నేడు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ- డీసీసీ ప్రధాన కార్యదర్శిఅబ్దుల్ సిరాజ్ ఖాద్రీ




మహబూబ్ నగర్, నవంబర్ 05(వుదయం ప్రతినిధి): సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కృషి వల్లే మహబూబ్ నగరంలో అండ గ్రౌండ్ డ్రెయినేజీకి రూ.603 కోట్లు, తాగునీటి పైపులైన్ వ్యవస్థ కోసం రూ.221 కోట్లు మంజూరైనట్లు గ్రౌండ్డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ చెప్పారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఎన్నడూ మహబూబ్నగర్ కు ఇంతస్థాయిలో పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరుకాలేదన్నారు. మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. ఇంతభారీ స్థాయిలో నిధులు మంజూరైనందుకు నేడు గురువారంసీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞత తెలిపేలా పట్టణంలో భారీ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల నుంచి కాంగ్రెస్, అనుబంధసంఘాల నాయకులు, కార్యకర్తలు ఉదయం 10.30 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావాలని సూచించారు. అక్కడి నుంచి మోటార్ బైక్ లతో అంబేద్కర్ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్, న్యూటౌన్, మెట్టుగడ్డ మీదుగా శ్రీనివాసకాలనీ వరకు అక్కడి తిరిగి క్లాక్ టవర్ వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. అనంతరం కృతజ్ఞతసభ నిర్వహిస్తామని అన్నారు. ఈ బైక్ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా మత్స్యసహకార సంఘం పర్సన్ ఇన్చార్జ్ గోనెల శ్రీనివాసులు, ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ మైనార్టీ విభాగం అసెంబ్లీ అధ్యక్షులు ఫకృద్దీన్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

# తులసిమాతకు ప్రత్యేక పూజలు



తులసిమాతకు పూజలు చేస్తున్న వుదయం ప్రతినిధి వెంకన్న దంపతులు

నిజాంసాగర్, నవంబర్ 05(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలకేంద్రంతో పాటు మండలంలోని వెల్గనూరు, మల్లూరు, ఆరేడు, హసన్‌పల్లి, మల్లూరు, వెల్గనూరు, అచ్చంపేట్ తదితర అన్ని గ్రామాలలో మహిళలు కార్తీకమాస పూజలను ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా బుధవారం పౌర్ణమి కావడంతో మహిళలు తులసిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ పిల్లాపాపలు, పాడిపంటలను చల్లంగ చూడుమంటూ అమ్మవారిని వేడుకున్నారు. ఇందులో భాగంగా వుదయం దినపత్రికా విలేకరి గుర్రపు వెంకన్న చంద్రకళ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇంటి ముంగిటగల తులసిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. మండలవ్యాప్తంగా కార్తీకపౌర్ణమి పూజలు ఆయా దేవాలయాల వద్ద ఘనంగా జరిపారు. దేవాలయాల వద్ద మహిళలు దీపాలంకరణతో ఆలయ ఆవరణం మహిళలతో కిక్కిరిసిపోయింది.

# అయ్యప్ప స్వాముల మాల ధారణ

-అయ్యప్ప స్వామి మాలధారణ ద్వారా శరీరం మనసు ఆత్మ శుద్ధి సాధించడానికి ఇది ఒక ఆధ్యాత్మిక మాలధారణ

-గడ్డం రమేష్ గురుస్వామి



రామకృష్ణాపూర్ /నవంబర్ 05(వుదయం ప్రతినిధి) : స్థానిక రామకృష్ణాపూర్ పట్టణంలోని కోదండ రామాలయం లోగల శ్రీ శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి సన్నిధి లో బుధవారం రోజున మాలధారణ కార్యక్రమం వేద పండితులు అంబా ప్రసాద్, రామకృష్ణ ఆధ్వర్యంలో గడ్డం రమేష్ గురుస్వామి కరముల మీదుగా అయ్యప్ప స్వామి మాలధారణ కార్యక్రమం కొనసాగింది.

ఈ సందర్భంగా రమేష్ గురుస్వామి మాట్లాడుతూ... అయ్యప్పస్వామి మాలాధారణ భక్తి మనసుకు పవిత్రతను, ఆత్మ శాంతిని ప్రసాదిస్తుందని, ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి మాలధారణ చేస్తే శరీరం మనసు ఆత్మ శుద్ధి సాధిస్తుందని ఇది ఒక ఆధ్యాత్మిక మాలధారణ అని విశేష శక్తులు ఉంటాయని, నియమ,నిష్టలతో దీక్షను ఆచరించడం ద్వారా జీవితంలో నియంత్రణ, క్రమశిక్షణ అలవడుతాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రామాలయం ఆలయ కమిటీ సభ్యులు పిల్లి మణి,

# రోడ్డు భద్రత పైన ప్రయాణికులకు ఎస్సై అవగాహన సదస్సు.



ఊర్కొండ , నవంబర్ 05(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం మండల కేంద్రంలోభద్రత పైన ఎస్సై కృష్ణ దేవ రోడ్డు భద్రత పైన అవగాహన సదస్సు నిర్వహించారు రోడ్ల పైన వెళ్లేటప్పుడు దృష్టి పెట్టుకోవాలని. రోడ్ల పైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకొని ఇంటికి సురక్షంగా చేరుకోవాలని కోరారు. రోడ్ల పైన ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని సూచించారు

# రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక



లక్షెట్టిపేట, నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): ఈ నెల 3న ఆదిలాబాద్ లో నిర్వహించిన జోనల్ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో గురుకుల విద్యార్థిని హనీషా ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి బుధవారం తెలిపారు. అండర్ 17 విభాగంలో ఈ నెల 7 నుంచి 9 వరకు మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈమె పాల్గొంటుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

# మేళ్లచెరువు శివాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

ఓం నమశ్శివాయ నామస్మరణతో మార్మోగిన దేవాలయ ప్రాంగణము



మేళ్లచెరువు/ హుజూర్నగర్ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి)బీ సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి వేడుక సందర్భముగా తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే భక్తులు అధిక సంఖ్యలో దేవాలయమునకు విచ్చేయడం జరిగినది. స్వామివారికి ఉదయాన్నే మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది. ఉదయము పూట భక్తులందరికీ హెూటల్ నారాయణ కుమారుడు నరసింహారావు,వారి కుటుంబం ప్రసాదాన్ని అందించడం జరిగింది.కార్తీక పౌర్ణమి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని హుజూర్నగర్ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో నాగెల్ల.శంబిరెడ్డి, చైర్మన్ శాగంరెడ్డి.శంబిరెడ్డి రేవియేషన్ కమిటీ సభ్యులు,పూజారులు కొంకపాక.శివ విష్ణువర్ధన్ శర్మ,శివధనంజయశర్మ, దేవాలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగినది.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

-కోర్టు తీర్పుల సాకుతో కొర్రీలు పెట్టడం సరికాదు

-ప్రభుత్వానికి గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి




హైదరాబాద్, నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): కోర్టు తీర్పులతో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం విచారకరమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు.బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, సుప్రీం కోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయించాలని సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తీర్మానించింది. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, సీనియర్ జర్నలిస్టులు షోయబుల్లా ఖాన్, సారంగపాణి, పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని,గత ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా తీరని అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. గ్రేటర్ సొసైటీలో ఉన్న దాదాపు 1350 మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగాఎదురుచూస్తున్నారని,ఇంటి స్థలం పొందకుండానే చాలా మంది చనిపోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పలువురు మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించినప్పటికీ స్థలం కేటాయింపునకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. ప్రత్యామ్నాయ జీవోల ద్వారా జర్నలిస్టు సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. అంతకుముందు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, భాస్కర్ రెడ్డి, గజ్జల వీరేశం, యార్వ. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న పెద్దవంగర లయన్స్ క్లబ్



పెద్దవంగర, నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):లయన్స్ క్లబ్ సభ్యత్వ నమోదులో మహబూబాబాద్ రీజియన్ పరిధిలో ఎక్కువ మందిని చేర్పించినందుకు గాను పెద్దవంగర లయన్స్ క్లబ్ కు ఉత్తమ అవార్డు లభించింది. మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో రీజియన్ చైర్మన్ దామెర సరేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ ఆర్య చంద్రశేఖర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి మల్లికార్జున చారి, చార్టెడ్ ప్రెసిడెంట్ ఏదునూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాపోలు శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్, అమృత రెడ్డి లకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేసేందుకు సభ్యులను పెద్ద ఎత్తున చేర్పించాలన్నారు. సమాజంలో సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులను ప్రోత్సహించి సభ్యత్వం ఇప్పించాలని సూచించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి మల్లికార్జున చారి మాట్లాడుతూ.

. ఉత్తమ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జోనల్ చైర్మన్ చిదిరాల నవీన్, పూర్వపు జిల్లా గవర్నర్లు లక్ష్మీనరసింహారావు, డాక్టర్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలులో సిసిఐ నిబంధనలను సడలించాలి.

స్లాట్ బుకింగ్ రద్దు చేయాలి .

సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపెల్లిమల్లేష్.




భూపాలపల్లి నవంబర్ 05(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని రెండు పత్తి మిల్లులలో సిసిఐ కొనుగోలు జరుగుతా ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తికి మద్దతు ధర 8100 కేటాయించింది కానీ 10% తేమ ఉంటే ?7600 పెట్టి కొనుగోలు చేస్తున్నారు 15% శాతం తేమ ఉంటే 7200 పెట్టి కొనుగోలు చేస్తున్నారు రైతులకు ప్రభుత్వం ఇచ్చినటువంటి మద్దతు ధర ఇవ్వడంలో విఫలం అవుతున్నాయి ఒక రైతు ట్రాలీలో రెండు క్వింటాలు పత్తి తెచ్చిన 10 క్వింటాల పత్తి తెచ్చిన తరుగు పేరుతో ఒక ట్రాలీ కి 20 కిలోల పత్తి తీస్తున్నారు రైతు ను సిసిఐ కొనుగోలు కేంద్రాలు నిలువు దోపిడీ చేస్తున్నాయి ఒకపక్క అకాల వర్షంతో ఒక ఎకరానికి పెట్టిన పెట్టుబడి రాలేను పరిస్థితి కానీ సీసీఐ కొత్త ఆకాంక్షలు పేరుతో రైతులను మాత్రం నట్టేట ముంచుతున్నారు సీసీఐ అవలంబిస్తున్న ఎల్ వన్ ఎల్ టు ఎల్ త్రీ అసమాతుల్య జాబు వర్క్ అలాట్మెంట్ స్లాట్ బుకింగ్ ను తక్షణమే రద్దు చేయాలని ఒక ఎకరానికి ఏడు క్వింటాల పత్తిని కొనుగోలు చేస్తామని ఆకాంక్షను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం మధ్య దళారు వ్యవస్థ చిల్లర కంటాల వ్యవస్థ ను రైతులు ఆశ్రయించకుండా తక్షణమే చిల్లర కాంటాలను రద్దుచేసి ఒకవేళ లైసెన్సు ఉంటే కాంటాకు స్టాంపు ఉండాలి కానీ ఎక్కడ కూడా కనబడడం లేదు 20% తేమ ఉన్న పత్తికి మద్దతు ధర 8100 కేటాయించాలని రైతులు పండించిన పత్తిని మొత్తం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తా ఉన్నాం .

ఈ రెండు మిల్లులలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని చర్యలు తక్షణమే చేపట్టాలని లేకపోతే ఆందోళన చేస్తామని అన్నారు నాయకులు కన్నూరు డానియల్ అంకుష్ శంకర్ పాల్గొన్నారు.

# లాటరీలో రూ.60 కోట్లు గెలిచిన ప్రవాస భారతీయుడు


కన్ను మూసి తెరిచేలోగా జీవితాలు మారిపోతాయి. అప్పటి వరకు బాగున్న వారు బికారులు అవ్వొచ్చు.. బికారి కాస్త కరోడ్ పతి కావొచ్చు. కావాల్సిందల్లా అదృష్టం కలసి రావడమే. ఈమధ్య కాలంలో ఇలా లక్కు కలిసి వచ్చి.. లాటరీల్లో భారీ మొత్తాన్ని గెలుచుకుంటున్న వారి గురించి తరచుగా వార్తల్లో చదువుతున్నాం. కొన్ని రోజుల క్రితం కేరళకు చెందిన ఓ యువకుడు తల్లి బర్త్ డే నంబర్ వచ్చేలా లాటరీ టికెట్ కొనడంతో అతడిని అదృష్టం వరించిన సంగతి తెలిసిందే. అతడు రూ.240 కోట్లకు పైగా గెలుచుకున్నాడు. ఈక్రమంలో తాజాగా ఇప్పుడు మరో ప్రవాస భారతీయుడికి లక్కు కలిసి వచ్చింది. అబుదాబిలో నిర్వహించిన లాటరీలో అతడు ఏకంగా రూ.60 కోట్లకు పైగా గెలిచాడు. యూఏఈలో నివాసం ఉంటున్న ఓ ప్రవాస భారతీయుడిని అదృష్టం వరించింది. అబుదాబి లో నిర్వహించే ప్రముఖ లాటరీ అయిన 'బిగ్ టికెట్ అబుధాబి 280' సిరీస్‌లో అతడు ఏకంగా రూ.60 కోట్లకు పైగా గెలిచాడు. ఆ వ్యక్తి పేరు శరవణన్ వెంకటాచలం. అతడు గత అక్టోబర్ 30న '463221' నంబరుతో ఉన్న టికెట్‌ను కొన్నారు. ఇక తాజాగా ఈ లాటరీకి సంబంధించి లక్కీ డ్రా తీయగా.. శవరణన్ కొన్న టికెట్‌ను అదృష్టం వరించింది. రూ.60.42 కోట్లు (25 మిలియన్ల దిర్హామ్‌లు) గెలుచుకున్నారు. 'బిగ్ టికెట్ అబుదాబి' పేరుతో ఇక్కడ తరచుగా లక్కీ డ్రా తీస్తుంటారు. బిగ్ టికెట్ అబుదాబి 280 సిరీస్‌కు సంబంధించి నిన్న అనగా నవంబర్ 3న డ్రా తీశారు. దీనిలో వెంకటాచలం కొనుగోలు చేసిన టికెట్‌కు జాక్‌పాట్ తగిలింది. వెంకటాచలం లాటరీలో రూ.60 కోట్లు గెలిచారనే విషయం అతడికి చెప్పడం కోసం షో నిర్వాహకులైన బౌచ్రా, రిచార్డ్.. శరవణన్‌ని ఫోన్‌లో సంప్రదించారు. కానీ ఆయన అందుబాటులోకి రాలేదు. చాలా సార్లు ఫోన్ చేసినప్పటికీ.. శరవణన్ మొబైల్ స్విచ్ఛాఫ్ అనే వస్తుందని నిర్వాహకులు తెలిపారు. అయితే ఈమెయిల్ ద్వారా శరవణన్‌ని సంప్రదిస్తామని వెల్లడించారు. గత సిరీస్ విజేత అయిన హరూన్ సర్దర్ నూర్ ఈసారి లక్కీ డ్రా తీశారు.

## శ్రీశ్రీ రవిశంకర్‌కు 'వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ అవార్డు 2025



భారతీయ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్‌కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ గౌరవం లభించింది. బోస్టన్ గ్లోబల్ ఫోరం, ఏఐ వరల్డ్ సొసైటీ సంయుక్తంగా ఆయనకు "వరల్డ్ లీడర్ ఫర్ పీస్ అండ్ సెక్యూరిటీ అవార్డు 2025"ను ప్రకటించాయి. గడిచిన దశాబ్దకాలంగా (2015-2025) ప్రపంచ శాంతి, సయోధ్య, మానవతా రంగాల్లో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. "స్వార్థం, పక్షపాతం లేని శాంతి వారధి" అని ఫోరం ఆయనను అభివర్ణించింది.గతంలో జపాన్ ప్రధాని షింజో అబే, జర్మన్ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, ఐక్యరాజ్యసమితి మాజీ సెక్రటరీ జనరల్ బాన్ కీ-మూన్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఇప్పుడు వారి సరసన శ్రీశ్రీ రవిశంకర్ నిలవడం భారత దేశానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రపంచవ్యాప్తంగా 180కి పైగా దేశాల్లో శ్రీశ్రీ రవిశంకర్ చేపట్టిన మానవతా కార్యక్రమాలు, సంఘర్షణల పరిష్కారానికి చేసిన ప్రయత్నాలకు ఈ అవార్డు అద్దం పడుతోంది. ముఖ్యంగా కొలంబియాలో 52 ఏళ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ, ఎఫ్ఏఆర్‌సీ గెరిల్లాల మధ్య వివాదాన్ని ముగించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అలాగే ఇరాక్, శ్రీలంక, మయన్మార్, వెనిజులా వంటి దేశాల్లో శాంతి స్థాపన కోసం మధ్యవర్తిత్వం వహించారు. ఆయన స్థాపించిన 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' ఫౌండేషన్ ద్వారా శ్వాస, ధ్యానం వంటి ప్రక్రియలతో మానసిక ఒత్తిడిని తగ్గించి ఎంతో మందికి ఉపశమనం కలిగిస్తున్నారు.ఈ పురస్కారం అందుకున్న అనంతరం శ్రీశ్రీ రవిశంకర్ స్పందించారు. "శాంతి అనేది కేవలం ఒక పదం కాదు, దాన్ని ఆచరణలోకి తీసుకురావాలి. మనం భద్రతకు ఎంతో ప్రాధాన్యత ఇస్తాం, కానీ శాంతికి తక్కువ శ్రద్ధ చూపిస్తాం. శాంతిని నెలకొల్పడం చాలా ముఖ్యం. మన సమాజంలో నెలకొన్న అపనమ్మకం, సంక్షోభాన్ని తొలగించగల నైతిక, ఆధ్యాత్మిక శక్తి మనకు అవసరం" అని ఆయన పేర్కొన్నారు. ఈ పురస్కారం ప్రపంచ యవనికపై భారత ఆధ్యాత్మిక, మానవతా నాయకత్వానికి లభించిన గుర్తింపుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

## లాలూ-రబ్రీ దేవిల పాలన 'జంగిల్ రాజ్' అంటూ అమిత్ షా తీవ్ర విమర్శ



బీహార్‌లో మళ్లీ 'జంగిల్ రాజ్' ను ప్రజలు కోరుకోవడం లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవిల పాలనలో రాష్ట్రం అరాచకంగా మారిందని, ఆ చీకటి రోజులను ఎవరూ మర్చిపోలేరని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పశ్చిమ చంపారన్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. "నవంబర్ 6, 11 తేదీల్లో ఈవీఎం బటన్‌ను ఎంత గట్టిగా నొక్కాలంటే, ఆ మోత ఇటలీలో ప్రతిధ్వనించాలి" అంటూ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు.1990లు, 2000ల ప్రారంభంలో రాష్ట్రంలో నేరాలు, అరాచకాలు పెరిగిపోయాయని గుర్తుచేసిన అమిత్ షా, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే శాంతిభద్రతలు అదుపులోకి వచ్చాయని తెలిపారు. లాలూ-రబ్రీ హయాంలోనే రాష్ట్రంలోని అనేక చక్కెర మిల్లులు మూతపడ్డాయని ఆరోపించారు. మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తే, మూతపడిన అన్ని మిల్లులను తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.సోనియా గాంధీ, లాలూ ప్రసాద్ యాదవ్‌లను లక్ష్యంగా చేసుకుని అమిత్ షా విమర్శలు గుప్పించారు. "ఒక నాయకురాలు తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలని చూస్తుంటే, మరో నాయకుడు తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని ఆరాటపడుతున్నారు. కానీ ఢిల్లీలో గానీ, పాట్నాలో గానీ కుర్చీలు ఖాళీగా లేవని వారు గుర్తుంచుకోవాలి" అని ఆయన ఎద్దేవా చేశారు.రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ, 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రత విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటోందని, ఆర్టికల్ 370 రద్దు కూడా అందులో భాగమేనని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు కొందరు నేర చరితులను వెనకేసుకొస్తున్నాయని, అలాంటి శక్తులను ఓటర్లు తిరస్కరించాలని కోరారు. 'జీవికా దీదీ'ల మహిళా స్వయం సహాయక బృందాలు విషయంలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారు ప్రభుత్వానికి ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, ప్రతి జీవికా దీదీకి అదనంగా రూ. 2 లక్షలు అందిస్తామని ప్రకటించారు.

## మొకామా ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో లలన్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు



ఓటింగ్ రోజున పేద ప్రజలు బయటకు రాకుండా వారి ఇళ్లకు తాళాలు వేయాలని కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై బీహార్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఇటీవల మొకామా ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న లలన్ సింగ్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో ఓటింగ్ జరిగే రోజున పేద ప్రజలు బయటకు రాకుండా వారి ఇళ్లకు తాళాలు వేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారు ఓటు వేయకుండా అడ్డుకోవాలని ఆయన సూచించారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఆయన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.ఈ వీడియోను ఆర్జేడీ నాయకులు సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించేలా కేంద్ర మంత్రి ప్రవర్తించారని వారు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ఓటర్లను బెదిరించేలా మాట్లాడారని ఆరోపిస్తూ ఈసీకి ఫిర్యాదు కూడా చేశారు. బెదిరింపుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేసినందుకు కేంద్ర మంత్రిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వీడియో ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని లలన్ సింగ్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది.

## వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా.. హైదరాబాదీ మహిళ



అమెరికాలో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు తమ సత్తా చాటారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్ నగర మేయర్‌గా భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇక వర్జీనియాలో జరిగిన ఎల్జీ ఎన్నికల్లో మరో భారత సంతతికి చెందిన మహిళ సత్తా చాటారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ అభ్యర్థిని గజాలా హాష్మీ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై భారీ మెజారిటీతో గెలుపొందారు. హాష్మీ 15వ సెనెటోరియల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన మొదటి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్ గజాలా. ఈమె భారత సంతతికి చెందిన మహిళే కాదు.. హైదరాబాద్ వాసి కూడా. గజాలా హాష్మీ.. 1964లో హైదరాబాద్‌లో జియా హాష్మీ, తన్వీర్ హాష్మీ దంపతులకు జన్మించారు. తన బాల్యాన్ని మల్‌పేట్‌లోని తన అమ్మమ్మ ఇంట్లో గడిపారు. నాలుగేళ్ల వయసులో తన తల్లి, సోదరుడితో కలిసి గజాలా అమెరికాలోని జార్జియాకు వలస వెళ్లారు. ఆమె తండ్రి అంతర్జాతీయ వ్యవహారాల్లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఓ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పని చేసేవారు. ఇక గజాలా.. జార్జియా సదరన్ విశ్వ విద్యాలయంలో బీఏ ఆనర్స్ చదివారు. అట్లాంటాలోని ఎమరి వర్సిటీ నుంచి సాహిత్యంలో పీహెచ్‌డీ చేశారు. వివాహం అనంతరం గజాలా 1991లో రిచ్‌మండ్ ప్రాంతానికి మారారు. 30 ఏళ్ల పాటు ఆమె అక్కడే రేనాల్డ్స్ కమ్యూనిటీ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. 2019లో ఆమె తొలిసారిగా అమెరికా ఎన్నికల్లో గెలుపొందారు. 2024లో ఆమె సెనేట్ విద్య, వైద్య కమిటీ చైర్‌పర్సన్‌గా డెమోక్రటిక్ పార్టీ తరపున ఎన్నికయ్యారు.

## న్యూయార్క్ మేయర్‌గా మమ్‌దానీ



అమెరికా స్థానిక ఎన్నికల్లో ఫలితాలు అమెరికాలోని అధికార రిపబ్లికన్ పార్టీకి షాకిచ్చాయి. ఈ ఎన్నికల్లో అత్యంత కీలకంగా మారిన న్యూయార్క్ నగర మేయర్ పదవిని డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ ఎగరేసుకుపోయారు. భారతీయ-ఉగాండ మూలాలున్న ఆయన ఓటమి కోసం ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగారంటే ఈ ఎన్నిక అధ్యక్షుడికి ఎంత ప్రతిష్ఠాత్మకంగా మారిందో అర్థం చేసుకోవచ్చు. ఎన్నికలకు కొన్ని గంటల ముందు కూడా "కమ్యూనిస్టు భావజాలం కలిగిన మమ్‌దానీ న్యూయార్క్ మేయర్‌గా గెలిస్తే నేను కనీస అవసరాలకు సరిపడినంత స్థాయిలోనే నిధులు కేటాయిస్తాను" అని ట్రంప్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఇప్పుడు అతిపిన్న వయస్సు (34 ఏళ్లు)లో న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికైన వ్యక్తిగా మమ్‌దానీ రికార్డ్ సృష్టించారు. న్యూయార్క్ మేయర్‌గా గెలిచిన మమ్‌దానీ భారతీయ సినీ డైరెక్టర్ మీరానాయర్ కుమారుడు కావడం విశేషం. ఉగాండా జాతీయుడైన మహమూద్ మమ్‌దానీ-మీరాకు జన్మించిన సంతానమే జొహ్రాన్. సోషలిస్ట్ భావజాలం ఉన్న అతడు న్యూయార్క్ మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై విజయం సాధించడం విశేషం.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లాలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన ముగ్గురు దుర్మరణం చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల సమాచారం ప్రకారం, గానుగాపూర్ అమ్మవారి దర్శనానికి వెళ్లివస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వచ్చిన డీటీడీసీ గూడ్స్ వాహనాన్ని ఢీ కొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఢీ కొట్టిన ప్రభావంతో కారు ధ్వంసమై లోపల చిక్కుకున్న ప్రయాణికులను స్థానికులు బయటకు తీశారు. ప్రారంభ సమాచారంప్రకారం, మృతులు తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పరిధికి చెందినవారని గుర్తించారు. గాయపడిన ఇద్దరిని బీదర్ జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి వాహనాల వేగమే కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

# ట్రంప్ వ్యూహం ఫలితంగా భారత్‌కు రష్యా షాక్

రష్యా చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు మద్దతుగా నిలుస్తున్నందున భారత్‌పై గతంలో అమెరికా 50 శాతం సుంకాలు విధించింది. అయినప్పటికీ, భారత్ మిత్ర దేశానికి అండగా ఉండాలని నిర్ణయించుకుంది. అదే సమయంలో, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, రష్యా చమురు కొనుగోళ్లను ఆపలేమని భారత్ స్పష్టం చేసింది.భారత్ రాజీ పడకపోవడం వలన, ట్రంప్ సర్కార్ సుంకాలను తగ్గించే విషయంలో వెనక్కి తగ్గలేదు.ఈ పరిస్థితిలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యూహాన్ని మార్చారు. భారత్‌పై ఒత్తిడి పెట్టడం ద్వారా ఉపయోగం లేదని భావించిన ట్రంప్, రష్యాలోని చమురు రిఫైనరీలను నేరుగా టార్గెట్ చేయడం ప్రారంభించారు. ఈ ఆంక్షలు ఈ నెల 21 నుండి అమల్లోకి వస్తాయి. ఫలితంగా, ఇప్పటికే ఇబ్బందిలో ఉన్న రష్యా చమురు కంపెనీలు మరింత ఒత్తిడిలో పడతాయని తెలుస్తోంది.తద్వారా, రష్యా ఆయిల్ రిఫైనరీలు భారత్‌కు ఎగుమతి చేస్తున్న చమురును తగ్గించే నిర్ణయం తీసుకున్నాయి. అక్టోబర్ నెల ప్రారంభ వారాలలో రోజుకు 1.95 మిలియన్ బ్యారెల్‌లుగా సరఫరా చేసేవి, చివరి వారానికి 1.19 మిలియన్ బ్యారెల్‌లకు తగ్గించబడినట్లు అంతర్జాతీయ వెసెల్ ట్రాకర్ కెప్లర్ డేటా వెల్లడించింది. ఈ నిర్ణయం రోజ్ నెఫ్ట్, లూక్ ఆయిల్ వంటి రిఫైనరీలు తీసుకున్నట్లు సమాచారం. నిపుణులు ఈ ప్రభావంపై మరింత స్పష్టత వచ్చే నెలలో తెలుస్తుందని అంచనా వేస్తున్నారు.ట్రంప్ యొక్క ఈ వ్యూహం ద్వారా, భారత్ రష్యా చమురు కొనుగోళ్లను కొనసాగించడంలో ఎటువంటి అంతరాయం లేకుండా ఉంటుందని సర్కార్ అర్థం చేసుకుంటోంది. ఫలితంగా, భారత చమురు రిఫైనరీలు ఇప్పుడు రష్యా కాకుండా ఇతర ప్రత్యామ్నాయ సరఫరాదారులపై దృష్టి సారించాల్సి ఉంది. ఇప్పటికే దుబాయ్ మరియు ఇతర గల్ఫ్ దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. అంతేకాదు, అమెరికా నుండి చమురు దిగుమతులను పెంచే అవకాశాలు కూడా ఉన్నాయి.

## సుప్రీం తీర్పు ముందు ట్రంప్ వార్నింగ్ అమెరికా ఎకానమీకి పెద్ద షాక్?



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుందని హెచ్చరించారు. ముఖ్యంగా అమెరికా సుప్రీం కోర్టు ఒక కీలక తీర్పు ఇవ్వబోతున్న సమయంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.ఇటీవల అమెరికా సుప్రీం కోర్టు, అధ్యక్షుడు ట్రంప్ చైనా, భారత్ సహా పలు దేశాలపై భారీ టారిఫ్‌లు విధించిన నిర్ణయం తన అధికార పరిధిలోకే వస్తుందా, లేక అధికారం మించి తీసుకున్న నిర్ణయమా అన్న అంశంపై విచారణ జరుపుతోంది.కోర్టు తీర్పు ట్రంప్ నిర్ణయాలకు వ్యతిరేకంగా వస్తే, అధ్యక్షుడి వాణిజ్య అధికారాలపై పరిమితులు విధించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.అయితే ట్రంప్ మాత్రం కోర్టు తన అధికారాలను తగ్గించే విధంగా తీర్పు ఇస్తే, 'అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది' అని గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఆయన ప్రకారం, తాను తీసుకున్న టారిఫ్ పెంపు నిర్ణయాల వల్ల అమెరికా ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగిందని, దేశ ఆర్థిక స్థితి బలపడిందని చెప్పారు.తాజాగా జదీూ 60 వీఱఅబ్‌వం ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ట్రంప్, 'కోర్టు నా టారిఫ్ అధికారాలను రద్దు చేస్తే, అమెరికా ఎకానమీ గో టు హెల్ అవుతుంది' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన టారిఫ్ పాలసీ వల్ల అమెరికా స్టాక్ మార్కెట్ భారీ లాభాలను సాధించిందని ఆయన పేర్కొన్నారు.ఇక సుప్రీం కోర్టు మాత్రం ట్రంప్ ఈ టారిఫ్ నిర్ణయాలను ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్ పరిధిలో తీసుకున్నారా, లేక తన అధికారాలను మించి వ్యవహరించారా అనే అంశాన్ని పరిశీలిస్తోంది. అధ్యక్షుడిగా ట్రంప్ దాదాపు 90 దేశాలపై టారిఫ్‌లు పెంచి ప్రపంచ వాణిజ్య వాతావరణాన్ని కుదిపేశారు. ముఖ్యంగా చైనాపై 145 శాతం వరకు, భారత్‌పై సుమారు 50 శాతం టారిఫ్‌లు విధించారు.ఈ చర్యల వల్ల అమెరికా ప్రభుత్వానికి దాదాపు 90 బిలియన్ డాలర్ల అదనపు ఆదాయం లభించిందని, గత ఏడాదితో పోలిస్తే టారిఫ్ ఆదాయం 242 శాతం పెరిగిందని సమాచారం.

## అగ్రకులాల నియంత్రణలో భారత సైన్యం..



బిహార్ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ.. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రం అవుతోంది. ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాల్లో భాగంగా చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణం అవుతున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. తాజాగా చేసిన వ్యాఖ్యలు పెను సంచలనంగా మారాయి. భారత సైన్యాన్ని ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో పెను దుమారాన్ని రేపాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఔరంగాబాద్‌లో మంగళవారం నిర్వహించిన సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ.. తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ జనాభాలో కేవలం 10 శాతం మంది మాత్రమే ఉన్న (అగ్రవర్ణాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ) దేశంలోని కార్పొరేట్ రంగం, బ్యూరోక్రసీ, న్యాయవ్యవస్థలో అవకాశాలను పొందుతున్నారని పేర్కొన్నారు. భారత సైన్యం కూడా ఆ 10 శాతం మంది నియంత్రణలోనే ఉందని తీవ్ర దుమారం రేపే వ్యాఖ్యలు చేశారు. ఇక దేశంలో మిగిలిన 90శాతం మంది ప్రజలు.. అంటే వెనుకబడిన తరగతులు (ఓబీసీలు), దళితులు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు), ఇతర మైనారిటీలు వ్యవస్థలో ఎక్కడా కనిపించడం లేదని రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. అయితే గత ఏడాది నుంచి ప్రతిపక్షాలు ప్రధానంగా డిమాండ్ చేస్తున్న జాతీయ కుల జనగణన గురించి మాట్లాడుతూ.. ఆ గణాంకాలు తమకు అవసరమని, అవి లేకపోతే రాజ్యాంగాన్ని పరిరక్షించడం సాధ్యం కాదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎంతమంది దళితులు, ఓబీసీలు, మహిళలు, మైనారిటీలు ఉన్నారో తమకు సమాచారం కావాలని రాహుల్ డిమాండ్ చేశారు. 90 శాతం మందికి భాగస్వామ్య హక్కులు లేకపోతే రాజ్యాంగాన్ని రక్షించలేమని తెలిపారు. అయితే.. చాలా రోజులుగా సామాజిక న్యాయ పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ.. భారత సైన్యాన్ని ప్రస్తావించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అయితే ఇండియన్ ఆర్మీని ఉద్దేశించి రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదేం తొలిసారి కాదు. గతంలో సైన్యాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై న్యాయస్థానాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. మందలించిన సంఘటనలు ఉన్నాయి. 2022 డిసెంబర్‌లో అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో భారత్-చైనా సైనిక ఘర్షణ జరిగిన తర్వాత.. రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో భాగంగా.. చైనా సైనికులు భారత సైనికులను కొడుతున్నారని వ్యాఖ్యానించారు.

## కేంద్రం నా బెంచ్‌ను తప్పించుకోవాలని భావిస్తోంది



ట్రిబ్యునల్ రిఫామ్స్ చట్టం రాజ్యాంగ బద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనానికి బదిలీ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.ఈ అంశంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం విచారణ కొనసాగుతోన్న మధ్యలో కేంద్రం అభ్యర్థించడం గమనార్హం. నవంబరు 3న సోమవారం పిటిషనర్ల వాదనలు పూర్తయ్యాక, అంతర్జాతీయ మధ్యవర్తిత్వంలో పాల్గొనడానికి వీలుగా అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోరడంతో జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణను వాయిదా వేసింది. ఈ క్రమంలో ఐదుగురు జడ్జిల బెంచ్‌కు బదిలీ చేయాలని ఏజీ అభ్యర్థించారు. దీంతో షాకైన న్యాయమూర్తులు.. 'ప్రస్తుత బెంచ్‌ను తప్పించుకోవాలనే రీతిలో కేంద్రం ఉన్నట్టుంది' అని వ్యాఖ్యానించారు. 'కేంద్ర ప్రభుత్వం ఇలాంటి వైఖరి అవలంభిస్తుందని, న్యాయస్థానంతో ఇటువంటి ట్రిక్స్ ప్లే చేస్తుందని మేము ఊహించలేదు.." అని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. మరో 20 రోజుల్లోనే జస్టిస్ గవాయ్ పదవీకాలం ముగియనున్న సంగతి తెలిసిందే. "మేము పిటిషనర్ల తరఫు లాయర్ల వాదనలు పూర్తిస్థాయిలో విన్నాం.. వాదనలు పూర్తయిన తరువాత ఏ ఒక్కసారి కూడా అటార్నీ జనరల్ 'కేంద్ర ప్రభుత్వం ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనానికి ఈ అంశం రిఫర్ చేయమందని కోరలేదు" అని పేర్కొన్నారు. 'కానీ, మేము ఈ అభ్యర్థనను తిరస్కరిస్తున్నాం.. అలాగే, ప్రస్తుత ధర్మాసనాన్ని కేంద్రం తప్పించుకునే ఉద్దేశంలో ఉంది ఎందుకంటే మరికొద్ది రోజుల్లో సీజేఐ పదవీకాలం ముగియనుంది' అని జస్టిస్ గవాయ్ అన్నారు. సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌ను ఎంపిక చేసిన విషయం తెలిసిందే.

## ఒక్క ఓటు తొలగించినా.. మీ అంతు చూస్తాం: మమతా బెనర్జీ

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎస్ఐఆర్ నిర్వహించడంపై తీవ్ర దుమారం చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా రెండో దశ నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని 12 రాష్ట్రాల్లో ఈ ఎస్ఐఆర్ రెండో దశను నిర్వహించనున్నట్లు తెలిపింది. అందులో.. ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్.. రాష్ట్రాలతోపాటు అండమాన్ అండ్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరి వంటి కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. అయితే దీన్ని తమిళనాడు తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో కూడా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రోడ్డెక్కి.. ఎస్ఐఆర్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు మంగళవారం (నవంబర్ 4) జరిగిన నిరసనలకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నాయకత్వం వహించారు. కోల్‌కతా వీధుల్లో నిర్వహించిన భారీ ర్యాలీలో మమత పాల్గొన్నారు. ఈ ఎస్ఐఆర్‌ను.. బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై చేస్తున్న నిశ్శబ్ద రిగ్గింగ్‌గా అభివర్ణించారు. అంతేకాకుండా బిహార్‌లో ఎంతమంది రోహింగ్యాలు, బంగ్లాదేశీల వివరాలు లభించాయో ఎన్నికల సంఘం చెప్పాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ఒక్క ఓటర్‌ని అయినా ఓటర్ లిస్ట్ నుంచి తొలగిస్తే.. బీజేపీ ప్రభుత్వం పతనం అయ్యేలా టీఎంసీ చూస్తుందని మమత హెచ్చరించారు.

## సంపాదకీయం

# భారంగా రీయంబర్స్‌మెంట్ బకాయిలు!

సామాజిక సేవగా అందాల్సిన విద్య సరళీకర ఆర్థిక విధానాల పుణ్యమా అని పూర్తిగా ప్రయివేటీకరించబడింది. ఫలితంగా తెలుగు నాట అనేక ప్రయివేటు విద్యాసంస్థలు కుప్పలుతెప్పలుగా వెలిశాయి. విద్య పెట్టుబడి లేని చిన్న వ్యాపారం కనుక కాస్తా కూస్తో ఆస్తులు ఉన్నవారు ఈ రంగంలో పెట్టుబడులు పెట్టారు. ప్రభుత్వాలు కూడా అప్పటివరకు ఉన్న ప్రభుత్వ డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల స్థానంలో ప్రయివేటు యాజమాన్యాలను ప్రొత్సహించి, విచ్చలవిడిగా అనుమతులిచ్చింది. ప్రభుత్వ విద్యారంరంగానికి ఇచ్చే గ్రాంట్లు, నియామకాలు తగ్గించి వేశాయి. ఒకరకంగా ప్రభుత్వం ఉన్నత విద్యాబాధ్యతల నుండి క్రమంగా వైదొలగుతూ వచ్చాయని చెప్పవచ్చును. అంతేకాదు, ఒకప్పుడు అన్నీ డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలు ప్రభుత్వ రంగంలో మాత్రమే ఉంటే, ప్రభుత్వ వైఖరి మూలంగానే ప్రయివేటు విద్యావ్యవస్థ వేళ్లూనుకుంది. అందుకు ఉదాహరణ తెలంగాణా రాష్ట్రంలో 696 డిగ్రీకళాశాలలు ఉంటే అందులో 578 ప్రయివేటు కళాశాలలు. 256 ఇంజ నీరింగ్ కళాశాలల్లో 202 ప్రయివేటు యాజమాన్యంలోనే ఉన్నాయి. 123 పార్మసీ కళాశాలలుంటే వాటిలో 103 ప్రయివేటు యాజమాన్యం లోనివే. ఈ గణాంకాలు దేన్ని సూచిస్తున్నాయి? దీంతో ప్రయివేటు, ప్రభుత్వ విద్యానాణ్యత, సౌకర్యాల మధ్య అంతరం పెరిగింది. దీంతో ప్రభు త్వ విద్యాలయాల్లో నమోదు తగ్గి, ప్రయివేటు విద్యాసంస్థల్లో నమోదు శాతం పెరిగింది. ఈదశలో అధికారంలోకి వచ్చిన వైయస్ రాజశేఖరరెడ్డి తిరిగి ప్రభుత్వ కళాశాలలకు ప్రాణప్రతిష్ట చేయడానికి బదులు అప్పటికప్పుడు ఓట్ల ప్రయోజనం చేకూరే ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం వైపు మొగ్గుచూపారు. ఫలితంగా ప్రభుత్వ డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు పూర్తిగా దివాళా తీయగా, పోటీలో కునారిల్లే దశలో ఉన్న ప్రయివేటు ఇంజనీరింగ్‌తో పాటు డిగ్రీ కళాశాలలకు తిరిగి ప్రాణప్రతిష్ట చేసినట్లయింది. ప్రభుత్వ ఉన్నత విద్యావ్యవస్థను బలోపేతం చేయాల్సిన కోట్లాది రూపాయలు ప్రజాధనం ఫీజురీయంబర్స్‌మెంట్ పేరుతో ప్రయివేటు విద్యాసంస్థల ధారాదత్తం చేసి పడేశాడు. అయితే ఇందులో చదువకున్న కొంతమంది పేద విద్యార్థులకు ఇది మేలు కూర్చిన మాట వాస్తవం. కానీ పేదల ఆస్తిగా అభివృద్ధి చెందాల్సిన ప్రభుత్వ కళాశాలల్ని గాలికి వదిలిన ఫలితంగా ఫీజురీయంబర్సమెంట్ సంక్షోభం దశకు చేరుకుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం 2015లో "తెలంగాణా రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఫీజు రీయంబర్స్ మెంట్" అనే వ్యవస్థను దీనికోసం ఏర్పాటు చేసింది. అయితే మూతపడ్డ ఇంజనీరింగ్ కళాశాలలను అద్దెకు తీసుకుని ఈయన గురుకులాలను ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు మందగించింది. వైఎస్సార్ ఉన్నత విద్యావ్యవస్థను, కేసీఆర్ ప్రాథమిక విద్యావ్యవస్థ మనుగడను తమ అనాలోచిత నిర్ణయాల వలన దెబ్బతీసినట్లయింది. కేసీఆర్ రెండవసారి అధికారంలోకి వచ్చిన కాలంలోనే ఒక్కో ప్రయివేటు కళాశాలకు కోట్లాది రూపాయల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు పోగుపడ్డాయి. తప్పనిసరి పరిస్థితుల్లో 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ పథకం కొనసాగించాల్సిన అనివార్యత చోటుచేసుకుంది. అయితే ఇక్కడ కొనసాగించ డమంటే బంద్ చేయాలని ఉద్దేశం కాదు, దాన్ని అమలును పూర్తిగా పట్టించు కోకపోవడం వల్ల పథకమే పతానవస్తకు చేరింది. ఇప్పటికీ ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో కోట్లాది రూపాయల బకాయిలు పేరుకుపోయాయి. "కన్నతల్లికి కూడు పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తా" అన్న చందంగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విదేశీ యూనివర్సిటీల్లో చదివేవారి ఫీజు బకాయిలు విడుదల చేసింది. కానీ, ఇక్కడ ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు మాత్రం విడుదల చేయకపోవడం శోచనీయం. ఇప్పటికే 10వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రయివేటు విద్యాసంస్థలకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని సమాచారం. ఏడాదిన్నర కాలంగా ప్రయివేటు విద్యా సంస్థలని సర్కార్ ఏదోవిధంగా బుజ్జగిస్తూ వస్తున్నది. అయినప్పటికీ తమ బకాయిలు చెల్లించకపోవడంతో గత్యంతరం లేని స్థితిలో ప్రయివేటు కళాశాలల యాజమాన్యం బంద్‌కు పిలుపునిచ్చింది. విద్యార్థుల పరీక్షల ముందు ప్రతియేటా ఇలా చేయడం కూడా సరైంది కాదు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత కూడా యాజమాన్యాలపై ఉంది. ఎందుకంటే, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో హాల్‌టిక్కెట్లు, పై చదువుల కోసం వెళ్లే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఆ భారమంతా ఇప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు మోయాల్సి వస్తున్నది. ఇది కూడా సర్కార్ గమనించి పరిష్కరించాల్సిన అంశం. కార్పోరేట్ స్థాయి సంస్థలు తప్ప, చిన్న చిన్న ప్రయివేటు విద్యాసంస్థలకు రూ. ఐదు కోట్లు, పెద్ద సంస్థలైతే పది కోట్ల ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం బకాయిలు చెల్లించడం తలకు మించిన భారమే కావచ్చు! కానీ ఇచ్చిన హామీ ప్రకారం విడతల వారిగా రూ. 600కోట్లు చెల్లిస్తామని చెప్పి విస్మరించడం బాధ్యతారహిత్యం. దాంతోనే యాజమాన్యాలు మళ్లీ సమ్మెబాట పట్టాయనడంలో సందేహం లేదు. అలాగే గతంలో ఉన్నవి చెల్లించబోమని, కొత్త బకాయిలకే తమ బాధ్యత అని చెప్పడం కూడా సరైందికాదు. ప్రభుత్వమంటే నే మంచీచెడులు అన్ని చూడాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ప్రభుత్వ నేతలో అది లోపించందని అర్థమవుతున్నది. ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యం కూడా విషమపరిస్థితులనే ఏదుర్కొంటున్నాయి. తమవద్ద ఉన్న వందలాది మంది బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది వేతనాల చెల్లింపునకు స్థిరాస్తులు తెగనమ్ముకుంటున్న పరిస్థితి. ఇలాంటి స్థితిలో ఫీజురీయంబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం ఇచ్చే ఉపశమనం పై లేపనం లాంటిదే గాని పూర్తిగా స్వాంతన చేకూర్చే చర్య కూడా కాదు!? దీర్ఘకాలిక సామాజిక అభివృద్ధి ప్రణాళిక లేని ఇలాంటి డొల్ల పథకాల డొల్లతనాన్ని, పాలకుల ఆలోచనల్లోని అవిటితనాన్ని బహిర్గత పరుస్తున్నది. ప్రస్తుతం ప్రభుత్వ విద్యావ్యవస్థ ఎప్పుడో దెబ్బతిన్నా ఈ ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలతో ప్రయివేటు విద్యావ్యవస్థ పతనం అంచుపై వేలాడుతోంది. అటు ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కాకపోవడం, ఇటు ప్రయివేటు విద్యావ్యవస్థ కూడా దెబ్బతింటుండంతో ఇక ప్రభుత్వం సాధించేదేమిటి? భావి భారత విద్యార్థులకు గాలికొదిలేయటమే కదా! ఇప్పటికైనా ప్రయివేట విద్యా వ్యవస్థ స్థానంలో ప్రభుత్వ ఉన్నత విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. దీంతోపాటు, ప్రభుత్వ కళాశాలలను అన్ని సౌకర్యాలు, ఆధునిక కోర్సులు, పూర్తి ప్యాకాల్టీతో పునరుద్ధరణ చేయాలి. పేదలకు అవసరమైన నాణ్యమైన, ఉన్నత విద్యా అవకాశాలు ప్రభుత్వ రంగంలో నే ఉచితంగా అందుబాటులోకి తేవాలి. ఇకనైనా ఫీజురీయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీలాంటి కార్పోరేట్ సంస్థలను బలోపేతం చేసే విధానాలకు బదులు, అవే నిధులతో ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రభుత్వ బడులు ఆధునీకరణ చేయడం ద్వారా దీర్ఘకాలిక నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం ప్రజలకు అందే అవకాశం ఉంటుంది.

# మధుమేహ రాజధాని భారత్!


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో మధుమేహం లేదా డయాబెటిస్ అత్యధికంగా విస్తరించి ఉన్న దేశంగా భారత్ మరో చరిత్రను సృష్టించడంతో పాటు "ప్రపంచ మధుమేహ రాజధాని భారత్" అనే ప్రతికూల ఖ్యాతిని మూటగట్టుకుంటున్నది. "ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్" వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 40 ఏండ్లు దాటిన ప్రతి 8 మంది వయోజనుల్లో ఒక్కరు మధుమేహంతో బాధపడుతున్నారని తేలింది. డయాబెటిస్ రుగ్మత "ఓ నిశ్శబ్ద విధ్వంసం"గా రూపాంతరం చెందుతున్నది. భారత్‌లో అత్యధికంగా 100 మిలియన్లకు పైగా మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2015 వివరాల ప్రకారం 60 శాతం మంది పిల్లల్లో షుగర్ లెవల్స్ సాధారణం కన్న అతిగా ఉన్నట్లు తేలింది. ప్రపంచవ్యాప్తంగా మధుమేహ రుగ్మత వల్ల మానవాళిపై అత్యంత సామాజిక ఆర్థిక భారం పడుతున్నది. భారత్‌లోని గోవా(26.4%), పుడుచ్చెరి(26.3%), కేరళ (25.5%) రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో అత్యధికంగా మధుమేహం ఉన్నట్లు తేలగా, యూపీలో అత్యల్పంగా 4.8 శాతం మాత్రమే ఉన్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అందువల్లనే గోవా/కేరళ రాష్ట్రాలను "భారత మధుమేహ రాజధానులు"గా పిలుస్తున్నాం. కేవలం ఢిల్లీ మహానగరంలోనే 29.8 లక్షల మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారని విశ్వేషించబడింది. దేశ మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో దాదాపు మూడవ వంతు పట్టణాల్లోనే ఉన్నారని, గ్రామీణుల్లో డయాబెటిస్ తక్కువగా ఉన్నట్లు గమనించారు. ప్రపంచ మధుమేహ మాసం–2025 ఇతివృత్తంగా "మధుమేహం – శ్రేయస్సు (డయాబెటిస్ – వెల్–బీయింగ్)" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. కృత్రిమ ఇన్సులిన్‌ను కనుగొన్న "ఫ్రెడ్రిక్ బాంటింగ్" గౌరవార్థం వారి జన్మదినం సందర్భంగా 14 నవంబర్ రోజున "ప్రపంచ డయాబెటిస్ దినం" పాటిస్తున్నాం. మధుమేహ వ్యాధికి గల కారణాలు, వ్యాధి లక్షణాలు, నియంత్రణ మార్గాలు, చికిత్స విధానాల పట్ల అవగాహన కలిగిస్తూ "మధుమేహ నిశ్శబ్ద విధ్వంసాన్ని" ఆపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. భారత్‌లో మధుమేహం కోరలు చాచడానికి ప్రధాన కారణాలుగా ఆర్థిక/పోషకాహార మార్పులు, స్థూలకాయం, అధిక కాలరీలు/కొవ్వులు/షుగర్స్ కలిగిన ఆహారాలను లొట్టలేసుంటూ తినడం, ఇన్సులిన్ నిరోధకత, శారీరక శ్రమ లోపించడం, సంపన్న జీవనశైలిని కౌగిలించుకోవడం, అధిక పని భారం, మానసిక ఒత్తిడి పెరగడం, ఫాస్ట్/జంక్ ఫుడ్ తినడం, పొగ/ఆల్కహాల్ తాగడం లాంటి పలు అంశాలు దోహదపడుతున్నాయి. మధుమేహ భూతాన్ని తరమడానికి జీవనశైలిలో సానుకూల మార్పులు చేసుకోవడం ప్రధానమైనది. శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, క్రమం తప్పకుండా శారీరక శ్రమ కనీసం 30 నిమిషాలు చేయడం, పొగ/ఆల్కహాల్ తాగడాన్ని మానుకోవడం, గంటల తరబడి కూర్చొని నిశ్చల స్థితిలో పని చేయడాన్ని తప్పించడం, వైద్యుల సలహాలను తరుచుగా తీసుకోవడం, షుగర్ పరీక్షలను చేయించుకోవడం లాంటి మార్పులు చేసుకోవాలి. మధుమేహం మూడు రకాలుగా కనిపిస్తుంది. టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్, గెస్టేషనల్ (గర్భిణి స్త్రీల్లో) డయాబెటిస్ అనే మూడు రకాల మధుమేహ వ్యాధిగ్రస్తులు కనిపిస్తారు. టైప్ 1 మధుమేహం చిన్నతనంలోనే రావచ్చు. దీనిని నిరోధించలేము. నియంత్రించగల టైప్ 2 డయాబెటిస్ వ్యాధి 40 ఏండ్లు దాటిన వారిలో అధికంగా కనిపిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో 90 శాతం మంది టైప్ 2 డయాబెటిస్ బారిన పడ్డారని తెలుస్తున్నది. శరీరానికి అవసరమైన ఇన్సులిన్ విడుదల కాకపోవడం లేదా అవసరానికి మించి షుగర్స్ తినడం వల్ల మధుమేహం ప్రారంభమవుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుండె జబ్బులు, స్ట్రోక్, కాళ్లు చేతి భాగాల తొలగింపు, బిపీ, పుండ్లు మానకపోవడం, దాహంగా ఉండడం, తరుచుగా మూత్రం రావడం, బరువు తగ్గడం, బలహీనంగా ఉండడం, అలసట, మానసిక ఉద్రిక్తతలు, కంటి చూపు మందగించడం, నాడీమండలం ప్రభావితం కావడం, మూత్ర పిండాలు చేడు పోవడం, కంటి చూపుపై ప్రభావం పడడం, వినికిడి సమస్యలు ఉత్పన్నం కావడం, కాళ్ల ఇబ్బంది, అల్జీమర్స్ వ్యాధి రావడం, చర్మ/చిగుర్లలో ఇన్‌ఫెక్షన్స్ లాంటి తీవ్రమైన జబ్బులు లేదా వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. ఒకసారి డయాబెటిస్ నిర్ధారణ అయితే జీవితకాలం దానిని పెరగకుండా అదుపులో ఉండే విధంగా నియంత్రించుకోవడమే ఏకైక మార్గంగా తెలుస్తున్నది.

ఇలాంటి జీవనశైలి రుగ్మతలు దరికి చేరకుండా చూసుకోవడమే ఉత్తమం. చాప కింద నీరులా "సైలెంట్ కిల్లర్" రూపంలో ప్రపంచ మానవాళిని కుదిపేసేందుకు సిద్ధంగా ఉన్న మధుమేహాన్ని దగ్గరకు రాకుండా చూసుకోవడానికి సిద్ధంగా ఉందాం, డయాబెటిస్‌ను కట్టడి చేద్దాం.

# పర్యావరణ పరిరక్షణ ఏదీ?

అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అనేది ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక లాభం కోసం సహజ వనరులను దోచుకోవడం, దుర్వినియోగం చేయడం. ఇది ప్రధానంగా అడవుల నరికివేత, ఖనిజ సంపదను పెద్ద స్థాయిలో తవ్వుకోవడం, నీటి వనరులను అతిగా వినియోగించడం వంటి రూపాలలో ఉంటుంది. ఈ దోపిడీ వల్ల స్థానిక జీవజాలం, స్థానిక జనాభా తీవ్రంగా ప్రభావితం అవుతుంది. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలు, తమ పర్యావరణం మరియు వనరులను పరిరక్షించడానికి తగిన విధానాలను అనుసరించలేక పోతున్నాయి. ఇది ఆ దేశాల పర్యావరణాన్ని తీవ్ర స్థాయిలో నాశనం చేస్తోంది. ప్రపంచం మొత్తం పర్యావరణ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. గ్లోబల్ వార్మింగ్, వాయు కాలుష్యం, నీటి ప్రదూషణ, జీవవైవిధ్యం నష్టం వంటి అనేక సమస్యలు మన జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యలకు ప్రధాన కారణం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పర్యావరణ దోపిడీ. ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక ప్రయోజనాల కోసం ఇతర దేశాల సహజ వనరులను దోపిడీ చేయడం, తద్వారా స్థానిక ప్రజల జీవన విధానాలపై ప్రతికూల ప్రభావం చూపడం, పర్యావరణ దోపిడీకి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఈ సమస్యను అరికట్టేందుకు మరియు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట దినాన్ని పాటిస్తారు. ఈ సందర్భంలో అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అంటే ఏమిటి, దాని ప్రభావాలు, నివారణ చర్యలు, మన బాధ్యతలు వంటి అంశాలను పరిశీలించడం అవసరం. అడవుల నరికివేత, భారీ పరిశ్రమల నెలకొల్పటం, రసాయనాల వాడకం వంటివి అనేక జంతువుల, వృక్షజాలం నివాసాలను ధ్వంసం చేస్తాయి. వీటి వల్ల అనేక జీవజాతులు అంతరించి పోతాయి. జీవవైవిధ్యం కనుమరుగవడం వల్ల పర్యావరణ సమతుల్యతలో గణనీయమైన మార్పులు వస్తాయి. పరిశ్రమల నుంచి ఉద్గారాలు, వ్యవసాయ రసాయనాలు, మరియు ఇతర వ్యర్థ పదార్థాలు నదులు, సముద్రాలు, వాయు మండలాన్ని కలుషితం చేస్తాయి. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా, మన ఆరోగ్యానికీ ప్రమాదకరం. దీని వలన వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, భూసమర్థవంతత తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. వనరులను అతిగా వినియోగించడం, చెట్లను నరికివేయడం, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను పెంచడం వలన వాతావరణంలో వేడి పెరుగుతోంది. దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ అనే సమస్య పెరిగి వాతావరణంలో అతివృష్టి, కరువు వంటి ప్రతికూల మార్పులు చోటు. చేసుకుంటున్నాయి. వాతావరణ మార్పు వల్ల వరదలు, కరువులు, అగ్ని ప్రమాదాలు వంటి సహజ వైపరీత్యాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఈ ప్రక్రియలతో పర్యావరణ నాశనం తక్షణమే కనిపించక పోయినా, దీర్ఘకాలంలో వీటి ప్రతికూల ప్రభావం పెద్ద స్థాయిలో ఉంటుంది. కాలుష్యం వల్ల మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయి. వాయు కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, నీటి కాలుష్యం వల్ల నీటి ద్వారా వ్యాప్తిచెందే వ్యాధులు ప్రబలుతున్నాయి.



శరీరంలో విష పదార్థాలు చేరటం వల్ల కేన్సర్, జన్యు వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. అంతర్జాతీయ పర్యావరణ దోపిడీని అరికట్టడానికి ప్రయత్నాలు జరిగాయి. పర్యావరణ పరిరక్షణ కోసం పలు అంతర్జాతీయ ఒప్పందాలు కుదిరాయి. టోక్యో ప్రోటోకాల్, పారిస్ ఒప్పందం వంటి ఒప్పందాలు ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు దేశాలు ఒక ప్రణాళికను అనుసరిస్తున్నాయి. ఈ ఒప్పందాలు పర్యావరణ పరిరక్షణకు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందిస్తున్నాయి.

ప్రతి దేశం పర్యావరణ పరిరక్షణ కోసం స్వంత చట్టాలను రూపొందిస్తోంది. వనరులను అధికంగా వినియోగించే సంస్థలపై నియంత్రణ విధించేలా చట్టాలు అమలు చేస్తున్నాయి. కాలుష్య నియంత్రణ, వనరుల పరిరక్షణ, రక్షణాత్మక చర్యలు తీసుకునేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందిస్తున్నాయి. పర్యావరణ అవగాహన కార్యక్రమాలు: పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరియు ఇతర సంస్థలు జాగృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. పర్యావరణ సమస్యలను ప్రజలకు వివరించడం, అవగాహన కల్పించడం వల్ల ప్రజలు తమ జీవనశైలిని సవరించు కోవడానికి ఆసక్తి చూపిస్తారు. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా సౌరశక్తి, పవనశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాలను వినియోగించడాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ వనరులు పర్యావరణానికి హానికరమైన కర్బన ఉద్గారాలను తగ్గించడంలో సహాయ. పడతాయి. ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి. వాహనాలను తక్కువగా వినియోగించడం, పునర్వినియోగ పదార్థాలు ఉపయోగించడం, నీటి వనరులను ఆదా చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చు. పర్యావరణానికి మేలు చేసే మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా వాయు కాలుష్యం తగ్గించవచ్చు. పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను ఎంచుకోవడం, ప్లాస్టిక్ వంటి పదార్థాల వాడకాన్ని తగ్గించడం, మన పరిసరాల్లోని వారికి పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించడం చేపట్టాలి. అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ ఒక తీవ్రమైన సమస్యగా మనముందుంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వాలు, సంస్థలు, మరియు ప్రజలు కలిసి కృషి చేయాలి. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరి బాధ్యత అత్యంత కీలకం. మనం పర్యావరణాన్ని కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అందించ గలుగుతాం.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# స్త్రీ స్వరానికి కొత్త స్వరం

ఈ దేశంలో క్రికెట్ కేవలం ఒక ఆట కాదు.. అది భావోద్రేకం, భక్తి, ఒక మతం. కానీ ఆ మతంలో ఇన్నాళ్లూ పూజారులు పురుషులే. బ్యాట్ ఎత్తే హక్కు మగవాళ్లకే, చప్పట్లు కొట్టే బాధ్యత ఆడవాళ్లకే అనే మౌన ఒప్పందం మన సమాజం రాసుకుంది. కాలం మారినా ఆ గీత మాత్రం అలాగే ఉంది. కానీ ఈ రోజు ఆ గీత దాటిన క్షణం. ఆ మైదానంలో మహిళల చేతుల్లో మెరుస్తున్న ప్రపంచకప్ కేవలం ట్రోఫీ కాదు. అది శతాబ్దాల నిశ్శబ్దానికి సమాధానం, సమానత్వానికి ఒక ధైర్య ప్రకటన. మహిళల ప్రపంచకప్ విజయం అనేది కేవలం క్రీడా వేదిక మీద గెలుపు మాత్రమే కాదు. శతాబ్దాలుగా నిలిచిన సాంస్కృ తిక నిబంధనపై సూటిగా దూసుకు పోయిన ఒక ధైర్య ఘోష. అమ్మాయిలను ప్రకృతి చేసినట్టు 'బలహీనులు' అనే ముద్ర వేసి క్రీడలకు దూరం పెట్టాం. కానీ ఇవాళ మనమే గీసుకున్న గీత దాటి మన ఆడ బిడ్డలు ప్రపంచానికి ముఖ్యంగా మన దేశానికి ఒక పాఠం నేర్పారు. కానీ ఈరోజు ఆవిడలు, ఆ కూతుర్లు, ఆ అక్కలు తమ చేతులతో ప్రపంచకప్ ఎత్తి నప్పుడు, కళ్లలో తారల్లా వెలిగింది ఒక బాధ, ఒక ఆనందం. భారత దేశంలో క్రికెట్ కేవలం ఒక ఆట కాదు. ఇది ఒక సామాజిక నిర్మాణం. ఇది ప్రతి ఇంట్లో నదిలా ప్రవహించే భావోద్వేగం. చాలామందికి పుట్టినప్పుడే నిర్ణయించబడే 'అబ్బాయిల స్వప్నం'. అలాంటి కప్ మన మహిళా జట్టు గెలిచినప్పుడు నాలో ఏదో తెలియని ప్రజాస్వామ్య వెలుగు సమానత్వ వెలుగు కళ్ల నిండా నిండుకుంది. ఒక బాలిక బ్యాట్ పట్టుకునప్పుడు దాన్ని కల కంటే అనవసర ధైర్యం అన్న వాళ్లు.. ఆమె పరుగులు తీస్తూ రన్స్ స్కోర్ చేసేప్పుడు కొంచెం కూడా గృహస్త లక్షణాలు లేవని మర్చిపోయిందని విమర్శించిన వాళ్లు.. ఆమెకి చెమట పట్టినప్పుడు 'పాపం..అమ్మాయే కదా' అని జాలి పేరుతో అడ్డుకున్న వాళ్లు మన మధ్య మన ఇళ్లలోనే ఉన్నారు.. నిజం కాదా? అమ్మాయిల కలలకు స్టేడియం వెలుగులు ఒక కల కదా! వంటగది దీపమే సరిపోతుందని ఎంతమంది తమ కూతుళ్లను ఆపి ఉంటారు? సౌత్ ఆఫ్రికన్ క్రీడాకారిణి కొట్టిన బంతిని క్యాచ్ పట్టేప్పుడు స్క్రీన్ మీద చూసాను ఒక చిన్నారి ఆనందంతో ఎగు రుతూ గెంతుతూ కనిపించింది. అది కేవలం ఒక విజయానందం కాదు. తన భవిష్యత్తు తలుపు తెరుచుకున్న శబ్దం ఆమెకి ఎవరో చెబుతున్నట్టు కనిపిస్తుంది. మైదానంలో ట్రోఫీ ఎత్తిన అమ్మాయిలని చూస్తే కంట్లో కన్నీరు, మనసులో గర్వం, వాళ్ల కళల్లో నుంచి గతం కన్నీరై కారి ఉంటుంది. ఉదయం 4 గంటలకు లేచి ప్రాక్టీస్ చేసిన అమ్మాయిలు.. ఒకే కిట్‌ని ఇద్దరు పంచుకున్న రోజులు...'ఇవి మగవాళ్ల ఆటలు' అని తల్లిదండ్రుల అన్న మాటలు.. బట్టల కన్నా బ్యాట్ ఖరీదు ఎక్కువగా అనిపించిన సమయాలు. ఆడవాళ్లు ఆడే ఆటకాదిదీ అని వెక్కిరించి క్షణాలు.. ఇవన్నీ వాళ్ల ముందు ఆ క్షణం కనిపించి ఉంటాయ్. అయినా వాటి అన్నింటిని దిగమింగుకొని గెలుపును జయించారు వాళ్లు.. అమెరికా 'టైటిల్ తో పిల్లలకి సమాన క్రీడా హక్కు ఇచ్చింది. ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ సమాన వేతనం అమలు చేశాయి. ఇంగ్లండ్ పాఠశాలల్లో మహిళా క్రీడలు తప్పనిసరి చేసింది. కానీ మనం? ఇన్నాళ్లూ ప్రేరణ ఇచ్చాం.. చేయాలి గెలవాలి అన్నాం.. కానీ సమాన అవకాశం మాత్రం ఇవ్వలేదు. అంత ఎందుకు? సెమిస్‌లో మ్యాచ్ గెలిచి ఈ కప్పు గెలవడానికి కారణమైన ఓ క్రీడాకారిణిని తన దేవుడిని తలచుకున్నందుకు ట్రోల్ చేసి నానా బూతులు తిట్టాం.. ఇప్పుడు మనం గమనించాల్సిందీ.. ఈ విజయం మనకిచ్చిన ప్రశ్నలు ఏంటి అని? మన స్కూళ్లలో అమ్మాయిలకూ, అబ్బాయిలకు మైదానం ఉందా? ఉంటే సమానంగా ఉందా? మహిళా జట్లకు స్పాన్సర్‌లు ఇచ్చే లెక్కకట్టే విలువ ఎప్పుడు సమానమవుతుందని? గ్రామీణ బాలికల శ్రమకు తగిన వేదిక మనం ఎప్పుడు నిర్మిస్తాం? గెలిచినప్పుడు ఆ ఒక్కరికే భూమి, పైకం ఇచ్చి పబ్లిసిటీ చేసుకోవటమేనా? ఇలాం టివన్నీ ఆలోచించాలి మనం.. ప్రపంచకప్ ట్రోఫీ వాళ్ల చేతులలో అద్భుతంగా మెరుస్తూ ఉండచ్చు. కానీ అది 4 దశాబ్దాల కల.. ఇన్నేళ్ల నిశ్శబ్ద పోరాటం. వాళ్లను నమ్మి పంపిన తల్లితండ్రుల విశ్వాసం. వాళ్ల చెమటతో రాసుకున్న గీతలు. సమాజపు చూపుల్ని తట్టుకున్న ధైర్యం. ఈ గెలుపుతో మన సంస్కృతికి కొత్త అర్థం వచ్చిందనీ గట్టిగా చెప్పగలను. సంగీత వాయిద్యాలే స్త్రీల చిరునామా అన్నచోట వీణ పక్కన బ్యాట్ కూడా ఇపుడు ఆడవాళ్లకి హక్కు అవుతుంది. అమ్మాయిల అడుగులు తక్కువ శబ్దం చేస్తున్నా కూడా అవి దేశాన్ని ముందుకు నడిపే శక్తి అవుతాయి. ఇక మీదట.. అమ్మాయి మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు దానిని 'ధైర్యం' అని ముద్రిం చకండి. అది కూడా ఆమె హక్కు. క్రికెట్ కేవలం మగ వాళ్లకే అన్న భావనని పటాపంచలు చేసిన ఈ స్త్రీలు సమాన హక్కులకు ప్రతినిధులుగా క్రికెట్ బాషలోనే మాట్లాడి పితృస్వామ్య ముఖం మీద చాచికొట్టారు. వాళ్లు గొంతెత్తి చెప్తున్నారు. ప్రపంచాన్ని గెల వకుండా మమ్మల్ని ఎవరూ ఆపలేరు.. ఒకటి మాత్రం నిజం 'అమ్మాయిల కలలను చిన్నగా చూడడం అంటే దేశ కలనే చిన్నచేయడమే'. దేశం ఈ రోజు క్రికెట్ ప్రపంచకప్ గెలిచింది. కానీ రేపు? ఈ దేశం ఈ క్రీడలోనైనా, ఇతర క్రీడల్లోనైనా అమ్మాయిలు గెలిచే కల కని దానిని సాకారం చేసుకునేందుకు మౌలిక అవసరాలు అన్నీ ఆడే అమ్మాయిలకు కల్పించాలి.

# ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

□ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ నవంబర్ 05(వుదయం ప్రతినిధి)ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు నియోజకవర్గంలో ఆకస్మాత్తుగా మంగళవారం కురిసిన భారీ వర్షం కారణంగా, నాగర్ కర్నూల్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు గాను, ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మున్సిపల్ ఉన్నతాధికారులు మరియు సంబంధిత శాఖలతో బుధవారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడెక్కడ వర్షపు నీరు కాలనీల్లోకి చేరిందో గుర్తించి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారికి అందుబాటులో ఉండి త్వరితగతిన స్పందించి నాణ్యమైన సేవలు అందించేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుని, అవసరమైన చోట శాశ్వత మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రజలకు ఇకముందు ఇలాంటి సమస్యలు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను గెలిపించండి...

ఎన్ ఎం సి కాంగ్రెస్ నాయకులు



కుత్బుల్లాపూర్, నవంబర్ 5,(వుదయం ప్రతినిధి),జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్ ఎం సి కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కలిసి జూబ్లీహిల్స్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి కలపత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

# రేషన్ బియ్యానికి రెక్కలు సరిహద్దులు దాటుతున్న నియంత్రణ కరువు.?



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 05(వుదయం ప్రతినిధి):జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు మండలలో రేషన్ బియ్యానికి రెక్కలొచ్చి యదేచ్ఛగా సరిహద్దులు దాటుతున్నాయి. నిరుపేదలు రెండు పూటలా కడుపునిండా తినాలని లక్ష్యంతో ప్రభుత్వం అందించే ఆహార భద్రత పథకం అధికారుల నిర్లక్ష్యంతో అభాసు పాలవుతుంది. అధికారుల వైఫల్యం అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తుందని. గతంలో అందించిన దొడ్డు బియ్యం పక్కదారి పడుతున్నాయని దాని స్థానంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు కడుపునిండా తినిపించాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది. ఇది కాస్త అక్రమార్కులకు అన్ని విధాలుగా కలిసి వస్తు డబ్బులు ధమాకా రూపంలో అక్రమార్జన అందిస్తుందని విమర్శలు వినిపిస్తున్నాయి పేదలకు అందాల్సిన బియ్యం ఒక్కదారి పడుతున్న ఎవరికి పట్టడం లేదు. ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని లబ్ధిదారులు పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు దీంతో కొందరు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా పిడిఎస్ బియ్యంతో అక్రమ దందా చేస్తున్నారు వ్యాపారులు లబ్ధిదారులను టార్గెట్ చేసుకొని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ లబ్ధి పొందాలని సంకల్పంతో యదేచ్ఛగా కొనుగోలు చేస్తూ రేషన్ బియ్యాన్ని సరిహద్దులు దాటిస్తున్నారు. ఇదిలా ఉంటే గతంలో దొడ్డు బియ్యాన్ని సన్నబియంగా మార్చి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకునేవారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో ఖర్చు తక్కువ లాభం ఎక్కువ వస్తుందని వివిధ రకాల ఆలోచనతో అక్రమార్కులు తమ లక్ష్యాన్ని సులువుగా సాధించే అవకాశం కలిగిందని ఇంత జరుగుతున్న అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంపై అనేక రకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మహాదేవపూర్ మండలం కాళేశ్వరం అంతర్రాష్ట్ర వంతెన తోపాటు మేడిగడ్డ బ్యారేజీ వంతెనను ఆసరాగా చేసుకుని రాత్రి సమయంలో బొలెరో, ద్విచక్ర వాహనాలు ఉపయోగించి బియ్యాన్ని సరిహద్దులు దాటిస్తున్నారని, వాహనాలు పట్టుబడిన క్రమంలో కొందరు సూత్రధారులు వారిని తప్పించేందుకు తెర వెనుక మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం.

# కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ కుర్ర. శాలిని శ్రీకాంత్ గౌడ్

ముఖ్య అతిధిలుగా పాల్గొన్న మాజీ మేయర్ అమర్ సింగ్,డిప్యూటీ మేయర్ కుర్ర. శివ కుమార్ గౌడ్



మేడిపల్లి నవంబర్ 05.(వుదయం ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18వ డివిజన్ లోని న్యూ శ్రీరామ్ నగర్ కాలనీ లోగల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ని బుధవారం స్థానిక మాజీ కార్పొరేటర్ కుర్ర.శాలిని శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర. శివకుమార్ గౌడ్ లు పాల్గొని కమ్యూనిటీ హాల్ నిర్మించడంలో ముఖ్య భూమిక పోషించిన ఆలయ కమిటీ సభ్యులను, ముఖ్యంగా కుర్ర. శాలిని శ్రీకాంత్ గౌడ్ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా కుర్ర. శాలిని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ....ప్రజా సేవ చేయడానికి పదవులతో సంబంధం లేదని, పదవులు కేవలం అలంకరణ ప్రాయం మాత్రమే అన్నారు. తాము నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారికి కావాల్సిన అభివృద్ధి పనులు చేయడమే లక్ష్యం అని అన్నారు. తాము పదవిలో ఉన్నా, లేకున్నా నిత్యం ప్రజల గురించి ఆలోచిస్తూ.... వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే వరకు కృషి చేస్తామన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం లో సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి, శ్రీ సీతారామాంజనేయ స్వామి కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేండ్లగూడలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



జన్నారం,నవంబర్ 5(వుదయం ప్రతినిధి) జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు.కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం రోజున ఆ గ్రామంలో గల శ్రీ పట్టాభి సీతారామ ఆలయంలో దంపతులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన పై నేడు అవగాహన కార్యక్రమం

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్ నవంబర్ 05(వుదయం ప్రతినిధి)ఈ నెల 6న గురువారం మధ్యాహ్నం 1 గంటకు ఎస్.ఆర్ .గార్డెన్ ఫంక్షన్ హాల్ నారాయణపేట, (పాత జిల్లా ఆసుపత్రి పక్కన) బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందనీ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పూజారులు,పాస్టర్స్, ఖ్వాజీలు, జిల్లా లోని ఫంక్షన్ హాల్ యజమానులు. టెంట్ హౌస్ యజమానులు, సౌండ్ సిస్టమ్స్,డీజే నిర్వాహకులు, క్యాటరింగ్ యజమానులు,ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు అందరు కూడా ఈ అవగాహన కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. పైన పేర్కొన్న వారందరు ఈ అవగాహన సమావేశానికి తప్పక హాజరు అయ్యి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# ఏడుపాయలలో కార్తీక దీపారాధన



పాపన్నపేట, నవంబర్:5(వుదయం ప్రతినిధి)తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయలలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం దేవస్థాన ఈఓ ఆధ్వర్యంలో లక్షదీపారాధన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దేవస్థానం వద్ద దీపారాధన కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రతినెలా పౌర్ణమి నాడు నిర్వహించే పల్లకీసేవ వైభవంగా జరిగింది. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకి పైన ఆలయ పురః వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. దుర్గమ్మ నామ స్మరణతో ఏడుపాయల పరిసరాలు మారుమోగాయి. ఈ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలివచ్చి దీపాలు వెలిగించి వారి మొక్కులను చెల్లించుకున్నారు. సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## సత్తుపల్లి లోని కిష్టారం ఓసి ని సందర్శించిన జిఎం సత్తుపల్లి చింతల శ్రీనివాస్

సత్తుపల్లి నవంబర్ 5 (వుదయం ప్రతినిధి) సింగరేణి సత్తుపల్లి ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ సత్తుపల్లి లోని కిష్టారం ఓసి షిఫ్ట్ ప్రారంభంలో ఉద్యోగులను కలిసి సంభాషించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సంస్థలో సత్తుపల్లి 12వ ఏరియాగా ఆవిర్భవించి నూతన సత్తుపల్లి ఏరియా కు తనను జిఎంగా అపాయింట్ చేసుకున్నందుకు సి అండ్ ఎండి బలరాం నాయక్ కి, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్వి సూర్యనారాయణ కి, డైరెక్టర్ (పి%డ%పి) కె వెంకటేశ్వర్లుకి, డైరెక్టర్ ఈఎం తిరుమల రావు కి అలాగే డైరెక్టర్ గౌతమ్ పొట్రు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిఎం మాట్లాడుతూ సత్తుపల్లి ఏరియాను ముందంజ లో ఉంచేందుకు మీరందరూ సహాయ సహకారాలు ఇవ్వాలని ఆకాంక్షించారు మరియు కిష్టారం ఓసి కి నిర్దేశించిన 28 లక్షల వార్షిక ఉత్పత్తి ని రక్షణ తో సాధించాలని కోరినారు. అలాగే పరిసర ప్రాంతాల పర్యావరణ పరిరక్షణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఆదేశించారు మరియు గనిని సందర్శించి ఉత్పత్తికి మరియు రక్షణకు సంబంధించిన సూచనలు అందించారు. తదనంతరం అధికారులు, యూనియన్ నాయకులు మరియు ఉద్యోగులు సత్తుపల్లి జిఎం చింతల శ్రీనివాస్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జిఎం చింతల శ్రీనివాస్ కిష్టారం ఓసి ఏజీఎం ఎం వి నరసింహారావు ప్రాజెక్టు ఇంజనీరు జి వెంకటేశ్వరరావు కాలరీ మేనేజర్ రామకృష్ణ ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్ సుధాకర్, ఏఐటియుసి పిట్ సెక్రటరీ కిశోర్ కుమార్, ఐ యన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ టి క్రాంతికుమార్, ఐ యన్ టి యు సి పిట్ సెక్రటరీ బాలాజీ, వెల్ఫేర్ ఆఫీసర్ కె. శ్రీనివాస్, అధికారులు మరియు ఇతర యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల మాల ధారణ

♦ అయ్యప్ప స్వామి మాలధారణ ద్వారా శరీరం మనసు ఆత్మ శుద్ధి సాధించడానికి ఇది ఒక ఆధ్యాత్మిక మాలధారణ

♦ గడ్డం రమేష్ గురుస్వామి



రామకృష్ణాపూర్ /నవంబర్ 05(వుదయం ప్రతినిధి) స్థానిక రామకృష్ణాపూర్ పట్టణంలోని కోదండ రామాలయం లోగల శ్రీ శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి సన్నిధి లో బుధవారం రోజున మాలధారణ కార్యక్రమం వేద పండితులు అంబా ప్రసాద్, రామకృష్ణ ఆధ్వర్యంలో గడ్డం రమేష్ గురుస్వామి కరముల మీదుగా అయ్యప్ప స్వామి మాలధారణ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా రమేష్ గురుస్వామి మాట్లాడుతూ... అయ్యప్పస్వామి మాలాధారణ భక్తి మనసుకు పవిత్రతను, ఆత్మ శాంతిని ప్రసాదిస్తుందని, ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి మాలధారణ చేస్తే శరీరం మనసు ఆత్మ శుద్ధి సాధిస్తుందని ఇది ఒక ఆధ్యాత్మిక మాలధారణ అని విశేష శక్తులు ఉంటాయని, నియమ,నిష్టలతో దీక్షను ఆచరించడం ద్వారా జీవితంలో నియంత్రణ, క్రమశిక్షణ అలవడుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామాలయం ఆలయ కమిటీ సభ్యులు పిల్లి మణి, కొమురయ్య అయ్యప్ప స్వామి గురుస్వాములు నల్లగొండ నర్సింగ్ గౌడ్,లంక రామస్వామి, కటుకూరి శ్రీనివాస్, వెంకటేష్, నటరాజ్, సాగర్, జయంత్,సురేందర్, నరేష్, శివ సాయి, రవీందర

## హుస్నాబాద్‌లో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా దీపోత్సవం - భక్తుల రద్దీతో దేవాలయ ప్రాంగణం కిటకిట



హుస్నాబాద్నవంబర్ 5(వుదయం ప్రతినిధి):హుస్నాబాద్ :కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా హుస్నాబాద్ పట్టణం భక్తి శ్రద్ధలతో కళకళలాడింది. పట్టణంలోని వివిధ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడగా, ఉదయం నుంచే భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి దీపారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ టౌన్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ ముఖ మండపంలో మహాగణపతి పూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, చండీ హెూమం, ఆశీర్వచనం, దీపోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించగా, అర్చకులు తాటికొండ పరమేశ్వర్ శర్మ, కొత్తకొండ టి. వినయ్ శర్మ, రవి శర్మ, శ్రవణ్ శర్మ, శశాంక్ శర్మ వేదమంత్రోచ్ఛరణల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ గౌడ్%-%అరుణ దంపతులు అన్నదానం నిర్వహించగా, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య %-% పుష్ప, రేణుక ఎల్లమ్మ ఆలయ కార్యనిర్వాహణాధికారి పి. కిషన్ రావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న , మాజీ వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, చిత్తారి రవీందర్పద్మ, పచ్చిమట్ల రవీందర్ గౌడ్సుమలత,పున్న సది పూదరి చంద్రమౌళి, వల్లపు రాజు, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, పెరుమాండ్ల నర్స గౌడ్,దేవాలయ సిబ్బంది నీల కుమారస్వామి, పున్న హనుమంతు, గీకురు రమేష్, వీర రాజు తదితరులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలను ఆపేయండి దోషులను శిక్షించండి: నున్నానాగేశ్వరరావు సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి,



మధిర,నవంబర్ 5(వుదయం ప్రతినిధి):మధిర పట్టణంలో కామ్రేడ్ సామినేని రామారావు దారుణమైన హత్యకు నిరసనగా అసలు దోషులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గం లో హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. 74 సంవత్సరాల వయసు గల సిపిఎం పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమ్మడి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శిగా పనిచేసిన సామినేని రామారావును స్థానిక పార్టీ నాయకులే పథకం ప్రకారం హత్య చేయించినట్లు మృతుని భార్య పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని స్వరాజ్యం తమ ఫిర్యాదును నందు పేర్కొనగా కనీసం వారిని స్టేషన్కు పిలిపించి విచారించి వారి ఫోన్ ఇతర వివరాలు సేకరించలేదు. పైగా కుటుంబ సభ్యులను ఫోనులు ఆధార్ కార్డులు పాన్ కార్డులు బ్యాంక్ అకౌంట్లు విచారణ పేరుతో సేకరిస్తున్నారు. ఈ హత్యను కుటుంబ కలహాల లేదా వ్యక్తిగత ఘర్షణలు చిత్రీకరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రామారావు హత్య జరిగి ఆరు రోజులు గడుస్తున్నప్పటికీ కుటుంబ సభ్యుల విచారణతో పోలీసులు కాలం వెళ్ళదీస్తున్నారు. తప్ప రామారావు హత్యకు రాజకీయ కారణాలు తప్ప మరి ఏమీ లేదని పాతర్లపాడు గ్రామం ప్రజలంతా ముక్తకంఠంతో చెప్తున్నా బట్టి విక్రమార్క ఆదేశాలు తప్ప వాస్తవాల వైపు పోలీసు కన్నెత్తి చూడకపోవడం వలన అసలైన నేరుస్తున్న పట్టుకోవడంలో జాప్యం జరుగుతుందని విమర్శించారు. మధిర నియోజకవర్గంలో సిపిఎం పార్టీ కార్యకర్తలను (అలవాల శ్రీనివాసరావు ఎర్రబోయిన నాగేశ్వరరావు సామినేని రామారావు) హత్య చేయడం. కేసులను పక్కదారి పట్టించడం తమకు నాయకుల అండదండలు ఉన్నాయని విర్రవీగడం సహజంగా మారిపోయాయి దీనిని ఇలానే కొనసాగించడం హత్య రాజకీయాలను ప్రోత్సహించటం తప్ప మరి ఏమి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మందా సైదులు దివ్వెల వీరయ్య బోనకల్ పార్టీ మండల కార్యదర్శి కీలార్ సురేష్ మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య ఎర్రుపాలెం పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్ మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర మహిళా సంఘం డివిజన్ నాయకులు సునీత ధనలక్ష్మి గుండ్లపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పెంటయ్య సేవలు అభినందనీయం...... రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ కే అనిల్ కుమార్



కోదాడ నవంబర్ 5(వుదయం ప్రతినిధి)కోదాడ పట్టణ ప్రాంతీయ పశువైద్యశాలలో పశువుల సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశోధకులు డాక్టర్ కే అనిల్ కుమార్ గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గాలికుంటు వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి ఏడవ విడత టీకా కార్యక్రమాన్ని కోదాడ పట్టణంలో సమర్ధంగా నిర్వహిస్తున్నామన్నారు. పట్టణంలో 4000 పశువులు ఉండగా ఇప్పటికే 3300 పశువులకు టీకాలు వేసామన్నారు. ప్రాంతీయ బసవైద్యశాలలో నిర్వహిస్తున్న పశువు ఔషధ బ్యాంకు ను పరిశీలించి పశువుల ప్రాణాల కోసం పరితపిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి పెంటయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ అనంతగిరి మండల పశువైద్యాధికారులు డాక్టర్ కొండేటి వీరారెడ్డి డాక్టర్ సిరిపురపు సురేంద్ర, సిబ్బంది రాజు చంద్రకళ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిపోయిన ఆలయాలు.

**- మండల వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు.**



ఖానాపురం, నవంబర్ 5 (వుదయం ప్రతినిధి): మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని కార్తీక పౌర్ణమి వేడుకల సందర్భంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని శివరామ క్షేత్రంలోని శివాలయంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావుపద్మ దంపతులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని, బుధరావుపేట గ్రామంలోని శ్రీ బూనీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలోని, కొత్తూరు గ్రామంలోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలోని, రంగాపురం గ్రామంలోని కోదండ రామాలయంలోని, అశోక్ నగర్ గ్రామంలోని రామాలయంలోని ఆయా గ్రామాలలోని ఆయా ఆలయాల వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపాలు వెలిగించి శివునికి అభిషేకాలు ప్రత్యేక పూజలను ఆయా ఆలయాల అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అర్చక స్వాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల బాధ్యులు అర్చక స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోర్లఖాన్ దొడ్డిలో 25 గొర్రెలు మృతి



గద్వాల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండల పరిధిలోని గోర్లఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన కురువ తిప్పన్న, కురువ వెంకటన్న, కురువ ఈరన్నలకు చెందిన దాదాపు 25 గొర్రెలు మేత మేస్తూ అకస్మాత్తుగా బుధవారం 25 గొర్లు మరణించాయి. ఈ సంఘటన ఇప్పుడు పెను సంచలనంగా మారింది. మృతి చెందిన గొర్రెలను పశుసంవర్ధక అధికారి డాక్టర్ నవీన్ చంద్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. విష ఆహారం తినడం వల్లనే గొర్రెలు మరణించినట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరణించిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. గతంలో కలుషిత ఆహారం తినడం వల్ల గొర్రెలు మృతి చెందిన సంఘటన నమోదు అయ్యాయి ప్రభుత్వం స్పందించి గొర్రెల కాపరులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు

# దట్టమైన అడవి ప్రాంతంలో ఆదివాసులకు వైద్య శిబిరం..



వాజేడు నవంబర్ 05 (వుదయం ప్రతినిది): ములుగు జిల్లా వైద్యాధికారి ,మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ ఆదేశాల మేరకు పి హెచ్ సీ వాజీడు పరిధిలో గల పెనుగొలు గుట్ట కు సుమారు 16 కి మీ కాలి నడకనవాజేడు హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు పెనుగొలు వాసుల ల తో కలసి మంగళ వారం వెళ్లడం జరిగింది బుధవారం న తిరిగి రావడం జరిగింది . మొత్తం గ్రామంలో 10 ఇళ్లకు కి దోమల నియంత్రన లో భాగంగా ఇంటిలోపల దోమల పిచికారిచేయుడం జరిగింది. మొత్తం35 మంది జనాభాకుగాను 25 మందికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు నిర్వహించడం జరిగిందని అందులో 02 పాజిటివ్, మందులు ఇచ్చి తీసుకోవసల్సిన జాగ్రతల గురించి వివరించడం జరిగింది,సీసనల్ డీజీసెస్ గురించి అవగాహనా కల్పించడం జరిగిందాని చిన్న వెంకటేశ్వర్లు హెల్త్ అసిస్టెంట్ తెలిపారు.

# అలంపురం ఐదవ శక్తిపీఠంలో కార్తీక పౌర్ణమి సందడి

**- సౌకర్యాలు సరైన నిర్వహణ లేక అధికారులపై భక్తుల ఆగ్రహం**

**- ఆలయ ఈఓ జాడ ఏదీ..?**



అలంపూర్ నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐదవ శక్తిపీఠమైన అలంపురం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలు బుధవారం రోజు భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక పౌర్ణమి కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తజనం భారీగా తరలివచ్చి దర్శనాలు, అభిషేకాల కోసం బారులు తీరారు. ఐతే భక్తుల రద్దీ మధ్య ఆలయ నిర్వాహణపై గట్టి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టికెట్లు కొనుగోలు చేసి క్యూలో కూర్చున్న భక్తులను పక్కన బెట్టి, వీఐపీ పేరుతో ఆలయ సిబ్బంది కొంత మంది వ్యక్తులను దొడ్డిదారిన లోపలికి తీసుకెళ్లి అభిషేకాలు చేయిస్తున్నారంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు మాత్రమే వీఐపీ అభిషేకాలు అనుమతిస్తామని ఈవో దీప్తి రెడ్డి ప్రకటించినరు ఇప్పుడు ఆనిబంధన అమలు కాలేదని భక్తుల వాదన ఆలయ సిబ్బంది ఒకరికి ఒకరు ఫోన్ చేసి, ఎవరికైనా వీఐపీ ట్యాగ్ ఇచ్చి లోపలికి పంపిస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి అత్యంత రద్దీ గల కార్తీక పౌర్ణమి రోజయినా కూడా ఆలయ ఈవో దీప్తి రెడ్డి అక్కడ కనిపించకపోవడం భక్తుల్లో అసంతృప్తి, స్థానికుల్లో విమర్శలకు కారణమైంది. భక్తుల సౌకర్యాలపై అజాగ్రత్తగా వ్యవహరిస్తూ దేవస్థానం ఆదాయం టెండర్లపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారంటూ కొంతమంది భక్తులు మండిపడుతున్నారు ఈవోను ఫోన్ ద్వారా సంప్రదించాలనుకున్నా కూడా స్పందన రాలేదని భక్తులు వాపోతున్నారు. ఆలయాల వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది భక్తుల కష్టాలు, క్యూలైన్‌లోని ఇబ్బందులు చూసేందుకు ఒక అధికారిని కూడా ఇక్కడ చూడలేకపోతున్నాం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇక్కడున్న రికార్డు అసిస్టెంట్లు ఔట్సోర్సు సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు మొత్తం దేవస్థానాన్ని నడిపిస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

# నేటి నుంచి జోనల్ స్థాయి క్రీడా పోటీలు



లక్షెట్టిపేట, నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో గురువారం నుంచి ఈనెల 8వ తేదీ వరకు నిర్వహించే 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి ప్రిన్సిపాల్ కె. రమా కల్యాణి బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాలేశ్వరం జోన్ కు సంబంధించిన 15 గురుకుల పాఠశాలల నుంచి 1275 మంది విద్యార్థి నులు పోటీలకు హాజరవుతున్నారని తెలిపారు. అండర్ 14, 17, 19 మూడు విభాగాల్లో క్రీడలు నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. వాలీబాల్, కబడ్డీ, హ్యాండ్‌బాల్, ఖోఖోతోపాటు అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయన్నారు. ఇం డోర్ గేమ్స్‌లో క్యారం, చెస్ ఉ ంటాయన్నారు. క్రీడా పోటీలకు హాజరయ్యే విద్యార్థులకు వసతి, భోజన సౌకర్యాలతో పాటు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వరరావు, బీడీలు మల్లిక, రాధిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రికి ఘన నివాళులు

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



కల్వకుర్తి నవంబర్ 5 (వుదయం ప్రతినిధి): మాజీ మంత్రివర్యులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దిపేటఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ కు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు మంగళవారం హైదరాబాదులోని వాసంలో సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డైరీ ఎన్నికలు ఏకగ్రీవం.

**- అధ్యక్షురాలిగా బందెల లలితకుమారి, కార్యదర్శి గా షేక్ చాంద్ బీలు ఎన్నిక.**



మధిర,నవంబర్ 5,(వుదయం ప్రతినిధి): మధిర నియోజకవర్గం స్థాయి ఐదు మండలాల ఇందిరా మహిళా డైరీ ఎన్నికలు ఏకగ్రీవం అయినాయి.ఎన్నికల అధికారి అవదాని శ్రీనివాస్ తెలియజేసారు. ఈ ఎన్నికల పాలకవర్గము బందెల లలితకుమారి (చింతకాని మండలం, లింగం వీరమ్మ, షేక్ చాంద్ బీ (బోనకల్ మండలం), గూడ ఎల్లారేశ్వరి, కంటెపూడి అన్నపూర్ణ, కనపర్తి శారదా,శీలం రేణుక, అంగోత్ వెంకట రమణ, ఎలగలా సీతా మహాలక్ష్మి (09) ని బోర్డు అఫ్ డైరెక్టర్స్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నేడు మధిర ఐ ఎమ్ డి ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షురాలిగా బందెల లలిత కుమారిని, కార్యదర్శిగా షేక్ చాంద్ బీ ని డైరెక్టర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శి మాట్లాడుతూ మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు నియోజక వర్గం లోని స్వయం సహాయక సంఘ ఇందిరా మహిళా డైరీ సభ్యుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు పాడి గేదెలను లక్షా అరవై వేల రూ ల సబ్సిడీతో,బ్యాంకు లోన్ ద్వారా నలుబది వేల రూ ల లోన్ తో నాణ్యమైన పాడిగేదెలను కొనుగోలు చేపించి అందరి కుటుంబాలలో జీవనోపాధులు పెంచి మహిళల్ని లక్షాది కారుల్ని చేయాలనే డిప్యూటీ సి ఎమ్ భట్టి విక్రమార్క కలల ప్రాజెక్టు జిల్లా కలెక్టర్,అడిషనల్ కలెక్టర్,డి ఆర్ డి ఓమొగు అధికారుల సహకారంతో ముందుకు తీసుకెళతామని,ఐ కే పి, పశు సంవర్ధక శాఖ మొ గు వారందరిని సమన్వయంతో కలుపుకొని పారదర్శకంగా పనులు చేస్తామని, పాల శీతలీకరణ కేంద్రాలలో (బీ ఎమ్ సి యు) మరియు పౌడర్ ప్లాట్స్ ల ద్వారా స్థానిక యువతకు ఉపాధివకాశాలు లభించేలా కృషి చేస్తామని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎమ్ డి పర్షన్ ఇంచార్జి బీ కొండల్ రావు,ఐకేపీ ఐ ఎమ్ డి ఏ పి ఎమ్ జె లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ కోదండరామ స్వామి ఆలయ నూతన కమిటీ మెంబర్లు ఎన్నిక



అలంపూం,నవంబర్ 05 (వుదయం ప్రతినిధి) : జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో బీచుపల్లి శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఆలయ కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది బుధవారం రోజు తిమ్మాపురం నారాయణ నాయుడు, దువాస్ పల్లి నాగ బలిమి ,పి విజయ మోహన్ రెడ్డిలను శ్రీ శ్రీ కోదండరామ స్వామి ఆలయ నూతన కమిటీ మెంబర్లుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ కమిటీ కోసం మేము మావంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ విపక్ష చూపకుండా బందు బలగాలకు అతీతంగా మా వంతు మేము ఆలయానికి సేవ చేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు రామిరెడ్డి , సీతారాం రెడ్డి, రాంగోపాల్ రెడ్డి సీతారాం రెడ్డి ఆలయ మేనేజర్ సురేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు...

# భారత గడ్డపై సిపిఐ వందేళ్ళ శతాబ్ది ఉత్సవాలు



నారాయణపేట,నవంబర్ 05(వుదయం ప్రతినిధి): భారత గడ్డ పైన సిపిఐ వందేళ్ళ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బాల నరసింహ అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్ లో బుధవారం జిల్లా విస్తృ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కౌన్సిల్ సభ్యులు పి వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ,సిపిఐ భారత గడ్డపై పుట్టి వంద సంవత్సరాలు అవుతున్నది 1925 డిసెంబర్ 26 కాన్పూర్ లో పురుడు పోసుకున్నది అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపైన వందేళ్ల పోరాట చరిత్ర కలిగిన పార్టీ అన్నారు. భారతదేశంలోని స్వాతంత్ర కావాలని గర్జించిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి టీ నరసింహ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ సంతోష్,ఎస్. వెంకటేష్, డి .చెన్నయ్య, వెంకటయ్య,అంజి తదితరులు పాల్గొన్నారు.

# 108 వాహనాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్



ధర్మపురి నవంబర్ 05(వుదయం విలేకరి): ధర్మపురి అంబులెన్సు ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అంబులెన్సు లో వైద్య పరికరాల నిర్వహణ,రిజిస్టర్లను పరిశీలిం చారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా సిబ్బంది పని చేయాలని వారికి దిశ,నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో 108 వాహన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం



నారాయణపేట,టౌన్ నవంబర్ 05(వుదయం ప్రతినిధి): నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగం పెరగడం ద్వారా క్యాన్సర్ వంటి అతి భయంకరమైన రోగాల బారిన పడుతున్నారు. నిజ జీవితంలో ప్లాస్టిక్ వినియోగం బాగా తగ్గించాలని సంకల్పంతో పతంజలి యోగ సమితి సభ్యులు వివిధ రకాలైన శుభకార్యాలకు వెళ్ళినప్పుడు సొంతంగా స్టీల్ ప్లేట్లు ఇంటి నుండి తీసుకొచ్చి భోజనం చేస్తూ చాలామందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్లాస్టిక్ నివారణ తగ్గిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని ఈ విధంగా ప్రతి ఒక్కరు తమ జీవన విధానంలో ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా తగ్గించాలని పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్ తెలిపారు. డాక్టర్ క్యాతన్ రఘునాథ్ ఇంట్లో శుభకార్యానికి పతాంజలి యోగ సమితి సభ్యులు తమ ఇంటి నుండి స్టీల్ ప్లేట్లను తీసుకువచ్చి భోజనం చేశారు. ప్రతి ఒక్కరూ స్టీల్ ప్లేట్లలో భోజనం చేసే విధంగా ప్రయత్నం చేసి ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టాలని వారు ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో పతాంజలి సమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భరత విద్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక.



మధిర,నవంబర్ 5,(వుదయం ప్రతినిధి): కొత్తగూడెంలో జరిగిన అండర్ 17 బాలికల కబడ్డీ సెలెక్షన్స్ లో భరత్ స్కూల్ విద్యార్థిని బాజినీడు చంద్రిక రాష్ట్రస్థాయి ఎంపికలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో జరగబోయే కబడ్డీ పోటీలకు ఎంపిక అయినది. ఏడూల్ల భయ్యారం మణుగూరు లో జరగబోయే శిక్షణ శిబిరానికి వెళ్ళినది. ఈ సందర్భంగా విద్యార్థినిని భరత్ విద్యా సంస్థల కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ శ్రీమతి విద్యాలత, వెంకటరెడ్డిలు, హెడ్మాస్టర్స్ జింకల కోటేశ్వరరావు టి. ఉమాదేవి,ఇన్చార్జెస్ కటికల రవీందర్ రెడ్డి,బెల్లంకొండ స్రవంతి,నీలిమ తల్లిదండ్రులు తదితరులు అభినందించి ఆ విద్యార్థినికి చక్కటి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా గద్వాల జిల్లాలో దేవాలయాలు కిటకిట



గద్వాల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలోని కార్తీక మాసం అందులో పౌర్ణమి కార్తీక పౌర్ణమి సందర్భంగా పలు మండలాలలో పలు గ్రామాలలోని దేవాలయాలు శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండే దీపాలను వెలిగిస్తూ మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపోత్సవం నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆయా గ్రామాలలో మండలాలలో శ్రీ సత్యనారాయణ వ్రతాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

# మేళ్లచెరువు శివాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

## ఓం నమఃశ్శివాయ నామస్మరణతో మార్మోగిన దేవాలయ ప్రాంగణము



మేళ్లచెరువు/ హుజూర్నగర్ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి)సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి వేడుక సందర్భముగా తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే భక్తులు అధిక సంఖ్యలో దేవాలయమునకు విచ్చేయడం జరిగినది. స్వామివారికి ఉదయాన్నే మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించడం జరిగినది. ఉదయము పూట భక్తులందరికీ హోటల్ నారాయణ కుమారుడు నరసింహారావు,వారి కుటుంబం ప్రసాదాన్ని అందించడం జరిగింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని హుజూర్నగర్ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో నాగిల్ల.శంబిరెడ్డి, చైర్మన్ శాగంరెడ్డి.శంబిరెడ్డి రేవేష్ కమిటీ సభ్యులు,పూజారులు కొంకపాక.శివ విష్ణువర్ధన్ శర్మ,శివధనంజయశర్మ, దేవాలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగినది.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీనిధి విద్యార్థులు.



మధిర,నవంబర్ 5(వుదయం ప్రతినిధి)మధిర శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల కబడ్డీ పోటీలకి ఎంపికైన సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. డిస్టిక్ లెవెల్ కబడ్డీ మధిర జోన్ లో మొదటి స్థానం సాధించి,ఖమ్మం,భద్రాద్రి ఉమ్మడి జిల్లా సెలక్షన్లలో పాల్గొని ఉమ్మడి జిల్లా టీంలో స్థానం సంపాదించిన బి.ఉదయశ్రీ మరియు ఎం.మౌనికలు నవంబర్ 8,9,10 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఏడూళ్ళ బయ్యారంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బి.అంజన్ బాబు గారు, సిహెచ్.చందు , విద్యార్థులకు అభినందనలు తెలియజేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు,పీ.డీ, ప్రవీణ్ కుమార్,పి.ఈ.టీ,కరిష్మా తదితరులు విద్యార్థులను అభినందిస్తూ,రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ చాటి జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో రాజగోపుర నిర్మాణ శంకుస్థాపన

- సుప్రసిద్ధ క్షేత్రమైన రాముని బండగా కొలువుదీరిన శ్రీ సీతారామచంద్రస్వామి మహోత్సవ కార్యక్రమం
- ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి రోజున మూడు నాలుగు రోజులు ఉత్సవాల వేదికగా రాముని బండా



జగదేవపూర్, 05 నవంబర్ (వుదయం ప్రతినిధి)అనాదికాలం నుండి వస్తున్న సనాతన ధర్మంగా సుప్రసిద్ధ క్షేత్రమైన రాముని బండగా కొలువుదీరిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో తరతరాలుగా దర్శన మిస్తున్న....స్వామి వారిని భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా ప్రజలందరూ దర్శనం చేసుకుంటూనే ఉంటారు.. ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి రోజున మూడు నాలుగు రోజులు ఉత్సవాల వేదికగా రాముని బండాలో మహోత్సవమైన జాతర పండగ విలసిల్లుతూనే ఉంటుంది... దైవ కార్య సహాయ సహకారాలను ప్రతి ఒక్కరు అందించాలని స్వామివారి ఆశీస్సులు తీసుకోవాలని మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ పేర్కొంటూ.... సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం జంగం రెడ్డిపల్లి గ్రామంలో రాముని బండ జాతర సందర్భంగా దేవాలయ కమిటీ ఆచార్యులు జగన్నివాస చారి ఆధ్వర్యంలో ఉదయం గం4 :15 నిమిషాల నుండి గం 5: 40 నిమిషాల వరకు ఆలయ రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరము స్వామి వారికి అభిషేకాలు, అష్టోత్తర నామాలు కార్తిక పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ కోటి జన్మల పుణ్య ఫలితమే రాముని బండ ప్రత్యేక పుణ్యక్షేత్రం భక్తులందరూ ఈ ఉత్సవ నిర్మాణంలో అందరూ పాల్గొని సహకరించాలని ఆస్వామివారి ఆశీస్సులు పొంది మీ జన్మను సాక్షాత్కార్యము చేసుకోవాలని, ఎల్లప్పుడూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్ ,పెద్దలు ఆలయ కర్తలు రవీందర్ రెడ్డి, ప్రొద్దుటూరు శ్రీనివాస్, చారీ, పిఎసిఎస్ చైర్మెన్ ఆలెటి ఇంద్రసేన రెడ్డి, తీగుల్ మాజీ సర్పంచ్, రావు,హన్మంత రెడ్డి, ముదిరాజు సంఘం అధ్యక్షులు కొండయ్య, ప్రశాంత్, లక్ష్మన్ రాజు, ఆలయ నిర్మాణ దాతలు గ్రామస్తులు, యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు.

- దరిదాపు 100 జంటలు.
- విగ్రహ దాత శ్రీరామ్ పుష్పలత ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు.



నర్సంపేట నవంబర్ 5 వుదయం ప్రతినిధి.నర్సంపేట పట్టణంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిమిని పురస్కరించుకొని ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవ్ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములను నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో 100 జంటలు పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతములను నిర్వహించినారు. అనంతరం వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి సత్యనారాయణ స్వామి విగ్రహాన్ని శ్రీరామ పుష్పలత ఈశ్వరయ్య వారి కుటుంబ సభ్యులు బహుకరించినారు.

# నేడు ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రారంభం

వరంగల్, నవంబర్ 05 (వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను చారిత్రక నగరం అయిన వరంగల్ లో నెలకొల్పారు. వరంగల్ స్టేషన్ రోడ్ లోని సునీల్ థియేటర్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఈ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను గురువారం ప్రముఖ సినీ నటీ కుమారి శ్రీలీల ప్రారంభించనున్నట్లు షాపింగ్ మాల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కానున్నట్లు వారు తెలిపారు.




నేడు ఆర్ ఎస్ బ్రదర్స్ షాపింగ్ ప్రారంభోత్సవం

# కోదాడలో ఎం.ఎం సోలార్ సొల్యూషన్స్ ప్రారంభం...

- _యువత ఆధునిక వ్యాపార సంస్థలను ఎంచుకోవడం అభినందనీయం...
- టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి



కోదాడ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి) ప్రజలు సోలార్ విద్యుత్తును వినియోగించుకొని విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవాలని టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు,అల్తాఫ్ హుస్సేన్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని నయానగర్ చిన్న మసీదు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.ఎం సోలార్ సొల్యూషన్స్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. సోలార్ అపెక్స్ తో సౌర విద్యుత్తును సులభతరం చేస్తుందన్నారు. సౌర విద్యుత్తు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎం ఎం సోలార్ సొల్యూషన్స్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. యువత ఆధునిక వ్యాపారాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం సోలార్ సొల్యూషన్స్ నిర్వాహకులు షేక్ మొహిన్, ఎపెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ షోహేబ్ అలీ, కో ఫౌండర్ మహమ్మద్ నాజీమ్ షరీఫ్, సేల్స్ హెడ్ షకీల్ ,ఇర్ఫాన్, నాయకులు మహబూబ్ జానీ, అల్తాఫ్ హుస్సేన్, కందుల కోటేశ్వరరావు, షేక్ షఫీ, షాబుద్దీన్, గంధం యాదగిరి, భాజాన్,జహీర్, మహమూద్, అంబటి కర్ర శ్రీనివాసరావు కంపెనీ ప్రతినిధులు స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.....కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):రైతులు పండించిన పంటలకు నష్టపరిహారం చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వం ఖచ్చితంగా ఇవ్వాలని రైతులకు పంట నష్టపరిహారం అందించాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా మోతే మండల పరిధిలోని సర్వారం గ్రామంలో ఇటీవల తుఫాన్ కారణంగా నేలమట్టమైన పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలన అనంతరం మాట్లాడుతూ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కచ్చితంగా ఇవ్వాల్సిందే అని రైతులకు అత్యంత త్వరలోనే రైతు భరోసాని ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఐకెపి కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసిన రైతులు నష్టపోకుండా తేమశాతం చూడకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. లేని ఎడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ , మిక్కిలినేని నతీష్ బాబు, ఏలూరు వెంకటేశ్వరరావు, పల్స మల్సూర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా మిర్యాల.



మధిర,నవంబర్5(వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా మిరియాల వెంకట రమణ గుప్తాను నియమిస్తున్నట్లుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. మిరియాల వెంకటరమణ గుప్తా గత కొన్ని సంవత్సరాలుగా వాసవి క్లబ్ బాధ్యులుగా,ఆర్యవైశ్య సంఘాలలో నాయకులుగా,మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా రాజకీయ అనుభవాన్ని కలిగి ఉన్నారని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్, మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సలహాతో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత ఆదేశాలతో నియమించినట్లు ఖమ్మం జిల్లా ఇన్చార్జి గ్రంధి ప్రవీణ్ కుమార్ తెలియజేసినారు. ఈ సందర్భంగా మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి మరియు కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేసి చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు, ఇరుకుళ్ళ సురేష్,వంగవేటి రాజశేఖర్,కాజా చక్రధర్ రావు,చెడే రామకోటేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాసరావు,నంబూరు మురళీకృష్ణ,కోనా శ్రీనివాసరావు, వేములపల్లి ప్రసాద్, నందిగామ పురుషోత్తం, కొల్లా శ్రీనివాసరావు, సముద్రాల పురుషోత్తం తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులలో పారదర్శకమైన తనిఖీలు నిర్వహించాలి...

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖను కాపాడాలి...



కోరుట్ల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో బుధవారం ఆకుల రంజిత్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పౌరసరఫరాల శాఖ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40 వేల కోట్ల అప్పులు ఉన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరపరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లు పలుమార్లు పత్రిక ముఖంగా ప్రకటించారు రైస్ మిల్లుల్లో ధాన్యం నిలువలలో అవకతవకల గురించి సమగ్ర విచారణ పారదర్శకమైన వడ్ల నిలువల తనిఖీలు నిర్వహించాలి రైసు మిల్లుల మాఫియా వ్యాపారం గురించి అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలి 2022 - 2023 ఎండాకాలం రవి సీజన్ యొక్క బకాయిలు రాబట్టుటలో పౌరసరఫరాల యంత్రాంగం చాలా ఘోరంగా విఫలమైంది దీనితో ఈ సీజన్ కు గాను రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4500 కోట్ల నుండి 5వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి ఇట్టి బకాయిలు వసూలు చేయడంలో విఫలం అవ్వడానికి కారణమైన అధికారులకు నాయకులకు ఎన్ని ముడుపులు ముట్టాయి 2022 - 2023 ఎండాకాలం 2024 - 2025 వానాకాలం 2024 - 2025 ఎండాకాలం మూడు సీజన్ ల బియ్యం బకాయి ముట్టిన రైస్ మిల్లులకు 2025 - 2026 వానాకాలం వడ్లను అలాట్మెంట్ చేయడంలో గల ఆంతర్యం ఏమిటి బ్యాంకు గ్యారంటీలు రైస్ మిల్లుల టన్నేజ్ ప్రకారం ఇవ్వకుండా వడ్ల అలాట్మెంట్ చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలను పారదర్శకంగా తనిఖీలు నిర్వహించాలన్నారు రెండు పంటలలో రైతులకు బకాయిలు ఉన్న 500 రూపాయల బోనస్ వరి ధాన్యం డబ్బులను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఇట్టి సమావేశంలో ఆకుల రంజిత్ తో పాటు కళాల సాయిచంద్ పుల్లగడ్డ కొండల్ రెడ్డి భీమనాతి శ్రీధర్ సదుల సుదర్శన్ కటుకం రాజేశం బోయ నర్సారెడ్డి బోదాసు మహేష్ శేఖర్ తదితర రైతులు పాల్గొన్నారు

## ప్రకృతి బీభత్సంతో ప్రజల్లో భయం అటవీ ప్రాంతంలో నేలకొరిగిన చెట్లు

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 05(వుదయం ప్రతినిధి):ప్రకృతి బీభత్సంతో ప్రజల్లో భయం నెలకొంది జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లింకలగడ్డ అటవీ ప్రాంతంలో ప్రకృతి బీభత్సం సంభవించడం సంచలనంగా మారింది. మంగళవారం సాయంకాల సమయంలో ప్రకృతి విలయం ఏర్పడిందని దీంతో కొంతమంది రైతులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారని స్థానికులు చెబుతున్నారు. అటవీ ప్రాంతానికి దగ్గరలో వ్యవసాయ అవసరాల కోసం వెళ్లిన రైతుల వ్యవసాయ పనిముట్లు ప్రకృతి విలయంలో కొట్టుకుపోయాయని పలువురు రైతులు గాయపడ్డారని స్థానికులు తెలిపారు. దీంతో పంటలు నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ములుగు జిల్లా మేడారం అటవీ ప్రాంతంలో సంభవించిన ప్రకృతి విపత్తుతో వందల చెట్లు నేలకొరిగాయని ప్రస్తుతం బాలిమెల మండలం లింకలగడ్డ అటవీ ప్రాంతంలో ప్రకృతి విలయతాండవం చేయడం గమనార్హం. వాతావరణ మార్పుల వల్ల ఇలాంటి విపత్తులు సంభవిస్తాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ ప్రాంత ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటూ కాలం వీళ్లదీసారని తెలిపారు

# కుర్రి సీతారాములు జ్ఞాపకార్థం అయ్యప్ప స్వాములకు అన్నదానం



కోదాడ నవంబర్ 5 (వుదయం ప్రతినిధి) కార్తీక పౌర్ణమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్రి సీతారాముల జ్ఞాపకార్థం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్షా స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని వెంకటరత్నం బాబు పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అన్నదానాలు పుణ్య కార్యాలని సీతారాములు కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఆయన జ్ఞాపకార్థం అయ్యప్ప దీక్ష స్వాములకు కుటుంబ సభ్యులు అన్నదానాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా మిర్యాల.



మధిర,నవంబర్5(వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా మిరియాల వెంకట రమణ గుప్తాను నియమిస్తున్నట్లుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. మిరియాల వెంకటరమణ గుప్తా గత కొన్ని సంవత్సరాలుగా వాసవి క్లబ్ బాధ్యులుగా,ఆర్యవైశ్య సంఘాలలో నాయకులుగా,మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా రాజకీయ అనుభవాన్ని కలిగి ఉన్నారని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్, మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సలహాతో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత ఆదేశాలతో నియమించినట్లు ఖమ్మం జిల్లా ఇన్చార్జి గ్రంధి ప్రవీణ్ కుమార్ తెలియజేసినారు. ఈ సందర్భంగా మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి మరియు కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేసి చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు, ఇరుకుళ్ళ సురేష్,వంగవేటి రాజశేఖర్,కాజా చక్రధర్ రావు,చెడే రామకోటేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాసరావు,నంబూరు మురళీకృష్ణ, కోనా శ్రీనివాసరావు, వేములపల్లి ప్రసాద్, నందిగామ పురుషోత్తం, కొల్లా శ్రీనివాసరావు, సముద్రాల పురుషోత్తం తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీ గణేష్ ఫెర్టిలైజర్ షాప్ ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు.



కోదాడ నవంబర్ 5(వుదయం ప్రతినిధి)కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు లో లక్ష్మీ గణేష్ ఫెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ షాప్ ను మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరి లక్ష్మయ్య , నల్లూరి రవి , బాలేబోయిన సతీష్,, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ ప్రెసిడెంట్ వరప్రసాదరెడ్డి, పగిళ్ల రోషయ్య ,, నాగులు, కొండా సైదులు, బాలేబోయిన అర్జున్ , నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శించిన గజ్వేల్ నియోజకవర్గ నాయకులు..



గజ్వేల్, 05 నవంబర్ ( వుదయం ప్రతినిధి)సిద్దిపేట శాసనసభ్యులు (రాష్ట్ర మాజీ) మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం హైదరాబాద్,కోకాపేటలో వారి నివాసంలో కలిషిన తెలంగాణ దళిత బహుజన సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు దేవి రవేందర్,దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి మరియు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి దళిత రత్న గడ్డం వెంకటేష్,మెదక్ జిల్లా దళిత సంఘాల ఐక్య కన్వీనర్ ఎర్ర హృదయాంజన్, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ మార్కుక్ యాదగిరి,జర్నలిస్ట్ బి.నరేష్. తదితరులు పరామర్శించి దివంగత సత్యనారాయణ రావు ఆత్మకి శాంతి చేకూరాలని తెలిపారు

# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవలు

లక్షెట్టిపేట, నవంబర్ 05 (వుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా గూడెంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గూడెం సత్యనారాయణ స్వామి జాతరలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జాగృతి నాయకులు వెంకట్ భక్తుల సౌకర్యార్థం ఉచిత అంబులెన్స్ సౌకర్యం తో పాటు వాలంటరీ లను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా పైగా గూడెంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సౌకర్యము వాలంటరీ మెడికల్ క్యాంప్ ఇలా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సంవత్సరం కూడా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చిట్యాల నరేష్ , స్వరూప్ , శ్రీకాంత్ , బబ్లు, ,బాకీ నాగరాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



## ఎస్‌బిఐ వ్యాపారం రూ.100 లక్షల కోట్లు




దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) మొత్తం వ్యాపారం రూ.100 లక్షల కోట్లకు చేరి.. నూతన మైలురాయిని సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.20,160 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. యెస్ బ్యాంక్‌లో వాటాల విక్రయం, నిరర్థక ఆస్తులు తగ్గడం ఎస్బీఐ మెరుగైన ఆర్థిక ఫలితాలకు ప్రధాన కారణం. ఇటీవల యెస్ బ్యాంక్‌లోని తన 13.18 శాతం వాటాను విక్రయించడం ద్వారా రూ.4,593 కోట్ల లాభాలను నమోదు చేసింది. ఇది నికర లాభాల పెరుగుదలకు ప్రధాన మద్దతును అందించింది. కాగా.. 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.18,331 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. దీంతో పోల్చితే గడిచిన క్యూ2లో 10 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ఇదే సమయంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 3.3 శాతం పెరిగి రూ.42,984 కోట్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే క్యూ2లో రూ.41,620 కోట్ల ఎన్ఐఐని ఆర్జించింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 40 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 1.73 శాతానికి తగ్గాయి. నికర ఎన్పీఏలు 0.42 శాతానికి పరిమితమయ్యాయి. గడిచిన క్యూ2 త్రైమాసికంలో 64 శాతం సేవింగ్ బ్యాంక్ ఖాతాలు కూడా యోనో ద్వారా తెరువబడ్డాయనిఎస్బీఐ వెల్లడించింది. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎస్బీఐ రుణాల జారీ 12.7 శాతం పెరిగి రూ.55.9 లక్షల కోట్లకు చేరింది. గతేడాది ఇదే సమయానికి రూ.44.2 లక్షల కోట్ల రుణ పుస్తకం నమోదయ్యింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి ఎస్బీఐ రుణాలు, డిపాజిట్లు తదితర మొత్తం వ్యాపారం రూ.100 లక్షల కోట్లకు చేరింది. మంగళవారం భారత స్టాక్ మార్కెట్లు ప్రతికూలతను ఎదుర్కొన్నప్పటికీ.. బీఎస్ఈలో ఎస్బీఐ షేర్ 0.72 శాతం పెరిగి రూ.957.05 వద్ద ముగిసింది.

## స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టేవారికి బిగ్ అలర్ట్..!

ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు బుల్లిష్ పథంలో ఉన్నాయి. అయితే, గోల్డ్‌మన్ సాచ్స్, మోర్గాన్ స్టాన్లీ రాబోయే 12-24 నెలల్లో 10-20 శాతం దిద్దుబాటును అంచనా వేస్తున్నాయి. దీనిని దీర్ఘకాలిక బుల్లిష్ ట్రెండ్‌లో సాధారణ క్షీణతగా చూడాలని సూచించాయి. గత కొన్ని నెలలుగా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు బుల్లిష్ పథంలో ఉన్నాయి. ~ా× కంపెనీల పెరుగుదల, రేటు కోతల అంచనాలు, బలమైన కార్పొరేట్ ఆదాయాలు మార్కెట్‌ను కొత్త ఎత్తులకు పంపించాయి. అమెరికా, జపాన్, కొరియా, చైనాలలో సూచీలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. రెండు బ్యాంకులు (గోల్డ్‌మన్ సాచ్స్, మోర్గాన్ స్టాన్లీ) రాబోయే సంవత్సరాల్లో ఆసియా, ముఖ్యంగా భారతదేశం, చైనా, జపాన్, హాంకాంగ్ ప్రపంచ వృద్ధికి కేంద్రంగా మారుతాయని విశ్వసిస్తున్నాయి. భారతదేశంలో మౌలిక సదుపాయాల సౌకర్యాలు, తయారీ వేగం, అలాగే జపాన్‌లో కార్పొరేట్ సంస్కరణలు రెండూ దీర్ఘకాలంలో మార్కెట్‌కు శుభవార్త. స్టాక్ మార్కెట్‌లో ర్యాలీ తర్వాత స్వల్ప క్షీణత సాధారణమేనని గోల్డ్‌మన్ సాచ్స్, మోర్గాన్ స్టాన్లీ చెబుతున్నారు. గోల్డ్‌మన్ సాచ్స్ సీఈఓ డేవిడ్ సోలమన్ ప్రకారం రాబోయే 12 నుండి 24 నెలల్లో మార్కెట్ 10 నుండి 20 శాతం వరకు పడిపోవచ్చు. అయితే ఈ క్షీణత దీర్ఘకాలిక బుల్లిష్ ట్రెండ్‌లో భాగంగా ఉంటుంది. చిన్న చిన్న షాక్‌లకు భయపడే బదులు పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడం కొనసాగించి, వారి పోర్ట్‌ఫోలియోలను తిరిగి సమతుల్యం చేసుకోవాలని ఆయన అన్నారు. సరళంగా చెప్పాలంటే మీ పెట్టుబడులను సమీక్షించండి, ఈ క్షీణతతో తొందరపడకండి. మోర్గాన్ స్టాన్లీ జజూ టెడ్ పిక్ ప్రకారం మార్కెట్‌లో 10-15 శాతం క్షీణత చెడ్డ విషయం కాదు. కొన్నిసార్లు మార్కెట్ స్లో అవుతుంది, మళ్లీ పుంజుకుంటుంది. ×వీఖీ, ఖూ ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్, బ్రిటిష్ బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ గవర్నర్ ఆండ్రూ బెయిలీ కూడా మార్కెట్ విలువలు చాలా ఎక్కువగా ఉన్నాయని హెచ్చరించారు. కాబట్టి మార్కెట్ క్షీణించినట్లయితే దానిని క్రాష్ కాకుండా దిద్దుబాటుగా పరిగణించండి. బలమైన పోర్ట్‌ఫోలియోలు ఉన్నవారు ఈ సమయంలో భయపడాల్సిన అవసరం లేదని సోలమన్, పిక్ ఇద్దరూ అంటున్నారు.



## అద్భుతమైన ఫీచర్లతో మార్కెట్‌లోకి హెూండా యాక్టివా

హెూండా పేరు అంటే నమ్మకానికి సంకేతం. భారత దేశంలో స్కూటర్ మార్కెట్‌ను శాసించిన హెూండా యాక్టివా ఇప్పుడు సరికొత్త రూపంలో తిరిగి వచ్చింది. 2025 ఎడిషన్ అయిన యాక్టివా 8+ హెూండా సాంకేతిక నైపుణ్యం, వినూత్నత, ప్రీమియం పనితీరుకు ప్రతీకగా నిలుస్తోంది. పట్టణ జీవనశైలికి అనువుగా రూపొందించిన ఈ స్కూటర్, ట్రాఫిక్ పరిస్థితుల్లో కూడా సులభంగా నడపగలిగే విధంగా డిజైన్ చేయబడింది. 125సీసీ ఎన్‌హాన్స్ స్మార్ట్ పవర్ ఇంజిన్ సాయంతో 65 కి.మీ/లీటర్ మైలేజ్‌ను ఇస్తుందని కంపెనీ ప్రకటించింది. అంతేకాదు, ఈ లెజెండరీ మోడల్ ధర కూడా ఆశ్చర్యపరుస్తోంది. ఎక్స్-షోరూమ్ ధర కేవలం రూ.59,999 మాత్రమే. వాయిస్ అసిస్టెంట్, బ్లూటూత్ కనెక్టివిటీ వంటి ఫీచర్లతో హెూండా యాక్టివా 8+ భారతీయ రైడర్లకు ఆధునికత, పనితీరు, నమ్మకత్వం అనే మూడు అంశాలను ఒకే ప్యాకేజీగా అందిస్తోంది. డిజైన్ పరంగా కూడా యాక్టివా 8+ కొత్త తరహా ఆకర్షణను తెచ్చింది. హెూండా సిగ్నేచర్ స్టైలింగ్‌తో పాటు ఏరోడైనమిక్ బాడీ, క్రోమ్ ఫినిషింగ్, డ్యూయల్ టోన్ కలర్స్ దీనికి లగ్జరీ లుక్ ఇస్తున్నాయి. ముందుభాగంలో ~ాజుణ హెడ్‌ల్యాంప్ సెటప్, అల్లాయ్ వీల్స్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్ ఈ స్కూటర్‌ను టెక్-ఫ్రెండ్లీగా మార్చాయి. ఈ కన్సోల్ ద్వారా రియల్ టైమ్ మైలేజ్, సర్వీస్ అలర్ట్స్, ట్రిప్ ఇన్ఫర్మేషన్ తెలుసుకోవచ్చు. విశాలమైన సీటింగ్, మెరుగైన సస్పెన్షన్, పెద్ద అండర్-సీట్ స్టోరేజ్ కుటుంబ ప్రయాణాలకూ, యువ రైడర్లకూ అనువుగా ఉన్నాయి. 125సీసీ ఇంజిన్ 8.2 బీహెచ్‌పీ శక్తిని, 10.4 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. హెూండా ~ాజ+ మోటార్‌తో సైలెంట్ స్టార్ట్ సిస్టమ్ ఉన్నందున ఇంజిన్ శబ్దం లేకుండా ఆన్ అవుతుంది. ఇది పట్టణ ట్రాఫిక్ డ్రైవింగ్‌లో విశేష సౌలభ్యం కల్పిస్తుంది. మైలేజ్ పరంగా హెూండా ఎప్పుడూ ముందే ఉంటుంది, యాక్టివా 8+ ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. స్మార్ట్ ఫ్యూయల్ ఇంజెక్షన్, ఎకో మోడ్ టెక్నాలజీ సాయంతో ఈ స్కూటర్ లీటరుకు 65 కి.మీ. వరకూ మైలేజ్ ఇస్తుంది. 5.5 లీటర్ల ఫ్యూయల్ ట్యాంక్ సామర్థ్యంతో ఒకసారి ఫిల్ చేసిన తర్వాత దాదాపు 390 కి.మీ. ప్రయాణం చేయవచ్చు. రూ.59,999 ప్రారంభ ధరతో, నెలకు రూ.1,299 ఇఎంఐ ఆప్షన్‌తో ఇది మధ్యతరగతి రైడర్లకు బడ్జెట్-ఫ్రెండ్లీ ఎంపికగా నిలుస్తోంది. తక్కువ మెయింటెనెన్స్ ఖర్చు, హెూండా సర్వీస్ నెట్‌వర్క్ విస్తృతి, అధిక రీసేల్ వాల్యూ కారణంగా యాక్టివా 8+ 2025 సాధారణ అప్‌గ్రేడ్ మాత్రమే కాకుండా, భారత కమ్యూటర్ స్కూటర్ విభాగంలో ఓ కొత్త యుగానికి నాంది పలుకుతోంది.




## అమెరికా నుంచి రికార్డ్ చమురు కొనుగోళ్లు

అమెరికా నుంచి చమురు దిగుమతులు నూతన రికార్డ్‌లను చేరాయి. ఇటీవల యూఎస్ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆంక్షలకు ప్రధాని నరేంద్ర మోడీ తలొగ్గి ఆ దేశం నుంచి భారీగా చమురు కొనుగోళ్లను పెంచారు. చౌకగా లభించే రష్యా చమురును తగ్గించడం గమనార్హం. ఈ ఏడాది అక్టోబర్ అమెరికా నుంచి భారత్‌కు గత ఐదేండ్లలో ఎప్పుడూ లేని స్థాయి గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. డేటా అనలిటిక్స్ సంస్థ కెప్లర్ నివేదిక ప్రకారం.. అక్టోబర్‌లో యూఎస్ నుంచి భారత్ రోజుకు సగటున 5,68,000 బ్యారెల్స్ ముడి చమురును దిగుమతి చేసుకుంది. 2021 మార్చి తర్వాత ఈ స్థాయిలో దిగుమతులు జరగడం ఇదే మొదటిసారి. సెప్టెంబరులో దిగుమతులైన 2,07,000 బ్యారెల్స్‌తో పోలిస్తే ఇది రెట్టింపు కంటే ఎక్కువ కావడం ఆందోళనకరం. ఇది ట్రంప్ ఆంక్షలకు భారత్ తలొగ్గిందనడానికి నిదర్శనమని నిపుణులు భావిస్తున్నారు. భారతదేశం మొత్తం ముడి చమురు దిగుమతుల్లో యూఎస్ వాటా 12 శాతానికి పెరిగింది. ఇంతక్రితం సెప్టెంబర్‌లో ఇది 4.5 శాతంగా ఉంది. అమెరికా నుంచి దిగుమతులు పెరిగినప్పటికీ.. రష్యా ఇప్పటికీ భారతదేశానికి అతిపెద్ద ముడి చమురు సరఫరా దారుగా కొన సాగుతోంది. అక్టోబర్‌లో భారత్ దిగుమతుల్లో రష్యా వాటా 34 శాతంగా ఉండటం విశేషం. రష్యా నుంచి రోజుకు 16.2 లక్షల బ్యారెల్స చమురు దిగుమతి అయ్యింది. ఇరాక్, సౌదీ అరేబియా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ట్రంప్ ఆదేశాల మేరకు రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత రిఫైనరీలు కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదు. అమెరికాకు సహకరిస్తామన్న ప్రధాని మోడీ హామీ మేరకు భారత రిఫైనరీలు అమెరికా కంపెనీల నుంచి చమురు బుకింగ్ పెంచుకున్నట్లు వాణిజ్య, ప్రభుత్వ వర్గాల సమాచారం.



## మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్

భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలుస్తుందని, త్వరలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ అన్నారు. మంగళ వారం జరిగిన ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (డీఎస్ఈ)లో డైమండ్ జూబ్లీ కార్యక్రమం లో మాట్లాడిన ఆమె.. భారత్ చాలా భిన్నమైన అంశాల ఆధారంగా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం మనం సాధి స్తున్న ఆర్థిక వృద్ధి అందరినీ కలుపుకుని సాగుతున్నది. అందుకే దేశంలో 2.5 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకురాగలిగాము. ఇది మనందరి సహకారమని తెలిపారు. 2014లో పదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ స్థానం నుంచి ఐదవ, నాల్గవ స్థానానికి, త్వరలో 2027-28 నాటికి మూడవ స్థానానికి చేరేందుకు వేగంగా వృద్ధి సాధిస్తున్నది. ప్రస్తుతం ఐదవ స్థానంలో ఉన్న భారత్, రాబోయే కొన్నేళ్లలో 5 ట్రిలియన్ డాలర్లను దాటి జపాన్, జర్మనీలను అధిగమిస్తుంది. భారత్ స్వాతంత్ర్యం సాధించి 100వ సంవత్సరం చేరే 2047 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ 30 ట్రిలియన్ డాలర్లకు చేరుకోగలదని అంచనా వేస్తున్నాం. పెరుగుతున్న విదేశీ పెట్టుబడులు, కృత్రిమ మేధ(ఏఐ) వంటి సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పాటు తయారీ, డిజిటల్ సేవలు, మౌలిక సదుపాయాలలో పనితీరు ద్వారా ఈ వృద్ధి సాధ్యమవుతుందని నిర్మలా సీతారమన్ పేర్కొన్నారు.



## ప్రధాని మోదీతో భేటీ కానున్న టీమిండియా మహిళల జట్టు!



2025 ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టు ఢిల్లీకి చేరుకుంది. టీమ్ ఇండియా ఆటగాళ్లందరూ మంగళవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. టీమ్ ఇండియా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం కానుంది. గత ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి టీమ్ ఇండియా చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. 52 ఏళ్ల తర్వాత భారత మహిళల క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకోగలిగింది. ఫైనల్ మ్యాచ్ నవీ ముంబైలో జరిగింది. భారత జట్టు, కోచ్ అమోల్ మజుందార్ ఢిల్లీకి బయలుదేరడానికి ముంబై విమానాశ్రయం చేరుకున్నప్పుడు.. వారికి వీడ్కోలు పలికేందుకు భారీ సంఖ్యలో అభిమానులు విమానాశ్రయం వద్ద గుమిగూడారు. భారత మహిళల క్రికెట్ జట్టు బుధవారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో కలిసి అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) చేయనున్నట్లు సమాచారం. గత సంవత్సరం 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత పురుషుల జట్టుకు కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆతిథ్యం ఇచ్చారు. అప్పుడు ఆయన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ సహా ఇతర భారత ఆటగాళ్లతో కలిసి నవ్వుతూ గడిపారు. లారా వోల్వార్ట్ కెప్టెన్సీలోని దక్షిణాఫ్రికా జట్టు తొలిసారిగా వన్డే ప్రపంచకప్ ఫైనల్ చేరుకుంది. సెమీఫైనల్‌లో నాలుగుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఇంగ్లండ్‌ను ఓడించి ఫైనల్‌కు అర్హత సాధించింది. మరోవైపు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలోని టీమ్ ఇండియా సెమీఫైనల్‌లో ఏడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన, గత విజేత అయిన ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఇక ఫైనల్ మ్యాచ్‌లో భారత్, దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి 52 ఏళ్లలో మొదటిసారి ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకుంది.

## సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్.. త్వరలోనే టీమిండియా జట్టు ప్రకటన!

భారత దేశ పర్యటనకు రానున్న దక్షిణాఫ్రికా జట్టుతో ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత టీమ్ ఇండియా తలపడనుంది. నవంబర్ 14 నుండి భారత్-దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. నవంబర్ 4 వరకు ఈ సిరీస్‌కు జట్టును ఇంకా ప్రకటించలేదు. దీంతో బీసీసీఐ టెస్ట్ జట్టును ఎప్పుడు ప్రకటిస్తుందని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



వెస్టిండీస్‌తో ఆడిన టెస్ట్ జట్టులో ఎలాంటి మార్పులు ఉంటాయనేది కూడా పెద్ద ప్రశ్నగా మారింది. ప్రస్తుతం రంజీ ట్రోఫీ 2025-26లో అన్ని జట్లు తమ మూడో మ్యాచ్ ఆడుతున్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ ఈ రోజు ముగిశాయి. నివేదికల ప్రకారం.. బీసీసీఐ సెలక్టర్లు ఈ మ్యాచ్‌ల ముగింపు కోసం ఎదురుచూస్తున్నారు. కాబట్టి రాబోయే 72 గంటల్లో టెస్ట్ సిరీస్‌కు టీమ్ ఇండియాను ప్రకటించే అవకాశం ఉంది. ఇక వన్డే సిరీస్ నవంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. కాబట్టి వన్డే, టీ20 సిరీస్‌లకు జట్టును నవంబర్ మూడో వారంలో ప్రకటించవచ్చు. భారత జట్టు ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్నారు. అక్కడ ఆయన కెప్టెన్ శుభ్‌మన్ గిల్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో చర్చించి జట్టుపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు. టీమ్ ఇండియాలో రెండు మార్పులు ఉండవచ్చు. వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్.. ఎన్. జగదీశన్ స్థానంలో తిరిగి జట్టులోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. అలాగే ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ షమీ కూడా ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో జట్టులో స్థానం దక్కించుకోవచ్చు. షమీ నిలకడగా మంచి ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నాడు.

## సూర్యకుమార్, హారిస్ రౌఫ్‌కు షాకిచ్చిన ఐసీసీ!

ఏసీసీ ఆసియా కప్ 2025లో భారత్- పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అనేక వివాదాలు చోటుచేసుకున్నాయి. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ లీగ్ దశలో విజయం సాధించిన తర్వాత దానిని సైన్యానికి అంకితం చేశారు. దీంతో ఆగ్రహించిన పీసీబీ (పాకిస్థాన్ క్రికెట్ బోర్డు) ఐసీసీకి ఫిర్యాదు చేసింది. దీనిపై బోర్డు చర్య తీసుకుంది. ఐసీసీ చర్యల కారణంగా జస్ప్రీత్ బుమ్రా కూడా ఇబ్బందుల్లో పడగా.. ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తృటిలో తప్పించుకున్నారు. ఆసియా కప్ 2025 లీగ్ దశలో విజయం సాధించిన తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పోస్ట్ మ్యాచ్ ప్రెజెంటేషన్ సెర్మనీలో పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులైనవారిని గుర్తుచేసుకున్నారు. విజయాన్ని సైన్యానికి అంకితం చేశారు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ఆగ్రహం వచ్చింది. వారు దీనిపై ఐసీసీకి ఫిర్యాదు చేశారు. అక్కడ సూర్యకుమార్ యాదవ్ క్షమాపణ చెప్పడానికి నిరాకరించారు. ఈ కారణంగానే ఐసీసీ ఆయనపై 30 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించింది. 2 డిమెరిట్ పాయింట్లు ఇచ్చింది. దీనితో పాటు మ్యాచ్ తర్వాత సైగ చేసిన అర్ష్‌దీప్ సింగ్‌ను దోషిగా గుర్తించలేదు. అందుకే అతనిపై ఎలాంటి చర్య తీసుకోలేదు. టీమ్ ఇండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఫైనల్ మ్యాచ్‌లో ఫైటర్ జెట్ కూల్చివేసినట్లుగా సైగ చేశారు. ఈ కారణంగానే ఆయనకు కూడా ఒక డిమెరిట్ పాయింట్ ఇచ్చారు. అలాగే తుపాకీని సూచించిన సైగ చేసిన సాహిబ్‌జాదా ఫర్హాన్‌కు కూడా 1 డిమెరిట్ పాయింట్ లభించింది. ఇక సూపర్ 4 మ్యాచ్ మరియు ఫైనల్‌లో పదేపదే ఫైటర్ జెట్ కూల్చివేసినట్లుగా సైగ చేసిన హారిస్ రౌఫ్‌కు రెండు మ్యాచ్‌లకు కలిపి 60 శాతం మ్యాచ్ ఫీజు కోత, 4 డిమెరిట్ పాయింట్లు లభించాయి. దీనితో పాటు ఐసీసీ అతనికి 2 మ్యాచ్‌ల నిషేధం కూడా విధించింది.




# ఆట

## వైరల్ అవుతున్న మిథాలీ రాజ్ పాత ఇంటర్వ్యూ

భారత మహిళల క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్‌ను తొలిసారి గెలిచి చరిత్ర సృష్టించింది. ఈ చారిత్రక విజయం సందర్భంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జట్టుకు రూ.51 కోట్ల భారీ నజరానాతో అభినందనలు తెలిపిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఐసీసీ నుంచి ప్రైజ్‌మనీ కింద మరో రూ.39.87 కోట్లు కూడా అందనున్నాయి. మహిళల జట్టుపై ఇలా కాసుల వర్షం కురుస్తున్న వేళ, ఒకప్పుడు వారికి కనీసం మ్యాచ్ ఫీజులు కూడా ఉండేవి కావని భారత క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ గతంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో ఓ ఇంటర్వ్యూలో మిథాలీ రాజ్ మాట్లాడుతూ మహిళల క్రికెట్ ప్రస్థానంలోని కష్టాలను గుర్తు చేసుకున్నారు. "ఒకప్పుడు మాకు వార్షిక కాంట్రాక్టులు గానీ, మ్యాచ్ ఫీజులు గానీ ఉండేవి కావు. 2005 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచినప్పుడు కూడా ఒక్కో మ్యాచ్‌కు కేవలం రూ.1,000 మాత్రమే ఇచ్చారు. అది కూడా కేవలం ఆ టోర్నమెంట్‌కు మాత్రమే పరిమితం. అప్పట్లో మహిళల క్రికెట్‌కు పెద్దగా ఆదాయం వచ్చేది కాదు, అందుకే ఫీజులు అడిగే పరిస్థితి ఉండేది కాదు" అని మిథాలీ ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారుతొలుత సిరీస్‌కు కొంత మొత్తం, ఆ తర్వాత మ్యాచ్‌కు ఇంత అని ఫీజులు ఇవ్వడం ప్రారంభించారని తెలిపారు. గతంతో పోలిస్తే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అక్టోబర్ 2022 నుంచి బీసీసీఐ పురుష, మహిళా క్రికెటర్లకు సమాన మ్యాచ్ ఫీజు విధానాన్ని అమలు చేస్తోంది. దీని ప్రకారం, ఒక టెస్టు మ్యాచ్‌కు రూ.15 లక్షలు, వన్డేకు రూ.6 లక్షలు, టీ20 మ్యాచ్‌కు రూ.3 లక్షల చొప్పున క్రీడాకారిణులకు చెల్లిస్తున్నారు.



## అదరగొట్టిన అభిరత్.. హిమాచల్ ప్రదేశ్‌పై హైదరాబాద్ విక్టరీ

రంజీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టు బోణీ కొట్టింది. గత రెండు మ్యాచ్‌లను డ్రాతో సరిపెట్టిన హైదరాబాద్.. హిమాచల్‌ప్రదేశ్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలి ఇన్నింగ్స్‌లో హిమాచల్‌ప్రదేశ్ 318 రన్స్ చేయగా.. హైదరాబాద్ 278 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో 303 స్కోరు చేసిన హిమాచల్ ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 40 రన్స్‌ను కలుపుకుని హైదరాబాద్ ముందు 344 పరుగుల భారీ టార్గెట్ పెట్టింది. ఛేదనలో హైదరాబాద్ ఓపెనర్ అభిరత్ రెడ్డి అదరగొట్టాడు. చివరిరోజైన మంగళవారం భారీ శతకంతో కదం తొక్కి జట్టును గెలిపించాడు. మరో బ్యాటర్ రాహుల్ రాదేశ్(66) కూడా హాఫ్ సెంచరీతో రాణించాడు. అభిరత్‌తో కలిసి 145 రన్స్ జోడించిన తర్వాత అవుటయ్యాడు. కానీ, అభిరత్ జట్టుకు అండగా నిలిచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు అతను ఏమాత్రం పట్టుదల కోల్పోలేదు.



# చక్కని ఆరోగ్యం

## మైదా పిండి వంటకాలు తింటున్నారా..?

మైదా మన ఆరోగ్యానికి ఎంత హానికరమో తెలుసా..? మనం బయట తినే చాలా రకాల ఆహారాల్లో మైదా పిండినే ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. గోధుమ పిండిలోని ఫైబర్‌ను పూర్తిగా తొలగించి రీఫైన్ చేసి ఈ మైదా పిండిని తయారు చేస్తారు. అందువల్ల మైదా పిండిలో కార్బొహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. అంతే తప్ప మన ఆరోగ్యానికి ఎలాంటి మేలు లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మనం తింటున్న తెల్లటి విషం ఈ మైదా అంటున్నారు నిపుణులు. మైదా వల్ల కలిగే నష్టాలు తెలిస్తే ఇకపై అస్సలు ముట్టరుగాక ముట్టరు.. మైదాను తరచూ తింటూ ఉండటం వల్ల దీర్ఘకాలంలో షుగర్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే షుగర్ ఉన్నవారు మైదాను తింటే షుగర్ మరింత పెరిగి ప్రాణాపాయం సంభవించే పరిస్థితులు ఏర్పడుతాయి. కనుక మైదా మనకు పూర్తిగా హానికరం అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. పిండి పదార్థాలను అధికంగా తీసుకుంటే శరీరంలో ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. దీంతో శరీరం ఉత్పత్తి చేసే ఇన్సులిన్‌ను కణాలు సరిగ్గా గ్రహించలేవు. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి. దీర్ఘ కాలంలో ఇది డయాబెటిస్‌కు దారి తీస్తుంది. ముఖ్యంగా బరువు పెరగడంతోపాటు టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది. అలాగే మైదాను తింటే ఆకలి అంత త్వరగా తీరదు. దీంతో ఆహారం మరింతగా తింటారు. దీని వల్ల శరీరం శక్తిని కోల్పోయినట్లు అవుతుంది. నీరసంగా మారుతారు. అలసటగా అనిపిస్తుంది. అలాగే మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. కనుక మైదాకు వీలైనంత దూరంగా ఉంటేనే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తు న్నారు. మైదాతో తయారు చేసిన ఆహారాలను తినకుండా మనస్సును డైవర్ట్ చేసుకునే ప్రయత్నం చేయాలి. ఆయా ఆహారా లకు బదులుగా పండ్లు, నట్స్,



విత్తనాలను తినాలి. ఇవి ఆకలిని తగ్గించడమే కాదు, పోషకాలను కూడా అంది స్తాయి. శరీర బరువు తగ్గేందుకు, షుగర్ లెవల్స్ అదుపులో ఉండేందుకు సహాయం చేస్తాయి. రోగాలను తగ్గించడంలో దోహదపడతాయి.

## ఎప్పుడు పళ్లు తోముకోవడం మంచిది

నోటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే దంత సమస్యలు, చిగుళ్ల జబ్బులు, చివరికి నోటి క్యాన్సర్ వంటి పెద్ద ప్రమాదాలు కూడా రావచ్చు. అందుకే రోజుకు రెండు సార్లు పళ్లు తోముకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా ఉదయం కంటే రాత్రి భోజనం తర్వాత బ్రష్ చేయడం చాలా అవసరం. ఎందుకు చేయాలి..? శారీరక ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకున్నట్లే.. నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా చాలా ముఖ్యం. అయితే చాలా మంది దీనిని నిర్లక్ష్యం చేస్తుంటారు. నోటి పరిశుభ్రతను నిర్లక్ష్యం చేస్తే అది అనేక రకాల దంత సమస్యలు, చిగుళ్ల ఇన్ఫెక్షన్లు, నోటి క్యాన్సర్ వంటి తీవ్రమైన



వ్యాధులకు దారితీసే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మంచి నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ పళ్లు తోముకోవడం తప్పనిసరి. చాలా మంది ఉదయం బ్రష్ చేసినా, ఎప్పుడు బ్రష్ చేయడం ఎక్కువ అవసరం..? అనే సందేహం ఉంటుంది. దీనిపై న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లోని దంత విభాగానికి చెందిన డాక్టర్ బందన పి. మెహతా ముఖ్యమైన సలహాలు ఇచ్చారు. డాక్టర్ వందన మెహతా ప్రకారం.. ఉదయం బ్రష్ చేయడం మంచిదే అయినప్పటికీ, రాత్రిపూట బ్రష్ చేయడం ఇంకా చాలా ముఖ్యం. ఆహార కణాలు: మనం రోజంతా తిన్న తర్వాత ఆహారం యొక్క చిన్న కణాలు దంతాల మధ్య ఖాళీలలో చిక్కుకుపోతాయి. లాలాజలం కొరత: రాత్రిపూట మనం నిద్రించే సమయంలో పగటిపూట కంటే తక్కువ లాలాజలం ఉత్పత్తి అవుతుంది. లాలాజలం నోటిని శుభ్రపరిచే సహజ ఏజెంట్‌గా పనిచేస్తుంది. బ్యాక్టీరియా వృద్ధి: లాలాజలం తక్కువగా ఉండటం వలన నోటిలో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఈ బ్యాక్టీరియా ఆహార కణాలను ఆహారంగా తీసుకుని, రాత్రంతా దంతాలపై దాడి చేస్తుంది. తీవ్ర నష్టం: రాత్రి భోజనం తర్వాత పళ్ళు తోముకోకపోతే ఈ బ్యాక్టీరియా దంతాల ఉపరితలం మొత్తాన్ని దెబ్బతీసి, దంతక్షయం, దుర్వాసన వంటి సమస్యలకు దారితీస్తుంది. రాత్రిపూట బ్రష్ చేయడం వల్ల దంత క్షయం మాత్రమే కాకుండా చిగుళ్ల వాపు, దుర్వాసన కూడా నివారించవచ్చని నిపుణులు స్పష్టం చేశారు. అందువల్ల, మంచి నోటి ఆరోగ్యం కోసం ఈ అలవాటును వీలైనంత త్వరగా చేసుకోవడం చాలా మంచిది.

## కివి తింటే ఇన్ని సమస్యలా.. ఈ వ్యక్తులు మాత్రం ముట్టుకోవద్దు..


విటమిన్ సి తో పాటు అనేక పోషకాలు సమృద్ధిగా ఉన్న కివి పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే మితంగా తీసుకుంటేనే లాభాలు.. కివిని అధిక మొత్తంలో తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కివి వల్ల కలిగే లాభాల గురించి మాత్రమే కాకుండా, దానిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఏర్పడే దుష్ప్ర భావాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. తీవ్రమైన అలెర్జీ: కివిలో ఆక్టినిడిన్ అనే ప్రోటీన్ ఉంటుంది. ఈ ప్రోటీన్ కారణంగా కొంతమందికి అలెర్జీలు రావచ్చు. నోరు లేదా గొంతు దురద పెట్టడం, వాపు రావడం, ఒంటిపై దద్దుర్లు లేదా శ్వాస తీసుకోవడం కష్టంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

మీకు అరటిపండు, అవకాడో లాంటి వాటికి అలెర్జీ ఉంటే, కివి విషయంలో ఇంకా జాగ్రత్తగా ఉండాలి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను కలవాలి. తీవ్రమైన అలెర్జీ: కివిలో ఆక్టినిడిన్ అనే ప్రోటీన్ ఉంటుంది. ఈ ప్రోటీన్ కారణంగా కొంతమందికి అలెర్జీలు రావచ్చు. నోరు లేదా గొంతు దురద పెట్టడం, వాపు రావడం, ఒంటిపై దద్దుర్లు లేదా శ్వాస తీసుకోవడం కష్టంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మీకు అరటిపండు, అవకాడో లాంటి వాటికి అలెర్జీ ఉంటే, కివి విషయంలో ఇంకా జాగ్రత్తగా ఉండాలి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను కలవాలి. నోటిలో మంట: కివిలోని ఎంజైమ్ కారణంగా ఎక్కువగా పండని కివి తిన్నప్పుడు కొంతమందికి నోరు, పెదవులు లేదా గొంతులో జలదరింపు లేదా మంట వస్తుంది. చాలా మందికి ఇది కొద్దిసేపు మాత్రమే ఉంటుంది. మంట తగ్గడానికి పండిన కివి తినండి, తొక్క తీయండి. జీర్ణ సమస్యలు: కివిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి మంచిదే అయినా మరీ ఎక్కువగా తింటే ఇబ్బందులు వస్తాయి. ఎక్కువగా కివి తింటే గ్యాస్, ఉబ్బరం, లేదా విరేచనాలు కావచ్చు. రోజుకు ఒకటి లేదా రెండు కివీలు మాత్రమే తినండి. వాటిని ఖాళీ కడుపుతో తినకుండా ఉండండి. మందులతో సమస్య: కివిలో పొటాషియం ఉంటుంది. గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు కోసం మందులు తీసుకునేవారు కివిని ఎక్కువ తీసుకుంటే.. రక్తంలో పొటాషియం స్థాయిలు పెరిగి సమస్యలు రావచ్చు. అలాగే రక్తాన్ని పలచబరిచే మందులు తీసుకునేవారు కివి ఎక్కువగా తినే ముందు డాక్టర్‌ను సంప్రదించడం చాలా ముఖ్యం. చర్మంపై దద్దుర్లు: కివి తొక్కపై ఉండే సన్నని వెంట్రుకల వంటి ఫైబర్స్ చర్మానికి తగిలినా లేదా కివి తిన్నా అలెర్జీ ఉన్నవారికి చర్మంపై దురద లేదా ఎరుపు దద్దుర్లు రావచ్చు. దద్దుర్లు వస్తే ఆ ప్రాంతాన్ని శుభ్రంగా కడగండి. కాగా కివి ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ దాన్ని మితంగా తినడం చాలా ముఖ్యం.



## మూడు పూటలా అన్నం తింటున్నారా?

అన్నం ఎక్కువగా తినడం వల్ల అనేక సమస్యలొస్తాయని తరచూ మనం వింటూనే ఉంటాం.. ఎందుకంటే.. అన్నంలో కార్బోహైడ్రేట్లు అధిక పరిమాణంలో ఉంటాయి. కాబట్టి రోజు అన్నం అతిగా తినడం అనారోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎక్కువ మొత్తంలో ఉన్నాయి. అన్నం ఎక్కువగా తింటే జీర్ణ సమస్యలు కూడా వస్తాయి. దీని కారణంగా కడుపు నొప్పి వంటి సమస్యలు కూడా వస్తాయి. అన్నం తింటే శరీర బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అన్నంలో కొవ్వు పరిమాణాలు తక్కువ మోతాదులో లభిస్తాయి. ఇది గుండె సంబంధిత సమస్యలకు దారి తీస్తాయని నిపుణులు అంటున్నారు. రైస్‌లో నియాసిన్, థయామిన్, ఐరన్‌తో పాటు మెగ్నీషియం కూడా అధికంగా లభిస్తాయి. వీటి వల్ల కూడా కొందరిలో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. రైస్‌లో ఎక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాలను పెంచుతుంది. అన్నంలోని కార్బోహైడ్రేట్లు మెదడుపై ప్రభావం చూపి.. అనేక రకాల అనారోగ్య సమస్యకు దారి తీస్తుందని చెబుతు న్నారు. అలాగే, అన్నంలో చక్కెర పరిమాణాలు కూడా అధికంగా ఉంటాయి. ఇది దీర్ఘ కాలిక వ్యాధులకు దారి తీస్తుంది. అన్నం ఎక్కువగా తింటే అజీర్ణం, గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు కూడా వస్తాయి. గుండె సంబంధిత వ్యాధులు కూడా వస్తాయి. అన్నం తినడం వల్ల ఉత్పత్తి అయ్యే రసాయనాలు కాలేయాన్ని దెబ్బతిస్తాయి. ఎక్కువ మొత్తంలో అన్నం తినడం వల్ల శరీరానికి కార్బో హైడ్రేట్లు లభిస్తాయి. దీనివల్ల శరీరానికి ఎక్కువ ఉపయోగం ఉండదు. పోషకాలు తగినంత పరిమాణంలో లభించవు. చిన్న చిన్న పనులకే తరచుగా అలసిపోతుంటాం.



అన్నం తినడం వల్ల శరీరానికి కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. దీనివల్ల శరీరానికి ఎక్కువ ఉపయోగం ఉండదు. చాలా మందిలో అన్నం అతిగా తినడం వల్ల శరీరక సమస్యలు వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా


## స్ట్రాబెర్రీలు తింటే కలిగే ప్రయోజనాలు..

స్ట్రాబెర్రీలు ఎంత ఆకర్షణీయంగా కనిపిస్తాయో, తినడానికి కూడా అంతే రుచికరంగా ఉంటాయి. వాటి తీపి, పుల్లని రుచి చాలా మందిని ఇష్ట పడేలా చేస్తుంది. ఇంకా, వాటి వాసన కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఒక అధ్యయనంలో స్ట్రాబెర్రీలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. స్ట్రాబెర్రీలు ఎంత ఆకర్షణీయంగా కనిపిస్తాయో, తినడానికి కూడా అంతే రుచికరంగా ఉంటాయి. స్ట్రాబెర్రీలలో ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇవి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రోజూ స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. వ్యాధుల నుండి రక్షిస్తుంది. స్ట్రాబెర్రీలలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అధిక రక్తపోటు ఉన్న వృద్ధులకు స్ట్రాబెర్రీలు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. స్ట్రాబెర్రీలలో పొటాషియం అధికంగా ఉంటుందని, ఇది రక్తపోటును నియంత్రించదంలో సహాయ పడుతుందని శాస్త్ర వేత్తలు చెబుతు న్నారు. స్ట్రాబెరీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గ్లైసెమిక్ సూచీ కూడా తక్కువగా ఉంటుంది. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయిలు హఠాత్తుగా పెరగనివ్వకుండా చేస్తాయి. అంతేకాదు, ఇది గుండె ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెంచుతుంది. తద్వారా గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. రోజూ స్ట్రాబెర్రీలను తినడం వల్ల శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. దీర్ఘకాలిక మలబద్ధకానికి చికిత్స చేస్తుంది . స్ట్రాబెరీలో విటమిన్ సి ఉంటుంది. ఇది సీజనల్ జబ్బులు రాకుండా కాపాడుతుంది. స్ట్రాబెరీలో ఉండే విటమిన్ సి, ఎలెజిక్ యాసిడ్ కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. దీంతో మీ చర్మం సన్ డ్యామేజ్ కాకుండా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉండే ఈ పండు వృద్ధాప్యాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది.



## ఒంట్లో యూరిక్ యాసిడ్ చిటికెలో హాంఫట్!

ఆఫీసు భోజనం అయినా, స్నేహితులతో కేఫ్ లలో లేదా రోడ్డు పక్కన ఉన్న స్టాల్స్ లో ఎక్కడ ఉన్నా వేడివేడిగా పరాఠాలు, సమోసా వంటి వివిధ స్ట్రీట్ ఫుడ్ రుచులు తెగ ఆస్వాదిస్తుంటారు. ఫలితంగా శరీరంలో యూరిక్ యాసిడ్ ప్రభావాలు కనిపిస్తుంటాయి. నేటి కాలంలో దాదాపుగా చాలా మంది ఫాస్ట్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. ఆఫీసు భోజనం అయినా, స్నేహితులతో కేఫ్ లలో లేదా రోడ్డు పక్కన ఉన్న స్టాల్స్ లో ఎక్కడ ఉన్నా వేడివేడిగా పరాఠాలు, సమోసా వంటి వివిధ స్ట్రీట్ ఫుడ్ రుచులు తెగ ఆస్వాదిస్తుంటారు. ఫలితంగా శరీరంలో యూరిక్ యాసిడ్ ప్రభావాలు కనిపిస్తుంటాయి. ప్రారంభంలో చాలా మంది ఈ యూరిక్ యాసిడ్ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తుంటారు. దీంతో పాదాల అరికాళ్ళు, మోకాలు, మోచేతులలో నొప్పి మొదలవుతుంది. ఎక్కువసేపు కూర్చుంటే పాదాలు కూడా ఉబ్బుతాయి. ఇక్కడే ఆర్థరైటిస్ కూడా మొదలవుతుంది. యూరిక్ యాసిడ్ ను ప్రారంభంలోనే నివారించగలిగితే మనుముందు సమస్యలను పూర్తిగా అణచివేయవచ్చని వైద్యులు అంటున్నారు. లేదంటే సమస్య పెరుగుతుంది. ఇది మొదట నొప్పితో ప్రారంభమైనప్పటికీ యూరిక్ యాసిడ్ మూత్రపిండాలు, గుండెకు మీద కూడా తీవ్ర ప్రభావాలు చూపుతుంది. యూరిక్ యాసిడ్ లక్షణాలు గుర్తించినప్పుడు సాధారణంగా ఆహారం విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవల్సి ఉంటుంది. పాల కూర, టమోటాలు, పప్పులు, మాంసం, చేప నూనె, కాఫీ, కేకులు, వీటిని అస్సలు తినకూడదు. అయితే మూడు రకాల పండ్లు మాత్రం ఖచ్చితంగా తినాలి. వీటిని క్రమం తప్ప కుండా తింటే, అవి మ్యాజిక్‌లా పని చేస్తాయి. ఒంట్లో యూరిక్ యాసి డ్ వేగంగా తగ్గు తుంది. విటమిన్ సి యూరిక్ యాసిడ్ కు పెద్ద శత్రువు. శరీరంలో విటమిన్ సి స్థాయి పెరిగినప్పుడు యూరిక్ యాసిడ్ మ్యాజిక్‌లా తగ్గుతుంది. కాబట్టి నారింజ, నిమ్మకాయలను క్రమం తప్ప కుండా తీసుకోవాలి. ఫలితంగా యూరిక్ యాసిడ్ స్థాయి తగ్గడం మీరు గమనిస్తారు. విటమిన్ సి మాత్రమే కాదు. యూరిక్ యాసిడ్ తగ్గించడంలో విటమిన్ ఎ కూడా గొప్పగా పనిచేస్తుంది. ఈ విషయంలో ఆపిల్స్ సరైన పండు. ఆపిల్స్‌లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. కాబట్టి ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల యూరిక్ యాసిడ్ కూడా దూరంగా ఉంటుంది.



# సినిమా

## ఇది పాన్ ఇండియా కంటెంట్..



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని.. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తుండగా ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కాబోతుండగా.. నిర్మాత ప్రేరణ అరోరా మీడియాతో ముచ్చటించి సినిమా విశేషాలు పంచుకున్నారు. 'తెలుగులో సినిమా చేయాలనేది ఎప్పటినుంచో నా కల. తెలుగు సినిమా, తెలుగు కల్చర్ అంటే చాలా ఇష్టం. నేను హిందీలో సినిమాలో చేస్తున్నప్పటికీ తెలుగు సినిమా అంటే నాకు చాలా ఇన్స్పిరేషన్. కమర్షియల్, మాస్, హ్యాపీ, ఫ్యామిలీ అన్ని ఎమోషన్స్‌తో తెలుగు చిత్రాలు అద్భుతంగా ఉంటాయి. గొప్ప సినిమాలని ఇండియన్ సినిమాకి తెలుగు సినిమా అందించింది. అలాగే జటాధర చాలా అద్భుతమైన సబ్జెక్టు. ఇందులో ఫ్యామిలీ, ఎమోషన్స్, సూపర్ నేచురల్, మైథలాజికల్ అన్ని ఎలిమెంట్స్ అద్భుతంగా బ్లెండ్ అయ్యాయి. ఇది పాన్ ఇండియా కంటెంట్. అందుకే హిందీలో కూడా ఈ సినిమాని చేయాలనుకున్నాం. అలా తెలుగు, హిందీలో రెండు భాషల్లోనూ ఈ సినిమాని చేయడం జరిగింది. సినిమా విజువల్‌గా గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. సీక్వెల్‌లా ఫ్రీక్వెల్‌లా అని చెప్పలేము గాని ఈ సినిమాకి కొనసాగింపుగా ఇంకో సినిమా అయితే ఉంటుంది' అంటూ చెప్పుకొచ్చారు నిర్మాత.

## మరోసారి మెస్మరైజ్ చేస్తున్న రామ్ మిరియాల

'చిట్టి నీ నవ్వంటే లక్ష్మీ పటాసే', 'టిల్లు అన్న డీజే పెడితే..', 'ఛమ్కీల అంగీలేసి..', 'ఊరు పల్లెటూరు..'.. వంటి ఎన్నో సాంగ్స్‌తో మ్యూజిక్ లవర్స్‌కు ఫేవరేట్‌గా మారిపోయిన వెర్సటైల్ సింగర్ రామ్ మిరియాల..'సంతాన ప్రాప్తిరస్తు' సినిమా టైటిల్ సాంగ్ పాడారు. కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించిన ఈ పాటను సునీల్ కశ్యప్ కంపోజ్ చేశారు. 'సంతాన ప్రాప్తిరస్తు, శుభమస్తు, అవిఘ్నమస్తు... సంతాన ప్రాప్తిరస్తు ఆశీర్వదిస్తూ, ఆల్ ది బెస్టు, నెత్తిన జిలకర బెల్లం పెట్టు, మంగళసూత్రం మెళ్లోన కట్టు, లక్షలు వోసి దావత్ వెట్టు, కొత్తగ వేరే కాపురమెట్టు,




నీదేమో నైట్ షిఫ్టు, నీ వైపుది మార్నింగ్ షిఫ్టు, వీకెండ్‌లో రొమాన్స్ కు ప్లానింగ్ చేసి లెక్కలుగట్టు...' అంటూ ప్రస్తుత కాలంలో యూత్ మ్యారీడ్ లైఫ్ స్టైల్‌ను చూపిస్తూ సాగుతున్న ఈ సాంగ్ ప్రజెంట్ ఆకట్టుకుంటుంది. కాగా.. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్‌టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించారు. పాజిటివ్ ఎక్స్‌పెక్టేషన్ మధ్య ఈ మూవీ ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతుండగా.. ప్రమోషన్స్‌లో జోరు పెంచారు చిత్ర బృందం.


## శ్రీలీలను కాపాడాల్సింది ఆ శక్తే..

టాలీవుడ్లో చాలా తక్కువ టైంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన అమ్మాయి.. శ్రీలీల. కర్ణాటకలో పెరగడం వల్ల పేరుకు ఆమె కన్నడ అమ్మాయి కానీ.. తన మూలాలు తెలుగువే. అందుకే తనను తెలుగు హీరోయిన్‌గానే చూస్తున్నారు తెలుగు ప్రేక్షకులు. శ్రీలీల తొలి చిత్రం పెళ్ళిసందడిలో తన అందం, అభినయం, నృత్య ప్రతిభ ప్రేక్షకులను ఆకట్టుకుని తనకు అవకాశాలు తెచ్చిపెట్టాయి. రెండో సినిమా ధమాకా బ్లాక్ బస్టర్ కావడంతో శ్రీలీల పెద్ద స్టార్ హీరోయిన్ అయి పోయింది. మహేష్ బాబు సహా చాలామంది స్టార్లతో సినిమాలు చేసింది. ఐతే ఛాన్సులకైతే లోటు లేదు కానీ.. శ్రీలీలకు విజయాలు మాత్రం దక్కట్లేదు. గత మూడేళ్లలో ఆమె అరడజనుకు పైగా ఫ్లాపులను ఖాతాలో వేసుకుంది. తాజాగా మాస్ జాతర రూపంలో ఆమెకు మరో డిజాస్టర్ ఎదురైంది. ఫ్లాపులకు హీరోయిన్లను బాధ్యులను చేయలేం కానీ.. ఈ సినిమాల్లో శ్రీలీల పాత్రలు రొటీన్ అయిపోతుండడం, తన పెర్ఫామెన్స్ విషయంలో నెగెటివ్ రిమార్క్స్ వస్తుండడమే ఆమెకు మైనస్ అవుతోంది. ఏదైనా సినిమాలో శ్రీలీల ఉందంటే తనది రొటీన్ గ్లామర్ రోల్ అయి ఉంటుంది. డ్యాన్సులు తప్ప పెర్ఫామెన్స్ ఆశించలేం అనే అభిప్రాయం బలపడిపోతోంది. ఐతే ఈ అభిప్రాయాన్ని మార్చే సినిమా ఒకటి శ్రీలీల చేస్తోంది. అదే.. పరాశక్తి. గురు, ఆకాశం నీకు హద్దురా చిత్రాలతో గొప్ప దర్శకురాలిగా పేరు సంపాదించిన సుధ కొంగర ఈ చిత్రాన్ని రూపొందిస్తోంది. శివ కార్తికేయన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో అథర్వ మరో హీరో. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ వీడియోతోనే అందరిలోనూ ఆసక్తి రేకెత్తించింది. అందులో శ్రీలీల లుక్ భలేగా అనిపించింది. ఆ ప్రోమో చూస్తే ఇది బలమైన కంటెంట్ ఉన్న సినిమాలా కనిపించింది. శ్రీలీల కూడా పెర్ఫామెన్స్‌కు మంచి స్కోప్ ఉన్న పాత్రే చేస్తున్నట్లుంది అందులో.



## రామ్ చేస్తున్నది రిస్క్ కాదా?

వరుసగా మాస్ సినిమాలు చేసి కొంచెం మొహం మొత్తించేసిన యువ కథానాయకుడు రామ్.. ఇప్పుడు రూటు మార్చాడు. 'ఆంధ్రా కింగ్ తాలూకా' లాంటి వెరైటీ మూవీతో అతను ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఇది ఒక స్టార్ హీరోకు వీరాభిమాని అయిన కుర్రాడి కథ. 'బయోపిక్ ఆఫ్ ఎ ఫ్యాన్' అంటూ క్యాప్షన్ కూడా పెట్టారీ సినిమాకు. ఈ చిత్రంలో స్టార్ హీరోగా ఉపేంద్ర నటిస్తున్నాడు. కానీ కథంతా ఆ హీరో అభిమాని అయిన రామ్ చుట్టూ తిరుగుతుంది. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేమ్ మహేష్ బాబు ఈ చిత్రాన్ని రూపొందించాడు. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ చిత్రాన్ని నవంబరు 28న రిలీజ్ చేయబోతున్న సంగతి తెలిసిందే. సాధారణంగా రిలీజ్‌కు ఒక రోజు ముందే యుఎస్‌లో ప్రిమియర్స్ పడతాయి. భారత కాలమానం ప్రకారం చూస్తే.. రిలీజ్ రోజుకు ముందు అర్ధరాత్రి ఈ షోలు మొదలవుతాయి. ఐతే 'ఆంధ్రా కింగ్ తాలూకా' టీం.. రెండు రోజుల ముందే యుఎస్ ప్రిమియర్స్ ప్లాన్ చేసుకుంది. అంటే ఇండియన్ టైం ప్రకారం బుధవారం అర్ధరాత్రి నుంచే షోలు మొదలైపోతాయి. తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ కంటే ఒక రోజు ముందే టాక్ బయటికి వచ్చేస్తుంది. ఇలా ముందే యుఎస్‌లో ప్రిమియర్స్ వేయడంలో రిస్క్ కూడా ఉంది. గతంలో 'వీర భోగ వసంత రాయలు' అనే సినిమాకు మూడు రోజుల ముందు ప్రిమియర్స్ వేశారు. దానికి బ్యాడ్ టాక్ వచ్చి సినిమాకు బాగా డ్యామేజ్ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్‌కు ముందే సినిమా డిజాస్టర్ అయిపోయింది. ఆ అనుభవం గురించి 'ఆంధ్రా కింగ్ తాలూకా' టీంకు తెలిసే ఉండొచ్చు. అయినా సినిమా మీద నమ్మకంతో ధైర్యం చేస్తోంది.



## క్రైమ్ థ్రిల్లర్ సీక్వెల్ అప్‌డేట్

ఇండ స్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే తన నటనతో ఆకట్టుకున్న వర్ష బొల్లమ్మ.. ప్రదాన పాత్రలో నటించిన వెబ్ సిరీస్ 'కానిస్టేబుల్ కనకం'. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శ కత్వం వహించిన ఈ క్రైం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఈ ఏడాది ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫాం ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతూ మంచి ఆదరణ దక్కించుకుంది. 1990ల కాలంలో శ్రీకాకుళంలోని రేపల్లె లో అడవి గుట్ట, మహిళల మిస్సింగ్ నేపథ్యంలో ట్విస్టులతో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆడియన్స్‌ను ఆకట్టుకున్న ఈ సిరీస్ లాస్ట్‌లో సస్పెన్స్‌గా ఆగిపోయింది. దీంతో ఈ సిరీస్‌కు సీక్వెల్ ఉండబోతున్నట్లు వార్తలు రాగా.. ఇప్పుడు దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చింది. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇస్తూ.. 'నువ్వు చూస్తున్నావు.. మేము నిన్ను చూస్తున్నాం.. సిద్ధంగా ఉండండి కనకం వచ్చే నెలలో రెట్టింపు ఉత్సాహంతో తిరిగి రాబోతున్నది' అంటూ ప్రకటించారు. వచ్చే నెల నుంచి డబుల్ ఫైర్‌తో కానిస్టేబుల్ కనకం తిరిగి రాబోతుందని ట్వీట్ ద్వారా వెల్లడించగా.. ఫుల్ ఖుష్ అవుతున్నారు ఆడియన్స్. ఈ ప్రాజెక్టులో రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల, రమణ భార్గవ్, కంచరపాలెం కిశోర్, జ్వాల కోటి, రాకేందు మౌళి తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు.



## అప్పుడే ఓటీటీలోకి తెలుసు కదా..




సిద్ధు జొన్నలగడ్డ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'తెలుసు కదా'. ఇందులో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించారు. వైవా హర్ష ప్రధాన పాత్రలో నటించి మెప్పించిన ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహించాడు. రిలీజ్‌కు ముందు ఈ మూవీ నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దీంతో.. సినిమాపై ఆడియన్స్‌లో మంచి బజ్ క్రియేట్ అయింది. ఇక భారీ అంచనాల మధ్య ఈ మూవీ అక్టోబర్ 17 గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ వచ్చి.. కేవలం మిక్స్‌డ్ టాక్‌కే పరిమితం అయింది. దీంతో ఈ సినిమాపై కావాలనే నెగిటివిటీ స్ప్రెడ్ చేశారంటూ చిత్ర బృందం కూడా మీడియా ముందు మాట్లాడిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. రిలీజైన 15 రోజులకే ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన ఇంట్రెస్టింగ్ బజ్ నెట్టింట వైరల్ అవుతున్నది. ఈ మూవీ ఓటీటీ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ రూ. 22 కోట్లకు దక్కించుకోగా.. ఈనెల 13న నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు టాక్. అయితే.. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది.

## రాజా సాబ్ రాకలో ఆలస్యం లేదు

ఇంకో రెండు నెలలు మాత్రమే ఉన్న నేపథ్యంలో ది రాజా సాబ్ చెప్పిన డేట్ కి వస్తుందా రాదానే ప్రచారం సోషల్ మీడియాలో గట్టిగా తిరిగింది. కొన్ని హ్యాండిల్స్ ఏకంగా వాయిదా ప్రచారం చేయడంతో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారిక ప్రకటన ఇచ్చింది. జనవరి 9 రాజా సాబ్ రాకలో ఎలాంటి మార్పు లేదని, సాంకేతికంగా అత్యున్నత ప్రమాణాలతో పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, పుకార్లు ఏవీ నమ్మొద్దని ఒక సుదీర్ఘమైన నోట్ విడుదల చేసింది. త్వరలో స్పిరిట్ షూటింగ్ మొదలుకాబోతున్న నేపథ్యంలో రాజా సాబ్ కు సంబంధించి ప్రభాస్ పనులన్నీ ఈ నెలలోనే పూర్తి చేయాల్సి ఉంటుంది. అందుకే స్పీడ్ పెంచారు. మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఈ హారర్ డ్రామాకు సంబంధించి ప్రధాన ఆర్టిస్టుల డబ్బింగ్ దాదాపుగా పూర్తయ్యిందని ఇన్ సైడ్ టాక్. ప్రభాస్ ఒకటే పెండింగ్ ఉందట. తమన్ అఖండ 2 వర్క్ పూర్తి కాగానే రాజా సాబ్ రీ రికార్డింగ్ మొదలుపెట్టాలి. కంటెంట్ మాములుది కాదు కాబట్టి ఈసారి ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుంది. ఇంతకీ పాటలు ఎలా ఉంటాయనే సస్పెన్స్ ఇంకా తొలగిపోలేదు. మొదటి ఆడియో సింగల్ ఎప్పుడెప్పుడాని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఎప్పుడో రిలీజయ్యే పెద్ది అప్డేట్స్ వచ్చాయి కానీ రాజా సాబ్ వి లేట్ కావడం మీద అభిమానులు అసహనంగా ఉన్నారు. సంక్రాంతి పోటీ ఎంత ఉన్నప్పటికీ రాజా సాబ్ మీద నిర్మాతలకున్న ధీమా వేరే లెవెల్ లో ఉంది. మరో వెయ్యి కోట్ల గ్రాసర్ ఖాయమనే నమ్మకంతో బయ్యర్లున్నారు.



# పోలీస్ శాఖలో ఎస్టీలకు సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించాలి

## సామాజిక జాతీయ ఉద్యమ నేత నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ నాయక్



**ఖానాపురం, నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):** పోలీస్ శాఖలలో ఎస్టీ కులస్తులకు సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష ధోరణి అవలంబిస్తుందని సామాజిక ఉద్యమ నేత నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎస్టీలకు ప్రమోషన్ కల్పించడంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలుపుతూ, దేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాల అవుతున్న తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ డిపార్ట్మెంట్లో ఉన్న ఎస్టి గిరిజన ఉద్యోగస్తులకు అన్యాయమే జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ను పోలీసు ఉన్నత అధికారులు నెపోటిజం, బ్యూరో క్రసి విధానాలు పాటిస్తూ తక్కువ ఎక్కువ అనే అహంకార ధోరణితో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా కొంతమందికే ప్రమోషన్ కల్పిస్తూ. మరి కొంతమందిని జోన్ల పేరుతో టీఏడిఎ సరెండర్ రాకపోవడం చూస్తే ఉన్నతాధికారుల ఆదేశాలను రాజకీయ నాయకుల ఒత్తిడికీ తలగుతున్నట్లు అనిపిస్తుందని తెలుపుతూ, జూనియర్లకు ప్రమోషన్ కల్పించడంతో సర్వీస్ ఉన్న సీనియర్లు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎస్టీ పోలీసులను సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ అంటూ, ఆరు శాతం రిజర్వేషన్ కూడా అమలు కావట్లేదని తెలుపుతూ, ఆర్టిఏ చట్టాన్ని కొంతమంది అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు.

# మృతదేహాలకు పూలమాల వేసిన మాజీ ఎంపీపీ వేములపల్లి



**ఖానాపురం, నవంబర్ 05 (వుదయం ప్రతినిధి):** మండలంలోని ఇరువురు మృతిచెందగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఇరువురి మృతదేహాలను సందర్శించి మృతదేహాలపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి చెందిన బోడ హట్య(80), మంగళవారిపేట గ్రామానికి చెందిన కొచ్చర్ల లక్ష్మి(36) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పిటిసి గుగులోతు బాలునాయక్, మాజీ సర్పంచ్ లావుడియా రమేష్ నాయక్, మాజీ సొసైటీ డైరెక్టర్ భూష బోయిన రాజుయాదవ్, నాయకులు మక్కా వెంకన్న, గొంది నరసయ్య, మర్రి రామస్వామి, బోడ పూలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధులు సోకుండా టీకాలు

## గ్రామ కార్యదర్శి వరుణ్ కుమార్

**ఖానాపురం, నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):** మండలంలోని దబీర్‌పేట గ్రామంలోని గురువారం ఉదయం పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలను మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీలక్ష్మి బృందం పశువులకు టీకాలను ఉచితంగా వేయబడనని గ్రామ రైతులకు గ్రామ కార్యదర్శి అంబాటి వరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలను వేయించుకోవాలని గ్రామ రైతులకు ప్రజలకు కార్యదర్శి తెలిపారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మౌన దీక్ష

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అశోక్ యాదవ్



**ఖానాపురం, నవంబర్ 5 (వుదయం ప్రతినిధి):** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేడు గురువారం నర్సంపేటలోని అంబేద్కర్ విగ్రహ వద్ద నిర్వహించే మౌన దీక్షను విజయవంతం చేయాలని బీసీలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బూస అశోక్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల అమలుపై గురువారం ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు నర్సంపేట అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించే మౌన దీక్షకు మండలంలోని బీసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి మౌన దీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

అమరవీరుల సంస్మరణ సభలను గ్రామ గ్రామాన నిర్వహించాలి

అమరవీరుల స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ

సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ షేర్ మధు



**ఖానాపురం, నవంబర్ 05 (వుదయం ప్రతినిధి):** అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ షేర్ మధు పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామ అమరుడు కామ్రేడ్ మురళి అన్న స్మారక స్థూపం వద్ద సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ షేర్ మధు జెండా ఆవిష్కరించారు. ఈనెల 9 వరకు నిర్వహించె అమరవీరుల సంస్మరణ సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలను జరుపాలని పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుడు కామ్రేడ్ దండుగుల సంపత్ కుమార్, నాయకులు కామ్రేడ్స్ నారగోని శ్రీను, గట్ల సతీష్, గుండగాని హేమంత్, చిర్ర క్రాంతికుమార్, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అటవీ చెక్‌పోస్ట్‌ను ప్రారంభించిన ఎఫ్డిఓ



**జన్నారం, నవంబర్ 5(వుదయం విలేకరి)** కలప అక్రమ రవాణాను అరికట్టేందుకు అటవీ చెక్ పోస్ట్ ను ప్రారంభించామని ఎఫ్డిఓ రామ్మోహన్ పేర్కొన్నారు.జన్నారం మండలంలోని కామన్‌పల్లి గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చెక్‌పోస్ట్ ను బుధవారం ఉదయం అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎఫ్డిఓ మాట్లాడుతూ కలప అక్రమ రవాణా మార్గాలను గుర్తించి అందులో భాగంగా చెక్‌పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.వన్యప్రాణుల ను వేటాడినా,ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ డి ఓ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రామాలయంలో కార్తీక సత్యనారాయణ స్వామి వ్రతాలు..

## 36 మంది దంపతులచే కార్తీక వ్రతాలు.. భక్తులకు అన్నప్రసాద పంపిణీ



**నాగర్ కర్నూల్ నవంబర్ 05 (వుదయం ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా బుధవారంనాడు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు 36మంది దంపతులతో సామూహికంగా భక్తులచే శాస్త్రోక్తంగానిర్వహించారు.ఈ వ్రతాలు చేయడంతో భక్తులకు కోరిన కోరికలు మరియు వారికి దారిద్ర్యం తొలగి,అష్ట ఐశ్వర్యాలు సిరి సంపదలు సిద్ధిస్తాయని,విశేషంగా పుణ్య ఫలితం భక్తులకు అందుతుందని రామాలయం ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అన్నారు.ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు వ్రతాలు నిర్వహిస్తున్నారని,విశేష అభిషేకం,శివభిషేకపూజలు నిర్వహించారు. భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గంలో పొందుటకు,దోష నివారణ జరుగుటకు తమకు తోచిన విధంగా తమ శక్త్యానుసారం ,పూజలు,వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారి ఆపదలు తొలగి,కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడనీ ఆయన తెలిపారు.ఆలయ ఆవరణలోనిశివాలయంలోపరమశివునికి భక్తులు అభిషేక పూజలు, ఎండబెట్ల గ్రామంలోని భీమవరం శివాలయంలో భక్తులు అభిషేక పూజలు చేశారు. రామాలయంలో కార్తిక దీపారాధన, ఆకాశ దీపోత్సవం భక్తిశ్రద్ధలతో చేశారు.నిత్య విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు,సాయి భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు.భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలలో 825మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ సభ్యులు కందడై జయలక్ష్మి, కందడై శ్రీనివాస చార్యులు, కరుణశ్రీ, అర్థం రవీందర్, టి.మల్లేష్, రమాదేవి, రత్నమాల, శారద, నారాయణ, శివ, పుల్లయ్య, మన్యపు రెడ్డి, బాలస్వామి, చారి, నరసింహ గౌడ్, రాజు, గొల్లరాములు సాయిభక్తులు, నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుమతి లేని రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్



**జన్నారం, నవంబర్ 5(వుదయం విలేఖరి)** అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని రేంజ్ కు తరలించినట్లు ఇందనపల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు.బుధవారం రోజున జన్నారం మండలంలోని కలమడుగు బీట్ లోని ఇకో సెన్సిటివ్ జోన్ లోకి ప్రవేశించిన కోవా నవీన్,పెంద్రం మాణిక్ రావు లు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఎఫ్డిఓ ఆదేశాలతో అట్టి ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాచేయడం చట్టరిత్యా నేరమని అలా చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ లు రాజేశ్వర్, రవి, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# పక్కృతి ఒడిలో జిల్లా కలెక్టర్



**చంద్రుగొండ నవంబర్ 5: (వుదయం ప్రతినిధి)** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సాధారణ పౌరునిగా బుధవారం చంద్రు గొండ మండలం, బెండాలపాడు గ్రామ శివారులోని (కనకాద్రి) గుట్టలను సందర్శించారు. స్థానిక బెండాలపాడులోని ఆదివాసీ గిరిజనుల తో కలిసి సాధారణ వ్యక్తిగా ఉదయం ఏడు గంటల నుండి అడవిలోకి, కాలినడకతో పకృతి అందాలను ఆస్వాదించుకుంటూ, గుట్టలపై గల కాకతీయుల కాలంలో కట్టిన వీరభద్రునని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుట్ట పై కాకతీయులు నిర్మించిన కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కట్టడాలను చూస్తే ఎంతో ఆనందంగా ఉందని, అదేవిధంగా ఈ కట్టడాలను మరియు ప్రాచీన కాల దేవాలయం ను రక్షించుకోవడం మన బాధ్యతని, ఈ సంపదను రాబోయే తరాలకు కూడా మనం అందించాలని అని అన్నారు.. త్వరలోనే ఈ అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోబోతుందని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా కనకాద్రి గుట్టపై ఉన్న వీరభద్ర స్వామి ఆలయం వద్ద, హస్తాల వీరన్న స్వామి వారి వద్ద , సమ్మక్క సారక్క గద్దల వద్ద సోలార్ లైట్లు ఏర్పాటు చేపిస్తానని అన్నారు. బెండాలపాడు గ్రామంలో గల వెదురుతో తయారు చేసే బ్యాంబో కస్టర్ ఆయన సందర్శించారు. గిరిజనులు తయారు చేసే వెదురు ఉత్పదలను చూసి వాళ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ, డిప్యూటీ కలెక్టర్ మురళి దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, మరకాల రవీందర్ రెడ్డి, హెూటల్ నాగ, వెంకటేష్, బచ్చళ్ళ వెంకటేష్, కారం నాగేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అచ్చంపేట డాక్టర్ వంశీకృష్ణ



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు బోరబండలోనీ విద్యానగర్ కాలనీ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న.. ఉపాధ్యక్షులు అచ్చంపేట డాక్టర్ వంశీకృష్ణ. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ని గెలిపించాలని, ఉద్ధృతంగా పర్యటిస్తు, అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి మద్దతుగా బోరబండ లోని ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి, హస్తం గుర్తుకు ఓటేసే గెలిపించాలని అభ్యర్థించారు.

# జాకారం గురుకులంలో జోనల్ లెవెల్ గేమ్స్, స్పోర్ట్స్ క్రీడలకు సర్వం సిద్ధం ..



**ములుగు నవంబర్ 05 (వుదయం ప్రతినిది)** ములుగు జిల్లాలోని జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో 11వ జోనల్ మీట్ క్రీడలు మూడు రోజులు జరగనున్నాయి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి శ్రీ కృష్ణ ఆదిత్య ఐఏఎస్ 202526 సంవత్సరానికి గాను ఆదేశాలు జారీ చేయడం జరిగింది. జూన్ 1 కాళేశ్వరం జోన్ నుంచి ఐదు జిల్లాల నుండి మొత్తం 11 విద్యాసంస్థలు ప్రతి విద్యా సంస్థల తరపున 85 మంది చొప్పున అండర్ 14 అండర్ 17 అండర్ 19 మొత్తం దాదాపుగా 935 మంది విద్యార్థులు వరుసగా మూడు రోజులు ఆడనున్నారు సెక్రటరీ ఆదేశాల ప్రకారం అన్ని ఏర్పాట్లు మరియు వసతులు కల్పించడం జరిగింది. అన్ని రకాల క్రీడలకు కావలసిన స్థలం కేటాయించడం జరిగింది. ఆరో తారీకు జరగబోయే జోనల్ లెవెల్ క్రీడలకు ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సాంఘిక సంక్షేమ గురుకుల మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఐఏఎస్ ఎస్పీ శబరిస్ ఐపీఎస్ జిల్లా అధికారులను ఆహ్వానించడం జరిగింది. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన ప్రత్యేకమైన భోజనం అందించడం జరుగుతుంది. అదేవిధంగా మంచి ఆహారం వసతులు కల్పించబడతాయి ఈ కార్యక్రమంలో జాకారం గురుకులం పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ వెంకటేశ్వర్లు భూపాలపల్లి జిల్లా డిసిఓ గోల్కొండ బిక్షపతి పీడీ వెంకటరెడ్డి వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి అధ్యాపక బృందం సురేష్ బాబు ప్రభాకర్ శ్రీను సుధాకర్ ఉపాధ్యాయులు యాదగిరి రామచంద్రం బ్రహ్మచారి రజిని మమత సదయ్య దయానంద్ ముఖేష్ పిటి చంద్రమౌళి పుల్లయ్య తదితర బృందం పాల్గొన్నారు.

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**వెల్దండ నవంబర్ 5 వుదయం (ప్రతినిధి)** మండల కేంద్రం తో పాటు పరిసర గ్రామాలలోని దేవాలయాలలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పరిధిలోని చొక్కా నపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ. విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, మిర్యాల రాజయ్య, ఉప్పు ఆంజనేయులు, పుల్లయ్య, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వైభవంగా పాలెం వెంకన్న దేవాలయంలో కార్తిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

## భక్తులు 140 కుటుంబాలతో కార్తిక వ్రతాలు...



**నాగర్ కర్నూల్ నవంబర్ 05 (వుదయం ప్రతినిధి)** జిల్లా లోని బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం నాడు శ్రీ సత్యనారాయణ స్వామి కార్తీక వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన ఆలయ అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు.బుధవారం కార్తీక పౌర్ణమి కావడంతో జిల్లాలోని కావడంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 140 కుటుంబాలతో సామూహికంగా వ్రతాలు చేశారని అన్నారు.ఈ మాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి కథ విన్న,పూజించిన, విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కుతుందన్నారు. ఈ వ్రతం చేయడంతో భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయి అని అన్నారు.కోరిన భక్తులకు ప్రతిరోజు దేవాలయం లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు,వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజనవసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅర్చకులు జయంత్,శుక్లా, అరవింద్, చక్రపాణి, బాలాజీ అన్న సత్రం సభ్యులు డాక్టర్ పి.గోపాల్, గాడి సురేందర్, శేఖర్, సుబ్రహ్మణ్యం, సూర్య కళ, భక్తులు శివుడు, శైలజ ఆలయ సిబ్బంది ఆర్. శివకుమార్, పురుషోత్తం, బాబయ్య, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తజనులతో కిటకిటలాడుతున్న ఆలయాలు







కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కితకితలు ఆడుతున్న ఆలయాలు

**నర్సంపేట నవంబర్ 5 వుదయం ప్రతినిధి** కార్తీక పౌర్ణమి సందర్భంగా నర్సంపేటలోని శివాంజనేయ స్వామి ఆలయం, శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం, మాదన్నపేట కట్టపై శివాలయం, ద్వారక పేటలోని శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి హిందువులకు పరమ పవిత్రమైన రోజు. ఇది మహా శివరాత్రితో సమానమైన పుణ్యదినం. ఈ పర్వదినాన్ని "త్రిపురి పూర్ణిమ దేవ దీపావళి అని కూడా అంటారు. మహాభారత కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారకాసురుని సంహరించినరోజే కార్తీక పౌర్ణమి అను చరిత్ర చెబుతోంది. ప్రజలను నానారకాలుగా హింసిస్తున్న తారకాసురుడు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నారు. వెయ్యేళ్ళ రాక్షసుల పాలన అంతరించిన శుభసందర్భంగా మహాశివుడు తాండవం చేశాడని పురాణాలు చెప్తున్నాయి. కార్తీక పౌర్ణమి అటు శివునికి, ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు. ఈరోజున దీపం వెలిగిస్తే తెలిసీ తెలీక మనం చేసిన పాపాలన్నీ హరించుకుపోతాయని, కార్తీక సోమవారాల్లో, కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు. ఈ విశిష్ట దినాన సత్యన్నారాయణ వ్రతం చేసుకోవడం చాలా శ్రేష్ఠం అన్ని శాస్త్రం చెబుతుంది. రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు. రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి ఈ ఒత్తులు. కార్తీక పౌర్ణమినాడు చేసే దీపారాధనతో ఇహలోకంలో సుఖసౌఖ్యాలు, పరలోకంలో ముక్తి లభిస్తాయి. పౌర్ణమినాడు చేసే దీపారాధన చాలా విశిష్టమైంది, సాధారణంగా కృత్తిక నక్షత్రం కార్తీక పౌర్ణమి కలిసి వస్తుంటాయి. ఈ నక్షత్రంలో దీపారాధన చేయడం శ్రేష్టం. ఈ నక్షత్రంలో చేసే దీపారాధనకు కృత్తిక దీపం అనే పేరుకూడా ఉంది. ఓం త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం ఉర్వారుక మివ బంధనాన్ మృత్యోర్ముక్షీయ మామృతాత్" అనే ఈ మంత్రాన్ని 108సార్లు జపించాలి. ఈ కార్తీక పౌర్ణమి రోజు స్నానం చేసి దీపం వెలిగించడం వల్ల అశ్వమేధ యాగం చేసినంత ఫలితం దక్కుతుంది. ఇలా ఇవాళ దీపం వెలిగించడం వల్ల అన్ని కోరికలు తీరుతాయి. కార్తీక పౌర్ణమినాడు నమక, చమక, మహన్యాస ఏకాదశ రుద్రాభిషేకం చేస్తే శివుడు ప్రసన్నుడౌతాడని పురాణాలు చెబుతున్నాయి. కార్తీకపౌర్ణమి రోజు తులసికోటలో తులసి మొక్కతోపాటు ఉసిరికొమ్మ (కాయలతో) పెట్టి తులసి చెట్టుపక్కన రాధాకృష్ణుని విగ్రహాన్ని వుంచి పూజిస్తే యువతులు కోరుకున్న వ్యక్తి భర్తగా వస్తాడని ప్రతీతి. ఈ కార్తీకపౌర్ణమి రోజున ఉసిరిక దానం చేయడం వల్ల దారిద్యం తొలగిపోతుంది. ఈ రోజు లలితాదేవిని సహస్రనామాలతో పూజిస్తే ఆ దేవి మనకు సకల ఐశ్వర్యాలు కలిగిస్తుంది. ఈ కార్తీకపౌర్ణమి రోజున దీపారాధన చేయడంవల్ల శివుని అనుగ్రహం కలుగుతుందని, ఆరిపోయిన దీపాన్ని వెలిగించినా పుణ్యం కలుగుతుందని పూర్వీకులు చెబుతుంటారు.ఈ పవిత్ర దినాన విష్ణువాలయంలో స్థంబదీపం పెట్టిన వారు శ్రీమహావిష్ణువుకి ప్రీతివంతులవుతారు. ఈ దీపాన్ని చూసినవారి పాపాలు పటాపంచలవుతాయని విశ్వసిస్తారు. స్థంబ దీపం పెట్టని వారి పితృదేవతలకు నరక విముక్తి కలగదంటారని నానుడి.

# గద్వాలలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు వృత్తి మరొకరికి తీవ్ర గాయాలు



**గద్వాల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లాలో బుధవారం సాయంత్రం దారుణ రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. డివైడర్ను ఢీ కొట్టిన బైక్ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించగా మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గద్వాల పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న మీనాక్షి లాడ్జి వద్ద ఈ దుర్ఘటన చోటు చేసుకుంది బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అతి వేగంగా వచ్చి రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. మరణించిన ఇద్దరు వ్యక్తులు గద్వాల పట్టణానికి చెందినవారుగా గుర్తించారు. బలంగా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం ప్రమాద సమయంలో ముగ్గురూ ఒకే బైక్ పై ప్రయాణిస్తూ మద్యం సేవించి ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. మద్యం మత్తు, అతి వేగమే ఈ ఘోరానికి కారణమని భావిస్తున్నారు.

# పరిశోధనల పరంపరలో భారత్ సరికొత్త శకం

పరిశోధన, అభివృద్ధి ఆవిష్కరణల రంగంలో భారత్‌ను విశ్వ గురువుగా నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. దేశంలో పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల కోసం రూ.1 లక్ష కోట్లతో ప్రత్యేక మూలనిధి(రిసెర్చ్, డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ ఫండ్–%=ఐ×%)ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధానంగా ప్రైవేట్ రంగం పెట్టుబడులు, భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ నిధి ముఖ్య ఉద్దేశం. ఈ నిధి భారత్‌ను శాస్త్ర సాంకేతిక హబ్‌గా మార్చడంలో ఎలా ఉపయోగపడుతుందో, వివిధ రంగాలపై దీని ప్రభావం ఎలా ఉండబోతుందో అంచనావేద్దాం. రూ.1 లక్ష కోట్ల ఆర్‌అండ్‌డీ మూలనిధి భారత్‌ను అంతర్జాతీయ శాస్త్ర సాంకేతిక హబ్‌గా తీర్చిదిద్దడంలో కీలకమైన ఉత్ప్రేరకంగా పనిచేయనుంది. ఈ నిధి ద్వారా పరిశోధన ప్రాజెక్టులకు, ముఖ్యంగా 'హై–రిస్క్, హై–ఇంపాక్ట్' (అధిక ప్రమాదం, అధిక ప్రభావం) కలిగిన డీప్‌టెక్ స్టార్టప్‌లకు దీర్ఘకాలికంగా తక్కువ లేదా సున్నా వడ్డీకి రుణాలు లభిస్తాయి. ప్రభుత్వ సంస్థలు అందించే గ్రాంట్‌లతో పోలిస్తే ఇది ప్రైవేట్ సంస్థలకు స్థిరత్వాన్ని ఇస్తుంది.

**ప్రైవేట్ పెట్టుబడుల ఆకర్షణ**

ఈ నిధులను నేరుగా పరిశ్రమలకు అందించకుండా సెకండరీ లెవల్ ఫండ్ మేనేజర్‌ల వంటివి) ద్వారా మళ్లించడం వల్ల నిధుల వినియోగంలో పారదర్శకత పెరుగుతుంది. ఇది ప్రైవేట్ వెంచర్ క్యాపిటల్, ఇతర సంస్థాగత పెట్టుబడిదారులను ఆర్ అండ్ డీ రంగంలోకి మరింతగా ఆకర్షిస్తుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ రీసెర్చ్(పరిశోధనను సులభతరం చేయడం) లక్ష్యంగా ఆర్థిక నియంత్రణలు, విధానాల్లో సంస్కరణలు ప్రవేశపెట్టడం వల్ల ఆవిష్కరణలు వేగవంతమవుతాయి.

క్లీన్ ఎనర్జీ, పర్యావరణం బ్యాటరీలు, శిలాజ రహిత ఇంధనాల అభివృద్ధి. తక్కువ ధర ఎనర్జీ స్టోరేజ్



పరిష్కారాలు, గ్రీన్ హైడ్రోజన్ సాంకేతికతలు, వాతావరణ మార్పులను తట్టుకునే పరిష్కారాలు.

వ్యవసాయం, ఆహార భద్రత ఆహార భద్రత నుంచి పోషక భద్రత వైపు దృష్టి మళ్లించడం. బయోఫోర్టిఫైడ్ పంటలు, తక్కువ ఖర్చుతో కూడిన సాయిల్ హెల్త్ పరిష్కారాలు, బయో ఎరువుల అభివృద్ధి.

రక్షణ, అంతరిక్ష సాంకేతికత కీలకమైన సాంకేతికతలలో స్వావలంబన (ఆత్మనిర్భరత) సాధించడం. అధునాతన రక్షణ వ్యవస్థలు, దేశీయ డ్రోన్ సాంకేతికత, ఉపగ్రహ ఆధారిత కమ్యూనికేషన్లు.


**మానవ వనరులు, ఉపాధిపై ప్రభావం**

పరిశోధనలపై పెట్టుబడి పెరిగినప్పుడు అది నేరుగా మానవ వనరుల అభివృద్ధి, ఉపాధి కల్పనపై ప్రభావాన్ని చూపుతుంది. ఆర్ అండ్ డీ కార్యకలాపాలు పెరగడం వల్ల సైంటిస్టులు, ఇంజినీర్లు, డేటా నిపుణులు, డీప్‌టెక్ డెవలపర్లు వంటి అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులకు డిమాండ్ పెరుగుతుంది. ఇది విదేశాలకు వెళ్లాలనుకునే భారతీయ మేధావులను దేశంలోనే నిలుపుకోవడానికి దోహదపడుతుంది. పరిశోధన ఆధారిత సంస్థలు, స్టార్టప్‌లు వృద్ధి చెందడం వల్ల ఉద్యోగుల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచాల్సిన అవసరం ఏర్పడుతుంది. దీనివల్ల విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల మధ్య సహకారం పెరిగి ప్రామాణికమైన శిక్షణ, విద్య అందుబాటులోకి వస్తుంది. ఇటీవల (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్) విద్యలో మహిళల భాగస్వామ్యం (43%తో ప్రపంచ సగటు కంటే ఎక్కువ) గణనీయంగా పెరిగింది. ఈ నిధి మహిళా శాస్త్రవేత్తలకు, ఆవిష్కర్తలకు ఉపాధి అవకాశాల పరంగా కొత్త మార్గాలను తెరిచి సమ్మిళిత ఆవిష్కరణకు తోడ్పడుతుంది. ఈ నిధి మద్దతుతో డీప్‌టెక్ స్టార్టప్‌లు వేగంగా వృద్ధి చెందుతాయి. తద్వారా పరోక్షంగా సేల్స్, మార్కెటింగ్, తయారీ రంగాల్లోనూ వేలాది కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి.

## మల్టీప్లెక్స్ టికెట్ ధరలపై సుప్రీంకోర్టు ఆందోళన..

# ధరలు తగ్గించకపోతే థియేటర్లు ఖాళీ

దేశంలోని మల్టీప్లెక్స్‌లలో సినిమా టికెట్ ధరలతో పాటు, పాప్‌కార్న్ ఇతర పానీయాల ధరలు ఎక్కువ ఉండటంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సినిమా టికెట్, పాప్‌కార్న్ ధరలు అందరికీ అందుబాటులో ఉండేలా నిర్ణయించాలని లేదంటే ప్రేక్షకులు సినిమా హాళ్లకు రావడం మానేసి ఓటీటీలకి మొగ్గు చూపుతారని అప్పుడు థియేటర్లు ఖాళీగా ఉంటాయని ధర్మాసనం హెచ్చరించింది. కర్ణాటక ప్రభుత్వం మల్టీప్లెక్స్ టికెట్ ధరలను రూ. 200లకు పరిమితం చేస్తూ ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై నేడు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ధర్మాసనం దీనిపై స్పందిస్తూ "మీరు వాటర్ బాటిల్‌కు రూ. 100, కాఫీకి రూ. 700 వసూలు చేస్తున్నారు. ధరలను తగ్గించి, ప్రేక్షకులకు అందుబాటులో ఉండేలా చేస్తే పరిశ్రమ బాగుపడుతుంది. లేకపోతే ప్రేక్షకులు రాక సినిమా హాళ్లు ఖాళీగా మిగిలిపోతాయి" అని ధర్మాసనం వెల్లడించింది. అదే సమయంలో జస్టిస్ నాథ్ మాట్లాడుతూ.. సినిమా బిజినెస్ ఇప్పటికే పడిపోతోంది. ప్రజలు వచ్చి ఆనంద పడేలా మరింత రీజనబుల్‌గా ధరలు ఉండాలి. లేకపోతే థియేటర్లు ఖాళీ అయిపోతాయి అని అన్నారు. టికెట్ ధర రూ. 200 ఉండాలనే హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశాన్ని తాము సమర్థిస్తున్నామని స్పష్టం చేశారు. అయితే దీనిపై పిటిషనర్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదిస్తూ%ా% ధరలను నిర్ణయించడం తమ పరిధిలోకి వస్తుందని తెలిపారు. "తాజ్ హోటల్ కాఫీకి రూ. 1000 వసూలు చేస్తే, ఆ ధరలను తగ్గించమని తాజ్ హోటల్‌కి చెబుతారా? ఇది కూడా అంతే. టికెట్ ధరలను పెంచుకోవడం అనేది




ఎంచుకునే స్వేచ్ఛకు సంబంధించిన విషయం" అని ఆయన తెలిపారు. మరోవైపు, రోహత్గీ.. కర్ణాటక హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఆదేశాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హైకోర్టు పెట్టిన షరతులు ఆచరణకు సాధ్యం కావని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా టికెట్ కౌంటర్లలో డబ్బు చెల్లించి టికెట్లు కొనుగోలు చేసే వారి గుర్తింపు కార్డు (ఐడీ) వివరాలు సేకరించాలన్న ఆదేశాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ రోజుల్లో చాలా టికెట్లు 'బుక్‌మైషో' వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా అమ్ముడవుతున్నాయి. కౌంటర్లలో టికెట్లు అమ్మడం లేదు. పైగా సినిమా టికెట్ కొనడానికి ఎవరైనా ఐడీ కార్డు తీసుకెళ్తారా? అని ప్రశ్నిస్తూ హైకోర్టు ఆదేశాలు అవాస్తవమని వాదించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పందిస్తూ ఒకవేళ ప్రభుత్వం ఈ కేసులో గెలిస్తే ప్రేక్షకులు అధికంగా చెల్లించిన టికెట్ ధర మొత్తాన్ని తిరిగి చెల్లించేం దుకు వీలుగా ఉండేందుకే హైకోర్టు ఆ రూల్ పెట్టిందని వివరణ ఇచ్చారు. ఈ కేసుపై ఇరువైపుల వాదనలు విన్న సుప్రీంకోర్టు ఈ పిటిషన్లపై నోటీసులు జారీ చేసింది. అయితే, హైకోర్టు విధించిన మధ్యంతర షరతులు (టికెట్ కొనుగోలు దారుల ఐడీ వివరాలు సేకరించడం వంటివి) తక్షణమే అమలు కాకుండా వాటిపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## కార్తీక పౌర్ణమి రోజున ఆకాశంలో అద్భుత దృశ్యం..

# కనువిందు చేయనున్న బీవర్ సూపర్ మూన్!

ఖగోళప్రియులకు వింతలను వీక్షించాలని భావించే వారికి గుడ్‌న్యూస్. కార్తీక పౌర్ణమి రోజున ఆకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతం కానున్నది. అంటే నవంబర్ 5న ఆకాశంలో చంద్రుడు సాధారణం కంటే పెద్దగా, మరింత ప్రకాశవంతంగా కనిపించనున్నాడు. దీన్నే బీవర్ సూపర్ మూన్‌గానూ పిలుస్తారు. ఈ సూపర్ అరుదైన ఖగోళ దృగ్విషయం కాగా.. పౌర్ణమి సమయంలో చంద్రుడు తన కక్ష్యలో తిరుగుతూ భూమికి అత్యంత దగ్గరగా చేరడంతో ఈ అద్భుతం దృశ్యం ఏర్పడుతుంది. గతంలో ఇలాంటి అదృశ్యం చైనాలోని చెంగ్డులోని లాంగ్‌క్వాన్ పరత్వ ప్రాంతంలో ఈ దృశ్యం కనిపించింది. ఈ సారి భూమికి చంద్రుడు మరింత దగ్గరగా ఉంటాడు. చల్లని శరదృతువు రాత్రిలో మరింత ప్రకాశవంతంగా ప్రకాశిస్తాడు. ఈ సూపర్‌మూన్ ఈ ఏడాదిలో ఏర్పడనున్న మూడు సూపర్‌మూన్‌లో రెండోది. ఉత్తర అమెరికాలోని స్థానిక తెగల నుంచి బీవర్ సూపర్ మూన్‌గా పేరు వచ్చింది. బీవర్లు శీతాకాలంలో గుహలను నిర్మించే, నదులు గడ్డకట్టే ముందు వేటగాళ్లు ఉచ్చులు వేసే సీజన్‌ను ఇది సూచిస్తుంది. చంద్రుడు భూమి చుట్టూ తిరిగే కక్ష్య పూర్తిగా వృత్తాకారంలో ఉండదు. కానీ, కక్ష్యలో తిరిగే సమయంలో భూమికి చంద్రుడు దగ్గరగా, దూరంగా వెళు తుంటాడు. పౌర్ణమి రోజున చంద్రుడు తన కక్ష్యలో భూమికి దగ్గరగా వచ్చిన దృష్యాన్ని సూపర్ మూన్‌గా పిలుస్తారు. ఈ సమయంలో చంద్రుడు భూమి నుండి దాదాపు 3,57,000



కిలోమీటర్ల దూరంలో ఉంటాడు. ఈ కారణంగా ఇది సాధారణ పౌర్ణమి కంటే ఏడుశాతం పెద్దగా ఉంటుంది. అలాగే, 16శాతం ఎక్కువ చంద్రుడు ప్రకాశవంతంగా కనిపిస్తాడు. చంద్రుడు చేరుకున్న సమయంలో భూమి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యకు దగ్గరగా ఉన్న పెరిజీ దగ్గర ఉన్నప్పుడు సూపర్‌మూన్ సంభవిస్తుంది. శాస్త్రీయ భాషలో దీన్ని పెరిజీ పౌర్ణమిగా పిలుస్తారు. కానీ, ప్రతి సూపర్‌మూన్ ఒకేలా ఉండదు. చంద్రుడు రాత్రంతా ప్రకాశవంతమైన రాశిచక్రం నక్షత్రరాశి వృషభంలో ఉంటాడు. ప్రకాశవంతమైన కాంతి సమీపంలోని నక్షత్రాలను అస్పష్టంగా చేస్తుంది. కానీ, టెలిస్కోప్ ద్వారా చంద్రుడిని చూస్తే నీరింజ, ఎరుపు నక్షత్రం ఆల్డెబరాన్‌ను చూడొచ్చు. ఇది భూమి నుంచి 65 కాంతి సంవత్సరాల దూరంలో ఉంటుంది. చంద్రుడు, ఆల్డెబరాన్ మధ్య ప్లీయేడ్స్ ఉంది. ప్లీయేడ్స్‌ను సెవెన్ సిస్టర్స్‌గా పిలుస్తారు. ఇది బిగ్ డిప్పర్‌ను పోలి ఉండే మెరిసే నక్షత్ర సమూహం. ఇది భూమి నుంచి 330 కాంతి సంవత్సరాల దూరంలో ఉంటుంది. బీవర్ మూన్‌ను చూసేందుకు ప్రత్యేక పరికరాలు అవసరం లేదు. ఆకాశం వైపుగా చూస్తే సరిపోతుంది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6.49 గంటలకు పూర్ణచంద్రుడు దర్శనమిస్తాడు.

### ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రైలు ప్రమాదం..



ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళుతున్న కోర్బా ప్యాసింజర్ రైలు.. జయరామ్ నగర్ స్టేషన్ వద్ద ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ ఘటనలో 10 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. మృతదేహాలను ట్రెయిన్ నుంచి వెలికితీశాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లలో ఆస్పత్రులకు తరలించాయి. ఘటనా ప్రాంతంలో ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### లాలూ తాతలు దిగొచ్చినా..
### ఆ సొమ్ము దోచుకోలేరు



బిహార్‌లో జంగిల్‌రాజ్ (ఆటవిక పాలన) తిరిగి రావద్దంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కేంద్రమంత్రి అమిత్ షా బిహార్ ఓటర్లను కోరారు. దర్భాంగాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ.. ఇటీవల బిహార్ ప్రభుత్వం మహిళల ఖాతాల్లో జమ చేసిన రూ.10వేలను ఉపసంహరించుకోవాలని ఆర్జేడీ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని తప్పుబట్టారు. ఆ సొమ్మును ఆర్జేడీ నేతలు దోచుకోవాలని చూస్తున్నారంటూ ధ్వజమెత్తారు. లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్మును దోచుకోలేరన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మోదీ–నీతీశ్ అభివృద్ధి మోడల్‌కు, ఆర్జేడీ, జంగిల్‌రాజ్‌కు మధ్య పోటీ జరుగుతోందని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం బిహార్‌ను సమగ్ర అభివృద్ధి వైపు నడిపిస్తుందన్నారు. బిహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తే 'మిథిలాంచల్'కు సాగునీరు అందించడానికి, ఆ ప్రాంతంలో వరదలను అరికట్టడానికి, కోషి నది నీటిని ఉపయోగించుకోవడానికి మొత్తం రూ.26,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్నారు.

**ఎన్డీఏతోనే బిహార్ అభివృద్ధి.. రాజ్‌నాథ్ సింగ్**

ఎన్డీఏ ప్రభుత్వ పాలనలోనే బిహార్ అభివృద్ధి బాటలో నడుస్తుందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వైశాలి జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఆర్జేడీ నేతలు తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి కావాల్సిన డబ్బు వారికి ఎక్కడినుంచి వస్తుందని ప్రశ్నించారు. యూపీఏ పాలనలో, కేంద్రం బిహార్‌కు రూ.2 లక్షల కోట్లు మాత్రమే ఇచ్చిందని.. ఎన్డీఏ పాలనలో మోదీ ప్రభుత్వం పదేళ్లలో రూ.15 లక్షల కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడం గురించి ఎన్డీఏ మాత్రమే ఆలోచించగలదని ఆర్జేడీ కాదని విమర్శించారు.

### యువత 'రీల్స్'లో బిజీగా
### ఉండాలని మోదీ కోరుకుంటున్నారు



**ఇంటర్నెట్ డెస్క్:** సమస్యల నుంచి దృష్టి మళ్లించేలా.. యువత సోషల్ మీడియా రీల్స్‌లో బిజీగా ఉండాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు. సీఎం నీతీశ్ కుమార్ యువతను కార్మికులుగా మారుస్తున్నారని, అన్ని ఉపాధి అవకాశాలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. "సామాజిక మాధ్యమాలు, రీల్స్ చేయడం వంటివాటికి యువత బానిస కావాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారు. ఇది 21వ శతాబ్దపు కొత్త మత్తు. యువతను పరధ్యానంలో ఉంచేసి.. విద్య, ఆరోగ్యం, ఉపాధి తదితర రంగాల్లో సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ఉండేలా ఇలా చేస్తున్నారు" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే గెలవదని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాకు తెలుసని, అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ దిల్లీ పెద్దల ఆదేశాల ప్రకారం పనిచేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రశ్నపత్రాల లీకేజీలు సర్వసాధారణంగా మారాయని, దీంతో సంపన్న విద్యార్థులు లాభపడుతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తమ కూటమి అధికారంలోకి వస్తే పేదల ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా మార్చాలనుకుంటున్నట్లు తెలిపారు. వస్త్రాలు, మొబైల్ ఫోన్‌లపై 'మేడ్ ఇన్ బిహార్' చూసి ప్రపంచం ఆశ్చర్యపోతుందన్నారు. నలందాలో అత్యాధునిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్ర వైభవాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.